**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళే హజ్ యాత్రీకులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చూస్తామని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం.(మైనార్టీ మంత్రిత్వ శాఖ)అంజాద్ భాషా ఢిల్లీ నుంచి మీడియాతో మాట్లాడుతూ హజ్ యాత్రికులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కేంద్రాన్ని మరోసారి పరిశీలించాలని కోరారు. విమాన టిక్కెట్ ధరల్లో ఉన్న వత్యాసం వల్లే ఖర్చు పెరిగిందన్నారు. విమాన టిక్కెట్లు ధరలను తగ్గించని కోరినట్లు వివరించారు. ఎంబార్కేషన్ పాయింట్‌ను విజయవాడ కాకుండా, హైదారాబాద్, బెంగుళూరులకు మార్చమని అడిగామన్నారు. అదనపు ఆర్థికభారం "హజ్" యాత్రికులు మోయాల్సిన పరిస్థితే వస్తే. విధిలేని పరిస్థితుల్లో ,ఆ మొత్తం ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాజకీయ పార్టీలు విమర్శలు చేయడం తగదన్నారు. అంజాద్ భాషా విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కకి రూ.3.88లక్షల ఖర్చు అవుతుందని సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా సర్క్యులర్ జారీచేసాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి వెళ్ళే హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.3.05లక్షల, బెంగుళూరు నుంచి రూ.3.04లక్షలు నిర్ణయించారు. ఏపీ నుంచి హజ్ యాత్రికులకు ఇది భారం అవుతుందన్నారు. ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్యసింధియాను కలిసి కోరామని తెలిపారు. విజయవాడ నుంచి 1985 మంది యాత్రి కులు అదనపు ఆర్థికభారం మోయాల్సి వస్తుందన్నారు. ఏపీ నుంచి వెళ్ళే హజ్ యాత్రికుడు అదనంగా రూ.83వేలు ఖర్చును భరించాల్సి వస్తుందన్నారు. టెండర్లు జారీచేయడం ద్వారానే విమాన టిక్కెట్లు ధరలు నిర్ణయం జరుగుతుందని కేంద్రమంత్రిసింధియా తెలిపారన్నారు. ఎయిర్‌లైన్స్ సంస్థతోను మాట్లాడతామని ఆయన హామీని ఇచ్చారన్నారు. ఈ విషయంపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కూడా బుధవారం కలువనున్నట్లు తెలిపారు.

## తాతయ్యగుంట గంగమ్మజాతరకు శాస్త్రోక్తంగా వడిబాలు

### నేటి నుంచి వేషాలు



**తిరుపతి,మే9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిపుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మఆలయంలో వారం రోజులపాటు జరిగే గంగజాతరకు తొలిఘట్టంగా మంగళవారం ఉదయం ఆలయంలోని విశ్వరూపస్థూపానికి విశేషఅభిషేకం జరిగింది. జాతర ప్రారంభానికి సూచకంగా అమ్మవారి ప్రతిరూపమైన విశ్వరూపస్థూపానికి పవిత్రజలం, పసుపునీళ్ళు, పాలు, కుంకుమ, కొబ్బరినీళ్ళతో వేదమంత్రోచ్చరణలతో ఆలయ అర్చకులు విశేష అభిషేకం చేశారు. అనంతరం స్థూపాన్ని పసుపు, కుంకుమతో అలంకరించి పూలమాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి కర్పూర హారతులిచ్చారు. ఈ సందర్భంగా గంగజాతర విజయవం తంగా, ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థిస్తూ విశ్వరూపస్థూపానికి వడిబాలు కట్టారు. భక్తులకు అభిషేకజలం సంప్రోక్షణ చేశారు. గంగమ్మజాతరలో భాగంగా మంగళవారం రాత్రి పుట్టింటి తిరుపతి రూరల్ అవిలాల నుంచి సారె తీసుకువచ్చి చాటింపు వేశారు. బుధవారం ఉదయం నుంచి వారం రోజులపాటు చిన్నపిల్లలు, పెద్దలు, భక్తులు తమకు తోచిన విధంగా వేషధారణలతో అమ్మవారి కృపకు పాత్రులవుతారు.

## ఐఎఎస్,ఐపిఎస్ అధికారుల జైలు శిక్షను నిలిపివేసిన హైకోర్టు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఎఎస్ అధికారి కృష్ణబాబు, ఐపీఎస్ ద్వారకా తిరుమల రావుకు విధించిన జైలు శిక్షను జరిమానాను హైకోర్టు నిలుపుదల చేసింది. తదుపరి విచారణను జూన్16కు వాయిదా వేసింది. ఆర్టీసీలో పనిచేస్తున్న ఫీల్డ్‌మెన్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, వారిని రెగ్యులరైజ్ చేయాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాలను అనుసరించి రవాణాశాఖాధికారులు స్పందించడం లేదని ఫీల్డ్‌మెన్ ఉద్యోగులు తిరిగి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆ మేరకు పిటిషనర్లు కోర్టు ధిక్కరణ వ్యాజ్యాన్ని దాఖలు చేసారు.. ఉద్దేశపూర్వకంగా తమ ఆదేశాలను అధికారులు అమలు చేయలేదని హైకోర్టు సింగిల్ బెంచి అభిప్రాయపడింది. ఈ నెల 2న అప్పటి రవాణాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.తిరుమల కృష్ణబాబు, ఇప్పటి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావులకు నెల రోజుల జైలుశిక్షను, జరిమానాను విధించింది. ఈ నెల 16లోపున లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై అధికారులు తిరిగి హైకోర్టును ఆశ్రయించి. తీర్పును పునఃపరిశీలించాలని అభ్యర్థించారు. ఈ రోజు జరిగిన విచారణలో అధికారులకు వేసిన శిక్షను నిలుపుదల చేసింది.

## అందరికీ మంచిజరగాలి: తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి



**తిరుమల,మే 9ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలతో బాటు తమిళనాడు రాష్ట్రప్రజలకు అంతా మంచి జరగాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని ఉదయం ఆయన అనుచరులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల అఖిలాండం వద్దకెళ్ళి కొబ్బరికాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

10-5Pg4 :Layout 1 5/10/23 12:47 AM Page 1



వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి.కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా,పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిబేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలికమేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు.బీచర్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



గాంధీజీ

## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం.దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచస్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం.కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం.ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది.అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు,ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు.బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు,నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు.ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం,మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది.కోర్టు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు,మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం.ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు.ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా,గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

**భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.**

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు,పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్టం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వు, రక్షిత అడవులు,చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంఫాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలస దారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసోం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసోం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది.అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అంటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం.ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది,పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విత్‌ౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రఫాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లేటివ్,సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపోయింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానాల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 10 మే, 2023




తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసి వారి ద్వితీయ కుమార్తె డా.దివ్య సౌజన్య తిరుపతిరావు ఐఆర్‌ఎస్‌ల వివాహ కార్యక్రమానికి హాజరై దంపతులను ఆశీర్వదించవల్సిందిగా కోరిన యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తున్న 'జగనన్నకు చెబుదాం'పై 'గంటా శ్రీనివాసరావు' ట్విట్టర్ ద్వారా కామెంట్స్

**-ప్రజా సమస్యల ఫోన్‌కాల్స్‌తో జంక్షన్ జామ్ అవ్వడమే..సమస్యల పరిష్కారం ఉండదు జగన్‌గారు**



జగదాంబ, మే 9,ప్రభాతవార్త

జగన్మోహనరెడ్డి మీరు ప్రారంభిస్తున్నా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి ఇప్పటికే జిల్లాల్లో జరుగుతున్న స్పందన కార్యక్రమానికి మధ్య వ్యత్యాసం ఏమైనా ఉందా అని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు ఏద్దేవా చేసారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా స్పందనకు కాళ్ళు అరిగేలా తిరిగిన ప్రయోజనం ఏమైనా ఉందా? రాష్ట్రంలో గడిచిన 4 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలు మిగతా 11లో



దేవరాపల్లి మండలం తారువలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును తమ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి విద్యవిభాగం కమిటీలు వేయడం కోసం కలవడం జరిగింది.
(ప్రభాతవార్త, మాడుగుల)

# జగనన్నకు చెబుదాం - 1902 టోల్‌ఫ్రీ నెంబర్

**ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**





7లో

## ప్రతి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం

**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**


7లో



## కోవిడ్‌కు ముందు నడుస్తున్న రైళ్లు అన్నింటినీ పట్టాలు ఎక్కించండి

**కేంద్రమంత్రిని కోరిన ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

కోవిడ్‌కు ముందు దేశంలో నడుస్తున్న రైళ్లు అన్నింటినీ తిరిగి పట్టాలపైకి ఎకి ్కంచాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్ వేవేదికగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 2023-23 సం.లో దేశంలో 2.7 కోట్ల మంది ప్రయాణీకులు వెయిటింగ్ లిస్టు టిక్కెట్లు కన్‌ఫర్మ్ కాకపోవడం వల్ల రైలు ప్రయాణం చేయలేకపోయారని చెప్పారు. అలాగే, ఎక్కువ సాధారణ తరగతి బోగీలతో మరిన్ని రైళ్లు ప్రవేశపెట్టాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరగడం ఆందోళనకారం**

దేశంలో మొత్తంలో ఆత్మహత్యల్లో విద్యార్థుల శాతం పెరుగుతుండడంపై విజయసాయిరెడ్డి ఆందోళనను వ్యక్తం చేశారు. అధికారిక సమాచారం ప్రకారం 2018 నుంచి ప్రతీ సంవత్సరం 10,000 మందికి పైగా విద్యార్థులు ఒక కారణం లేదా మరొక కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. 2021లో దేశంలో మొత్తం 164033 ఆత్మహత్య చేసుకోగా 13089 మిగతా 11లో

## డయేరియాతో వైగొందిపల్లి గ్రామంలో 30 మందికి తీవ్ర అస్వస్థత


7లో

- ఆరుగురి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలింపు
- వాలంటరీ ఇచ్చిన సమాచారంతో గ్రామానికి చేరుకొని వైద్యసేవలు అందించిన ఆర్‌వి నగర్ వైద్యాధికారి మహేష్

## తప్పు చేస్తే వాలంటీర్లపై ఇక వేటే

ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసిన సచివాలయాల శాఖ 7లో

# మహిళా సాధికారతకు ప్రాధాన్యత

**వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్**




7లో

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న ఆకాంక్ష అంటున్న అవంతి




7లో

## గంజాయి నియంత్రణకై ఐదు జిల్లాల ఎస్పీల జాయింట్ సమావేశం

-ఒడిశా, కోరాపుట్ ప్రాంతాల నుంచి ఎఎస్ఆర్ జిల్లా మీదుగా విశాఖకు గంజాయి రవాణా - ఈ ఏడాది 88 కేసుల్లో 1800 కేజీల గంజాయి సీజ్.. 332 మంది నిందితుల అరెస్ట్
- ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్స్, కొరియర్ సంస్థలకు నోటీసులు - అన్ని మార్గాల్లో చెక్ పోస్టుల ఏర్పాటు - డ్రగ్స్‌కు బానిసైన 550 మందికి మార్పు కార్యక్రమం ద్వారా కౌన్సెలింగ్
: విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ 7లో




## మర్రిపాలెం ఈద్గా స్థలం, ముస్లిం సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి


7లో

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ముందున్నారు : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


11లో



## వైసిపిలో ఒక్కటైన గ్రూపులు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకే మళ్ళీ టికెట్ ఇచ్చే అవకాశాలు- సర్వేలో గెలుపు డౌట్ అని తేలితే వేరేపేరు పరిశీలించే అవకాశం - తాజా పరిస్థితులు గొల్లకే అవకాశం 11లో

## అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా కోరాడ నియామకం



నక్కపల్లి, మే 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ ఎంపికను సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ మంగళవారం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్లు ఐదుగురు సభ్యులు కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన కమిటీలో మిగతా 11లో

## పుస్తక పఠనం అలవర్చుకోవాలి



పెందుర్తి, మే 9 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలని లైబ్రేరియన్ ఎస్.వి.నరసింహం తెలిపారు. ఆదివారం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే కథలు చదివించి వినిపించారు. స్థానిక న్యాయవాది కె.రామకృష్ణ మాట్లాడుతూ పుస్తకాల ద్వారా జ్ఞానం సముపార్జించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వియమ్ ఆర్ డి రెవెన్యూశాఖ ఉద్యోగి ఆర్.లక్ష్మీనారాయణ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక విశ్రాంత ఉద్యోగి కె.మురళీ, ఎవిఎస్ భాను, పాఠకులు మోహన్ ,గిమ్మడి కిరణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫలహారాలు పంపిణీచేశారు.

## ట్రెండ్ మారింది
### అమ్మా నాన్నకు మళ్ళీ పెళ్ళిచేసిన కుమార్తెలు

పాయకరావుపేట, మే 9 ప్రభాతవార్త



తల్లిదండ్రులు యుక్తవయస్సువచ్చిన తర్వాత వాళ్ళపిల్లలకు పెళ్ళిచేయడం షరా మామూలే. అయితే అమ్మానాన్నలకు ఉంటున్న ఆడసంతానం 25ఏళ్ళతరువాత పెళ్లిరోజు రావడంతో వారిపిల్లలు అమ్మానాన్నకు ఎందుకు పెళ్లిచేయకూడదు చేస్తాం అంటూ ముందుకువచ్చారు. 25ఏళ్ళ తరువాత పెళ్ళిరోజుచేసుకునేందుకు సిద్ధపడుతున్న ఆడసంతులకు అప్పటికే పెళ్ళియి స్థిరపడిన ఇద్దరు కుమార్తెలు గతరోజు సోమవారం అమ్మానాన్నకు పెళ్ళిచేసేసారు. ఈ వినూత్న వివాహం విన్న అనేకమంది పిలవకపోయినా పెళ్ళికి విచ్చేసి ఆడసంతులను దీవించడంతోపాటు అమ్మానాన్నకు మళ్ళీపెళ్ళిచేసిన వారికుమార్తెలను ప్రశంసించారు. సరికొత్తఅధ్యాయానికి తెరలేపినట్లుగా ఉన్న ఈవివాహం ప్రస్తుతం అందరినోటా హాట్‌టాపిక్‌గా నెలకొంది.



వివరాలలోనికి వెళితే పాయకరావుపేట, తుని జంటపట్టణాలలో కొలువుదా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమందికి దుర్గాభవానీమాలలు, అయ్యప్పదీక్షామాలాధారణ గావించే ఆధ్యాత్మికగురువుగా గురు ఉమాభవానీ అంటే తెలియనివారు అరుదుగా ఉంటారు. గురు ఉమాభవానీకి ఇద్దరు యుక్తవయస్సువచ్చిన అమ్మాయిలకు పెళ్ళిళ్ళు చేసేసారు. ఈక్రమంలో ఉమాభవానీ భార్య వెంకటసుభ ఈడసంతులకు పెళ్ళై 25ఏళ్ళకు పెళ్ళిరోజు రావడంతో వీరి ఇద్దరు కుమార్తెలైన నవదుర్గామల్లేశ్వరి, చంద్ర ఆదిసూర్యకుమారి తమ తల్లిదండ్రులకు పెళ్ళిరోజు కాకుండా ఏకంగా పెళ్ళి చేసేద్దాం అన్న కోరిక వీరిలో బలీయంగా కలిగింది. అనుకున్నదే తడవుగా వారి అభిప్రాయాలను తల్లిదండ్రుల చెవికి చేరవేసారు. ఈవిషయంలో వారి ఇద్దరు కుమార్తెలు భీష్మించడంతో ఎట్టకేలకు అమ్మానాన్న అంగీకారంతో మళ్ళీ వీరికి నూతనంగా పెళ్ళితంతు కార్యక్రమం జరిపారు. పెళ్ళికి సంభందించిన నూతన వధూవరులు ఏవిధంగా ప్రక్రియ ఉంటుందో అదేరీతిలో వివాహం సుముహూర్తంలో పండితోత్తములు వెంకటేశ్వరశర్మ చేతులమీదుగా వివాహంతో పాటు తదుపరి కార్యక్రమాలు శాస్త్రోక్తంగానే జరిపించేసారు. పెళ్ళిఅత్యుహాసంగా బంధుమిత్రుల ఆశీర్వచనాలతో చేయడంతో అమ్మానాన్నకు మళ్ళీపెళ్ళిచేసి సరికొత్త అధ్యాయానికి నాందిపలికిన కుమార్తెలను అంతా కొనియాడుతున్నారు.

## రెండవ రోజు వేసవి శిక్షణా శిబిరం కార్యక్రమం

పాయకరావుపేట, మే 9 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయశాఖ ఇంచార్జి వామలక్ష్మిను ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణాశిబిరం 2వ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం యోగాక్లాసు, స్పోకెన్ఇంగ్లీషు, పుస్తకాలు చదవడం, రామాయణ మహాభారతం తదితర క్లాసులకు 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. రిసోర్సు పర్సన్లు సత్యనారాయణ, సీతారామమూర్తి, అచ్యుతరావు, వాసుదేవరావు పాల్గొన్నారు.

## 100 మంది పిల్లలకు దేవుని వాక్యం

పాయకరావుపేట, మే 9 ప్రభాతవార్త



ఎలిమ్‌లైఫ్‌చర్చి పాయకరావుపేట పాస్టర్ పిల్లిప్రకాష్ దయ ఆధ్వర్యంలో ఈనెల 1నుండి 9వతేదీ ఈ ఎనిమిది రోజుల పాటు 100మంది పిల్లలకు దేవుని వాక్యంపట్ల అవగాహన అయ్యేవిధంగా నేర్పించే కార్యక్రమం చేపట్టారు. పిల్లలకు చర్చిలోనే భోజనం ఇంకా వసతిసౌకర్యాలు కల్పించి ఇప్పటినుండే వారిలో దేవునివాక్యబోధన, సద్బుద్ధి మంచి నడవడిక అలవడే విధంగా పిల్లలను తీర్చిదిద్దే కార్యక్రమం చేసారు. నేడు మంగళవారం ఆఖరిరోజున పిల్లలకు వైసిపి నాయకులు దళితశ్రేణులు గారా ఉషశ్రీప్రసాద్, వైసిపినాయకులు జగతాశ్రీను, సీనియర్ దళిత నాయకులు నెలపర్తిఅర్జున్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు



నక్కపల్లి, మే 9 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణాశిబిరం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రంథాలయఅధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్ హైస్కూలు ఉపాధ్యాయురాలు విశ్రీదేవి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషుపట్ల తెలియజేశారు. ఇంగ్లీషు చదివించారు. ఇంగ్లీషు కధనాల పుస్తకాలపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలచే చదివించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు 38మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంటు జోగేశ్వరరావు, గ్రంథాలయ అభివృద్ధికమిటీచైర్మన్ ఎలప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాది మాజీ ఎమ్మెల్యే ఈశ్వరిని విమర్శించే స్థాయే
### మరి మీస్థాయి ఏంటో? టిడిపిపై ఎఎంసి చైర్మన్ రాజులమ్మ ఫైర్

కొయ్యూరు, మే 9, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరిని విమర్శిచే స్థాయి, హక్కు తనకున్నాయని, అటువంటి తనను విమర్శించేస్థాయి మండల టిడిపినేతలకు ఏమాత్రంలేదని చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ ఫైర్ అయ్యారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరిని విమర్శించే స్థాయి తనకు లేదంటూ కొంతమంది మండలటిడిపినేతలు తనను ఉద్దేశించి విమర్శిస్తున్నారని, విమర్శించే టిడిపినేతలు తమ స్థాయేంటో తెలుసుకోవాలన్నారు. గిడ్డిఈశ్వరి తొలుత వైసిపిఎమ్మెల్యేగా గెలిచిందని, ఆ గెలుపులో తమ శ్రమ ఎంతోఉందన్నారు. తమశ్రమతో గెలిచిన ఈశ్వరి స్వార్ధప్రయోజనాలను ఆశించి పార్టీమారితే తమకు విమర్శించే హక్కు ఉండదా?అంటూ ప్రశ్నించారు. తనను ప్రశ్నించే స్థాయి,అర్హత మండలటిడిపినేతలకు లేదని, అటువంటి టిడిపినేతలకు సమాధానం చెప్పాల్సిన అవసరంతనకు లేదన్నారు. తనగురించి గిడ్డిఈశ్వరి విమర్శించారు గనుక ఆమెపైనే తాను గురిపెడతానుతప్పా, ఏస్థాయీ లేకపోయినా మండలస్థాయి అనిచెప్పుకు తిరిగే టిడిపినేతలకు తాను సమాధానం చెప్పనంటూ, తాటాకు చప్పుళ్లకు పిల్లులు భయపడతాయని, పులులుకాదంటూ ఎద్దేవాచేసారు.

## పార్లమెంటరీకమిటీహౌస్‌లో 'అరకు ఎంపి మాధవి'

కొయ్యూరు, మే9, ప్రభాతవార్త



మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంటరీకమిటి హౌస్‌లో విదేశీవ్యవహారాల కమిటీ చైర్మన్ పిపిచౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె అరకుపార్లమెంటు నియోజకవర్గంలోని కొన్ని ధీర్ఘకాలిక సమస్యలను లేదనెత్తి, వాటిని పరిష్కరించడం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించినట్టు తెలిపారు. భౌగోళికంగా సుదీర్ఘవిస్తీర్ణంలోగల అరకుపార్లమెంటు నియోజకఅభివృద్ధికి అధికనిధులు అవసరమని ఈ సంధర్భంగా ఎంపిమాధవి అభిప్రాబడినట్టు ఎంపికార్యాలయ వర్గాలు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు.

## ఒడిశాలో సాపాటు... ఆంధ్రాలో గ్రహపాటు...



### వార్తకు ప్రత్యేకం..

నక్కపల్లి, మే 9 (ప్రభాతవార్త):

ఒడిస్సాలో చేపలవేట...ఆంధ్రాలో నిషేధం వేటు.. ఇదీ ప్రతీ ఏడాది గంగపుత్రుల పరిస్థితి. ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రెండు పక్క పక్క రాష్ట్రాలు. ఆంధ్ర తీరప్రాంతంలో చేపలవేటపై నిషేధం. ఒడిస్సాలో మాత్రం ఎంచక్కా చేపల వేటచేసుకోవచ్చు. ఆంధ్ర తీరప్రాంతంలో మాత్రం ప్రతీ ఏడాది 45 రోజులపాటు చేపలవేటకు విరామం ప్రకటించవలసిందే. ఆంధ్రాలో నెలన్నరపాటు సముద్రంలో చేపలవేట నిషేధంతో మత్స్యకారులు ఉపాధి కరువై విలవిల్లాడుతున్నారు. ఆంధ్రాలో నిషేధకాలంలో ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులకు ఒడిస్సా మా త్రం అన్నం పెడుతోంది. ఆంధ్రా నుంచి ఒడిస్సా రాష్ట్రం పూరి, పారాదీప్, కొణార్క్ వంటి ప్రాంతాలకు కొన్నేళ్ల క్రితమే వందల కుటుంబాలు వలసలు వెళ్లాయి. పిల్లలతో ఏళ్లతరబడి అక్కడే జీవనోపాధి పొందుతున్నారు. ఆంధ్రమత్స్యకారులు ఒడిస్సాలో నివాస గ్రామాలకు ఇక్కడి గ్రామాల పేర్లను పెట్టుకున్నారు. వాస్తవానికి ఆంధ్ర తీరప్రాంతం, ఒడిస్సా తీరప్రాంతం పూర్తిగా విభిన్నంగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఒడిస్సా తీరప్రాంతంలో చేపలవేట మత్స్యకారులకు లాభసాటిగా ఉండగా ఆంధ్ర తీరప్రాంతంలో చేపలవేట ఉసూరుమనిపిస్తోంది. దీంతో సాధారణ రోజులకంటే సముద్రంలో చేపలవేట నిషేధ కాలంలో ఇక్కడ నుంచి ఒడిస్సాకు వెళ్లే మత్స్యకారుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.



### నిషేధం సత్ఫలితాలనిస్తున్నాయా...

సముద్రంలోచేపలు గుడ్లుపెట్టే రోజులు కావడంతో ప్రతీ ఏడాది ఏప్రిల్ 16నుంచి జూన్ 30వరకు 45రోజులపాటు సముద్రంలో చేపలవేట నిషేధం అమల్లో ఉంది.ఈ కాలంలో నిషేధం అమలుచేసినట్టయితే సముద్రంలో చేపల సంతతి పెరిగి ఏడాదంతా మత్స్యకారులకు చేపలవేటకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈమేరకు 1995వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషరీష్ రెగ్యులేషన్ ఏక్టును పభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు కొన్ని ఆంక్షలు విధించారు. తీరప్రాంతంనుండి 8కిలోమీటర్లవరకు సాంప్రదాయ బోట్లు, 8 నుంచి 23 కిలోమీటర్లవరకు 15 మీటర్ల పొడవున్న మెకనైజ్డ్ బోట్లు, 23కిలోమీటర్ల తర్వాత మాత్రమే సోనా మెకనైజ్డ్‌బోట్లతో చేపలవేటకు అనుమతులు ఉన్నాయి. నిషేధకాలంలో చేపలవేట జరగకుండా మత్స్యకార శాఖ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది పర్యవేక్షిస్తారు. నిబంధనలు అతిక్రమించిన మత్స్యకారులనుంచి ఎపిఎంఎఫ్ఆర్ఏక్టు ప్రకారం అపరాధరుసుము వసూలుచేస్తారు. 1971వ సంవత్సరం నుంచి సముద్రంలో చేపలవేట నిషేధం అమలవుతోంది. సముద్రంలో చేపలవేట నిషేధాన్ని పటిష్టం చేయడానికి ఎపిఎంఎఫ్ఆర్ ఏక్టును అమల్లోకి తీసుకువచ్చారు. ఈ ఏక్టుకు ముందు నిషేధకాలంలో ఉపాధికోల్పోతున్న మత్స్యకారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేవారు. బియ్యంకోసం మత్స్యకారులు రోజులతరబడి ఎదురుచూడవలసివచ్చేది. ఎపిఎంఎఫ్ఆర్ ఆక్ట అమల్లోకి వచ్చిన తర్వాత లైసెన్సు ఉన్న తెప్పల్లో చేపలవేట చేసే మత్స్యకారులకు మాత్రమే ఉచితంగా బియ్యం పంపిణీ చేసేవారు. ఆతర్వాత కాలంలో ప్రభుత్వాలు మత్స్యకారులకు నగదు పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మత్స్యకారుల జీవితాలను ఏమాత్రం మెరుగు పరచడంలేదన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ప్రతీ ఏడాది 45 నిషేధకాలంలో ఉత్పత్తి జరిగిన చేపల సంతతితో ఏడాదంతా మత్స్యకారులకు దండిగా చేపల వేట జరగవలసి ఉంది. ప్రస్తుతం అటువంటి పరిస్థితులు లేవన్న ఆందోళన మత్స్యకారుల నుంచి వ్యక్తమవుతోంది. నిషేధకాలంలో పలువురు మత్స్యకారులు మాత్రం విధిలేని పరిస్థితుల్లో ఉపాధి కూలీలుగా వెళ్తున్నారు. ఉపాధి పనులు కూడా ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదని మత్స్యకారులు చెబుతున్నారు.

### నిషేధకాలంలో నిబంధనలు గాలికి...

ఆంధ్రతీరప్రాంతంలో ఎపిఎంఎఫ్ఆర్ ఆక్ట సాంప్రదాయ మత్స్యకారులకు మాత్రమే పరిమితమయిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిషేధకాలంలో మరబోట్లతో యేధేచ్ఛగా చేపలవేట జరుగుతోంది. దీంతో సాంప్రదాయ మత్స్యకారులు సముద్రంలో చేపలవేట లేక జీవనోపాధి కోసం అల్లాడుతుండగా బడా వ్యాపారులు మాత్రం చేపలవేట చేస్తే లక్షలు ఆర్జిస్తున్నారు. సముద్రంలో చేపలవేట నిషేధంలో చేపలవేటను కట్టడి చేయకపోతే ప్రయోజనమేమిటని మత్స్యకారులు ప్రశ్నించారు. నక్కపల్లి మండంలో తీరప్రాంతలో నిబంధనలకు విరుద్ధంగా చేపలచేపలవేట చేస్తున్న వారిని స్థానిక మత్స్యకారులు అడ్డగించి అధికారులకు సమచారం అందించారు.

### ఆంధ్రాలో కడలి కలుషితం.. ఓడిస్సాలో స్వచ్ఛం....

రసాయన పరిశ్రమల నుంచి విడుదలచేసే వ్యర్థజలాల వల్ల ఆంధ్రా తీర ప్రాంతం పూర్తిగా కలుషితమయిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. విశాఖ నుంచి కాకినాడ వరకు దాదాపు 200 కిలో మీటర్ల తీరప్రాంత పరిధిలో పదుల సంఖ్యలో రసాయన పరిశ్రమలు ఉన్నాయి.ఈ పరిశ్రమలనుంచి లక్షలాది లీటర్ల వ్యర్థజలాలు పైపులైన్లద్వారా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పరిశ్రమల్లో శుద్ధిచేసిన వ్యర్థజలాలను మాత్రమే సముద్రంలోకి విడిచిపెడుతున్నామని పరిశ్రమల యాజమాన్యాలు చెబుతున్నప్పటికీ వ్యర్థజలాలను శుద్ధి చేయకుండానే సముద్రంలోకి విడిచిపెడుతున్నారని తీరప్రాంత మత్స్యకారులు ఏళ్లతరబడి ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పరిశ్రమల నుంచి వ్యర్థజలాలవల్ల మత్స్యసంపదకు తీవ్ర నష్టం జరుగుతోందంటున్నారు. ఒడిస్సాతీరప్రాంతంలో ఎటువంటి రసాయన పరిశ్రమలు లేకపోవడంతో ఇక్కడ సముద్ర జలాలు పూర్తిగా స్వచ్ఛతతో ఉంటాయని మత్స్యకారులు చెబుతున్నారు. ఆంధ్రా తీరప్రాంతంలో చేపలవేట చేస్తే చిరిగిన వలలతో ఇళ్లకు చేరుకోవడమేనని, ఒడిస్సా తీరప్రాంతంలో దండిగా చేపలవేట చేసుకోవచ్చని మత్స్యకారులు చెబుతున్నారు.

## ఓటరు వెరిఫికేషన్‌కై ప్రతిగ్రామంలో ఇంటింటి సర్వే
### చింతలపూడిలో మండల టిడిపినేతల సమావేశం

కొయ్యూరు, మే 9, ప్రభాతవార్త



పార్టీఅధిష్టాన ఆదేశాలమేరకు ఓటరువెరిఫికేషన్‌కై ఇక మండలంలోని ప్రతిగ్రామంలో హౌస్‌సర్వే నిర్వహించేందుకు మండలటిడిపిసమావేశంలో నేతలు నిర్ణయించారు. మంగళవారం మండలంలోని చింతలపూడిలో మండల టిడిపిసమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండలటిడిపినేతలు మాట్లాడుతూ–పార్టీని మరింతబలోపేతం చేయడంలోభాగంగా ప్రతిపంచాయితీలో సేవామిత్రలను, గృహసారథులను నియమించాలని తీర్మానించారు. గ్రామాల్లో కమిటీలను నియమించుకుని వాటిద్వారా వైసిపి అరాచకపాలనను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికీ ఒక్క గృహం కూడా కట్టలేని వైసిపిపాలనను ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామస్థాయి నుండి కార్యకర్తలు,కమిటీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, గృహసారధులు, మండల అనుబంధకమిటీలు కష్టపడితే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలఫలితాలమాదిరిగానే రాబోయే ఎన్నికలఫలితాలు ఉంటాయని సూచించారు. గృహసారధులు, సేవామిత్రల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రురామమూర్తి, మాజీఎంపిటిసి శివరామరాజు, సుమర్లసాంబశివరావు, ఉల్లివెంకటేశ్వర్లు, ఏలూరిరత్నం, బంటులక్ష్మణ్, మాతెగణేష్, వై.వరహాలబాబు, సాలెబుసన్యాసిరావు, కొర్రుపుల్లయ్య, పొటుకూరిసన్యాసిరావు, జంపా వెంకటరమణ, వజ్రపురమణ తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్నకుచెబుదాం' వీక్షించిన ఎంపిపి,ఎంపిడిఓ

కొయ్యూరు, మే9, ప్రభాతవార్త



జగనన్నకు చెడుదాం'కార్యక్రమ ప్రారంభ వీడియోను నెట్‌ద్వారా మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బడుగురమేష్, ఎంపిడిఓ మేరీరోజ్ ఇతరప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. గ్రామాల్లో గల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోపర్చుకుని 1902కు నేరుగా ప్రజలు కాల్‌చేసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సిఎం జగన్ ఈ కార్యక్రమంద్వారా ప్రజలను కోరినట్టు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, రత్నంపేటశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగపడకు వైసీపీ కార్యక్రమంలో ప్రజలకు మరింత చేరువయ్యాం:ఎమ్మెల్యే



గాజువాక, మే9, ప్రభాతవార్త.

గడపగపడకు వైసీపీ కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువయ్యామని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం జీవీఎంసీ 69వ వార్డులో శీలానగర్, హరిజగనజగ్గయ్యపాలెం ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేశారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అక్కడ సమస్యలను, సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, ఏపీ సివిల్ సప్లయ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు, నాయకులు ఎం.కుమార్, రోజారాణిఐ, అప్పారావు, శివకుమార్, ఎల్వీరావు, సుబ్బరాజు, శ్రీనివాస్, హ్మాద్ గౌస్, అప్పారావు, గోపి, పాండే, స్వామి, జగన్నాథంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల క్వారీని సందర్శించిన అధికారులు
### - అభ్యంతరం వ్యక్తపరిచిన రైతులు

మాకవరపాలెం మే 9 ప్రభాతవార్త



జి.కోడూరు సర్వే నెంబరు 332లో నల్లపిక్క క్వారీ నిర్వహణ వలన చుట్టుప్రక్కల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని కలెక్టరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గనులశాఖ అధికారులు క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈమేరకు మంగళవారం మండలంలోని జి.వెంకటాపురం పంచాయితీ సమీపంలో ఉన్న క్వారీకి అధికారులు వచ్చే సమయానికి ఇరువర్గాలు రైతులు అప్పటికే అప్రాంతానికి చేరుకున్నారు. మైన్స్ రాయిల్టీ ఇన్‌స్పెక్టర్ సాంబశివారెడ్డి తదితరులు క్వారీ సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడారు. క్వారీ నిర్వహణ కారణంగా చుట్టుప్రక్కల రైతులమైన మాపంట భూముల్లో రాళ్ల దుమ్మిదూలి పడి పంటభూములు నాశనమౌతుందని రైతులు అధికారులకు తెలిపారు. రైతులకు నష్టం వచ్చే కలిగించే క్వారీ లీజు వెంటనే రద్దుచేయాలని రైతులు అధికారుల ముందు డిమాండ్ చేసారు. కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వచ్చామని క్వారీలో ప్రస్తుతం పనులు జరగలేదు కనుక తమ పరిశీలించిన విషయాలు అధికారులకు తెలియజేయడం జరుగుతుందని మైన్స్ అధికారులు తెలిపారు. క్వారీ నిర్వహణ వలన రైతులకు ఉన్న అభ్యంతరాలు లిఖతపూర్వకంగా ఇవ్వాలని అధికారుల సూచనలు మేరకు రైతులు ఫిర్యాదు ఇచ్చారు. కాగా జి.వెంకటాపురం చెందిన కొంద మంది రైతులు క్వారీ నిర్వహణ వలన తమకు కొ ంతమంది ఉపాధి కలుగుతుందని క్వారీ నిర్వహణ అవసమని తెలిపారు. దీనిలో భాగంగా కార్వీనుంచి నల్లరాయి తరలించేందుకు యాజమాన్యం తన భూములను అనుకొని పెద్ద రోడ్డు నిర్మాణం చేసారని తెలిపారు. పంటభూముల్లోనికి రైతులు రాకపోకలు సుఖంగా ఉందని తెలిపారు. రోడ్డు నిర్మాణం వలన మాభూములకు మంచి గిరాకీ వచ్చిందని కొందమంది రైతులు మైన్స్ అధికారులకు లిఖిత పూర్వరంగా ఫిర్యాదు చేసారు. ఇరువర్గాల నుంచి అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు.

## ఇది రహదారా?.. డంపింగ్ యార్డా?
### అధికారులకు, నాయకులకు కనిపించదా..
### కన్పించినా మాకెందుకేలే అన్న నిర్లక్ష్యమా



చోడవరం, మే 9, ప్రభాతవార్త

చోడవరం నుంచి వడ్డాది వెళ్లే మార్గమధ్యంలో విజయరామరాజుపేట వద్ద భీమునిపట్నం–నర్సీపట్నం రోడ్డు డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇది రహదారా లేక డంపింగ్ యార్డా అని ప్రజలు మండిపడుతునా ్నరు. ఈ రహదారి గుండా అధికారులు, నాయకులు నిత్యం తిరుగుతున్నా వారికి కన్పించదా లేక కన్పించినా మాకెందుకేలే అన్న నిర్లక్ష్యమా అని స్థానికులు దుయ్యబడుతున్నారు. ఇటు గోతులు అటు ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుప వ్యర్థాలతో రోడ్డు పొడవున విస్తరించి వుంది. ఎప్పుడు ఏ విధమైన ప్రమాదం జరిగిన భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం వుందంటున్నారు.. యాక్సిడెంట్ జరిగిన లేక అగ్ని ప్రమాదం జరిగిన ఆ ప్రాంతంలో ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి వీల్లేకుండా వుంది. అదే మార్గంలో జిల్లా అధికారులు, నాయకులు తిరుగుతూ వున్నా ఎవరికి పట్టనట్టు వున్నారు. విజయరామరాజుపేట పంచాయతీ అధికారి కూడా పట్టించుకునే దాఖలాలు లేవని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆర్అండ్‌బీ రోడ్డు మొత్తం కుచించుకుపోయినా అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి భీమునిపట్నం–నర్సీపట్నం రోడ్డుకు మోక్షం కలిగించ వలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## పది పరీక్షల్లో గవరవరం విద్యార్థులు ప్రతిభ

చోడవరం, మే 9, ప్రభాతవార్త



చోడవరం మండలం గవరవర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షల్లో 500పైబడి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కమిటీ చైర్మన్ చప్పగడ్డ అప్పలనాయుడు హెచ్ఎం కె.గీతాదేవిలు అభినందించారు. ఈ పాఠశాల విద్యార్థులు ఎస్.సాయిశ్రీ 577, ఎం.ద్రాక్షాయని 553, బీ.జ్యోతి 536, ఏ.సునీత 509, ఏ.పూజిత 502, మార్కులు సాధించారు. 500పైబడి మార్కులు సాధించిన ఈ విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు హెచ్ఎం, కమిటీ చైర్మన్‌లు అభినందించారు.

## ఆటోను ఢీకొన్న లారీ - ఇద్దరు మృతి

కశింకోట మే 9, ప్రభాతవార్త







మృత్యువు ఎప్పుడు, ఎలా, ఎవరిని బలి తీసుకుంటుందో తెలియదు. ఒక లారీ ఇరువురి పాలిట మృత్యు సకటమై ఆగి వున్న ఆటోను ఢీకొనడంతో అక్కడవున్న ఇరువురు అక్కడికక్కడే విధికాటుకు బలయ్యారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కశింకోట జాతీయ రహదారి 16 పై మంగళవారం తెల్లవారు జామున 5:30కు బయ్యవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ శనివాడ తలుపులు తన ఆటోడ్రైవర్ మృతి రీత్యా బయ్యవరం నుండి ఆటోలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని ప్రయాణికులను ఎక్కించుతుండగా అదే సమయంలో రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీ నుంచి బయలు దేరిన సిమ్మెంట్ ట్యాంకర్ లారీ వెనుకనుంచి వేగంగా ఢీకొనడంతో అక్కడువున్న ఆటో డ్రైవర్ శనివాడ తలుపుల రాజు, కశింకోట ఇంద్ర కాలనీకి చెందిన మునగపాక లక్ష్మా వీరిరువురు అక్కడికి అక్కడే మృతి చెందారు. ఆటోలో వున్న బయ్యవరానికి చెందిన ప్రయాణికులు చాపరెడ్డి సత్యవతి, మామిడి లక్ష్మి,గుర్రం దుర్గ నాయుడు, కశింకోటకి చెందిన సన్నాడ రాజు,బొడ్డేడ ధనలక్ష్మి,హేమంత్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అదే సమయంలో యాక్సిడెంట్ వద్ద జనాలు గుమి గూడుతుండగా అదే సమయంలో మరో లారీ వెనుకనుండి వచ్చి ప్రమాదానికి కారణమైన లారీని ఢీకొంది. ఆటోలో వున్న ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కశింకోట అదనపు ఎస్ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాసవ్యా మహిళ మండలి ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



గాజువాక, మే9, ప్రభాతవార్త.

వాసవ్యా మహిళ మండలి కుషాల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పాత వడ్లపూడి, ఎస్సీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాలికలు నుండి రుతువిరతి స్త్రీల వరుకు వారి ఆరోగ్యం రాగి పిండితో కూరగాయల సూప్ చేసి రాగిపిండిలో ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో వాసవ్యా మహిళ మండలి సంఘ సేవకర్త సుశీల, కుషాల్ మిత్రులు, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## వంశీరెడ్డి చేతుల మీదుగా శానిటరీ సిబ్బందికి కొబ్బరినూనె పంపిణీ

గాజువాక, మే9, ప్రభాతవార్త.



జీవీఎంసీ 74వ వార్డు పరిధిలో పనిచేస్తున్న శానిటరీ సిబ్బందికి ఆ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో దల్లివానిపాలెం శానిటరీ కార్యాలయంలో మంగళవారం సుమారు రెండు కేజీల కొబ్బరినూనె అందజేశారు. ఈ సందర్బంగా వంశీరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో శానిటరీ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఎప్పటికప్పుడు వార్డులో పేరుకుపోయిన పారిశుద్ద్యాన్ని శుభ్రం చేయడం అలాగే వార్డులో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా లేకుండా నిరంతరం పనిచేసి అన్ని ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న శానిటరీ సిబ్బందికి వార్డు ప్రజలందరి తరుపున ప్రత్యేకంగా కృతజఞతలు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు, రాంబాబు, రామకృష్ణ, మధు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి పరవాడ మండల సమస్యలు
### - పరిష్కారం కోసం ఎమ్మెల్యే లేఖ



పరవాడ,మే9, ప్రభాతవార్త

మండలంలో సంవత్సరాలు తరబడి నెలకొన్న సమస్యలు తీర్చాల్సిందిగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తోపాటు జెడ్‌పిటిసి పియస్‌రాజు, వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావులు అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను లేఖను అందించారు. ఈసందర్భంగా మంగళవారం వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు అందించిన వివరాలు మేరకు పరవాడ మండలంలో భరిణికం,తాణాం, రావాడ గ్రామాల్లో జగన్న ఇళ్ల కాలనీల సమస్యలు పరిష్కరించి వెంటనే లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందించాలని కోరామని అన్నారు. అలాగే పరవాడలో వాసవిమాత ఆలయ నిర్మాణంకు, వికలాంగుల సంస్థ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయింపు వంటి విషయాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని అన్నారు.మండలంలో గొర్లివానిపాలెంలో 1500 రేషన్ కార్డులు ఉన్నందున ప్రత్యేకంగా డిపో ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు.జిల్లా కలెక్టర్ రవి మండలంలో నెలకొన్న రెవెన్యు సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారని అన్నారు.మండలం నుండి కలెక్టర్ కార్యాలయంకు వెళ్లిన వారిలో భరిణికం సర్పంచ్ పూజ శేఖర్,పిభోనంగి సర్పంచ్ కల్పన తదితరులు ఉన్నారు.

## ప్రతి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం : డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, మే 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలం వేచలం పంచాయితీ పరిధిలోని ముత్యమాంబ, సర్పంచ్, కల్లోరి, నాయుడు వారి, అచ్చన్న, కత్తన్న వారి, బందిడి, రెండుగుళ్ళు, ఆరుండి, గొల్లోళ్ళ, వంటాకుల కల్లాలలో రెండవ రోజు మంగళ వారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లి అన్ని కల్లాలలో నివాసం ఉంటున్న అందరి ప్రజలను మంత్రి కలుసుకున్నారు. కల్లాలలో నివాసముంటున్న వారి నివాసాలకు వెళ్లి అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. వారికి కావాల్సిన మంచినీ నీటి, విద్యుత్, రోడ్డు సదుపాయాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జగన్నాధపురం కాలువపై స్లబ్ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు మంత్రి సూచించారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించారు. గ్రామానికి రూ.20 లక్షలతో శాశ్వత పనులు సంకల్పన, సమస్యల పరిష్కారని నిధులు మంజూరు చేస్తున్నట్టు మంత్రి ముత్యాలనాయుడు తెలిపారు. కల్లాలలో నీటి అవసరాల నిమిత్తం మరో 20 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల పలువురు లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం ఇన్ని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ బూరె బాబూరావు, ఎంపీడీవో సుబ్బలక్ష్మి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి శరరి నాయుడు, మండల గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం -1902 టోల్‌ఫ్రీ నెంబర్

### ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

విశాఖపట్టణం, మే 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని జగనన్నకు చెబుదాం (1902కు కాల్ చేయండి) కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున్‌తో పాటు జిల్లా అధికారులు ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంతృప్తి స్థాయిలో ప్రజా వినతుల పరిష్కారమే లక్ష్యంగా కొత్త కార్యక్రమాన్ని, ప్రతి వినతి పరిష్కారం అయ్యే వరకూ ట్రాకింగ్ ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవడంలో మీకు ఏమైనా ఇబ్బందులున్నా, వైఎస్సార్ పెన్షన్ కానుక అందుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నా, రేషన్ కార్డు వంటివి పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా, రైతన్నలకైనా, అక్కచెల్లెమ్మలకైనా, అవ్వాతాతలకైనా, మరెవరికైనా ప్రభుత్వ సేవలు పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందుకోవడంలో ఏమైనా సమస్యలున్నా, రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా మీ సమస్యను చెప్పేందుకు 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. మీ సమస్యకు పరిష్కారం ఎలా జరుగుతుందంటే కాల్ సెంటర్ ప్రతినిధితో మీ సమస్యను చెప్పాలని మీ ఫిర్యాదును నమోదు చేసుకుని వైఎస్సార్ (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడీని కేటాయిస్తారని ఎప్పటికప్పుడు మీ అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా మీకు అప్‌డేట్ అందుతుందని సమస్య పరిష్కారం తర్వాత ప్రభుత్వ సేవలపై మీ అభిప్రాయాన్ని పంచుకోవాలని అనేక సమస్యలను అత్యున్నత స్థాయిలో పరిష్కారం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌లతో పాటు ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ, ఏపిఐఐసి ఎం.డి.ప్రవీణ్ కుమార్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె.సుభద్ర, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, నెట్ క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డయేరియాతో వై.గొందిపల్లి గ్రామంలో 30 మందికి తీవ్ర అస్వస్థత

గూడెంకొత్తవీధి, మే 9, ప్రభాతవార్త

మండలంలోని వై.గొందిపల్లి గ్రామంలో వాంతులు విరేచనాలతో డయేరియా బారినపడి సుమారు 30 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాలంటరీ అందించిన సమాచారం మేరకు హుటాహుటిన ఆర్‌వి నగర్ వైద్య బృందం ఆ గ్రామానికి చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి వైద్యం అందించారు. ఈ క్రమంలో ఒకే కుటుంబానికి చెందిన కిల్లో మగ్గాలమ్మ(50), కిలో సురేష్ (26), కిల్లో ఎస్తేరు(23), కిల్లో జెన్నికాపెన్సీ(2), కిలో జయరాజు(23), కిల్లో రాములమ్మ(21), వసంత(22), జానుబాబు(22)లకు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గమనించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ సహాయంతో జీకేవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. గ్రామంలో సుమారు 30 మందికి ఒకేసారి అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడటంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. గ్రామంలో ఇంతమంది ఒకేసారి అస్వస్థతకు గురికావడానికి కారణాలేమిటో వైద్యులు గ్రామ స్తులను అడుగగా చినుకు పడిందంటే చాలు త్రాగునీరు ఎర్రటి రంగులోకి మారుతుందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు త్రాగు నీరు కలుషితమై ఫుడ్ పాయిజన్ ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గతం లో త్రాగునీటి ఇబ్బందులను అనేకమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకున్న దాఖలాలు లేవని వాపో యారు. గ్రామ ప్రజలకు ఎవరికైనా అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మెరుగైన వైద్యం కోసం వెం టనే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో త్రాగునీటి సమస్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని త్రాగు నీరు మంజూరు చేయుటకు అధికారులు కృషి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## తప్పు చేస్తే వాలంటీర్స్‌పై ఇక వేటే

### ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసిన సచివాలయాలశాఖ

విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

అవినీతి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే గ్రామ, వార్డు వాలంటీర్లపై వేటు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరిపై వచ్చే ఫిర్యాదులపై గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, నగరాలు, పట్టణాల్లో వార్డు పరిపాలన కార్యదర్శులు విచారించనున్నారు. వాలంటీర్లపై చర్యలు తీసుకునే అధికారం మండల పరిషత్ అభివృద్ధిశాఖ (ఎంపీడీవో), పుర, నగరపాలక కమిషనర్లకు కల్పించారు. ఇందుకు సంబంధించి సచివాలయాలశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. నెలకు రూ.5 వేల గౌరవవేతనంపై ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించింది. వీరిలో తప్పు చేసే వారిపై చర్యలు తీసుకునే విషయంలో ఇప్పటివరకు ప్రత్యేకంగా మార్గదర్శకాలు లేవు. తొలగించే విషయంలో స్పష్టత లేకపోవడంతో పరిపాలన, న్యాయపరంగా ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సచివాలయాల శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకారం అవినీతి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ప్రజల పట్ల అగౌరవంగా ప్రవర్తించడం, అనైతికత, అక్రమాలు వంటి అభియోగాలపై వచ్చే ఫిర్యాదులపై కార్యదర్శులు విచారించి తదుపరి చర్యల కోసం ఎంపీడీవో, పుర కమిషనర్లకు సిఫార్సు చేస్తారు. తమపై అకారణంగా చర్యలు తీసుకున్నారని వాలంటీర్లు భావించినట్లయితే అలాంటి వారంతా 15 రోజుల్లోగా రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) ఛైర్మన్‌గా ఏర్పడిన డివిజనల్ కమిటీ ముందు అప్పీల్ చేసుకోవచ్చు.

## వ్యక్తి అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసుల సమాచారం మేరకు వెంగలరావుపేట ప్రాంతానికి చెందిన బిల్లకుర్తి నరేష్(39) మంగళవారం సాయంత్రం 6గం.ల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగిరాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మర్రిపాలెం ఈద్గా స్థలం, ముస్లిం సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కి వినతి

విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

మర్రిపాలెం మెయిన్ రోడ్డు వద్ద ఆనుకొని ఉన్న బిఆర్‌టిఎస్ రోడ్డు వెడల్పు కారణంగా ముస్లిం ప్రార్థన స్థలం పోయింది. సదరు స్థలం బదులు హెచ్ పి పెట్రోల్ బంక్ పక్క గల ఆర్ అండ్ బి స్థలం కేటాయించమని కోరుతూ ముస్లిం పెద్దలతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జునను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 53వవార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫారూఖీ, షేక్ బాబ్జి, అల్లా కమిటీ ప్రతినిధులు ఎండి గౌస్, మహబూబ్ సుభాని, బాబా, బాబ్జి, జిలాని, ఎండి భాషా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యత

### వైఎస్ఆర్సీపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదగడం ద్వారా మహిళా సాధికారత సాధించడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని వైఎస్ఆర్ సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చెప్పారు. 62వ వార్డు దుర్గానగర్ ద్వారకా మహిళలతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. అక్క చెల్లెమ్మలు అన్ని రంగాల్లోనూ రాణించే విధంగా జగనన్న కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా లక్ష్మణరావు, 62 వార్డ్ కార్పొరేటర్, ఏపిఆర్‌టిసి డైరెక్టర్ పీలా మాధవి వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు కలిదిండి భద్రినాథ్, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు నాయకులు భీశెట్టి గణేష్, నక్కా సూర్యనారాయణ, భారతి, సత్యనారాయణ, భూషణ్, చిన్నారావు, శ్రీను, మహేశమ్మ, జి.లక్ష్మణరావు, కామేశ్వరరావు, చింతాడ ప్రభాకర్, గునిసెట్టి శ్రీను, అనుదీప్, సీత భాను, ద్వారకా గ్రూపు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయి నియంత్రణకై ఐదు జిల్లాల ఎస్పీల జాయింట్ సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర డి.జి.పి కే.రాజేంద్రనాధ్ రెడ్డి అదేశాల మేరకు విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ మంగళవారం విశాఖ రేంజ్ డి.ఐ.జి ఎస్.హరి కృష్ణ ఐదు జిల్లాల ఎస్పీలు కే.వి. మురళి కృష్ణ (అనకాపల్లి), తుహిన్ సిన్హా (ఏ.ఎస్.ఆర్) జి.ఆర్.రాధికా (శ్రీకాకుళం), విక్రాంత్ పాటిల్ (మన్యం), దీపిక ఎం.పాటిల్ (విజయనగరం)తో రాష్ట్రంలో ఎన్.డి.పి.ఎస్ రవాణా కట్టడి దిశగా నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ విశాఖ రేంజ్ డి.ఐ.జి రేంజ్‌లో ఉండే ఐదుగురు ఎస్పీలతో గంజాయి రవాణా అరికట్టడానికి ముఖ్యంగా తీసుకోవలసిన చర్యలు గురించి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి క్లుప్తంగా చర్చించడం జరిగిందన్నారు. గంజాయిని ఒరిస్సా, కోరాపుట్ దాని చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఏ.ఎస్.ఆర్ జిల్లా మీదుగా నగరానికి చేరుకొని ఇక్కడ నుంచి వివిధ రాష్ట్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. అదే విధంగా గంజాయి పట్టుబడిన సమయాలలో వారు ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేశారు. ఆ గంజాయి ఎవరికి చేరుతుందని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. 2021 లో 221 కేసులు నమోదుచేసి 2700 కేజీల గంజాయి, 2022లో 257 కేసులు నమోదుచేసి 6200 కేజీలు గంజాయి, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 88 కేసులు నమోదుచేసి 1800 కేజీల గంజాయి సీజ్ చేసి 332 మంది నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. నగరంలో ఉన్నటువంటి 510 హొటళ్లకు వచ్చి బస చేసిన వారిలో ఎవరైనా అపరిచితులు లేదా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారి గురించి, అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని వారికి నోటీసులు జారీ చేశామని తెలిపారు, అదేవిధంగా ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్స్, కొరియర్ సంస్థలకు కూడా నోటీసులు జారీచేసి గంజాయి రవణాకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. నగరానికి గంజాయి రావడానికి అవకాశం ఉన్నటువంటి మార్గాలలో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన సుమారు 550 మందికి మార్పు అనే కార్యక్రమం ద్వారా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అదేవిదంగా డ్రగ్స్ వాడకం వలన జరిగే దుష్పరిణామాలు గురించి ఇప్పటికే స్కూల్స్, కాలేజీలు, పబ్లిక్ ప్రదేశాలలో అవగాహన కల్పించే బ్యానర్స్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. రేంజ్ డి.ఐ.జి మాట్లాడుతూ ఎ.ఎస్ ఆర్ జిల్లాలో 2021లో ఆపరేషన్ పరివర్తన ప్రారంభించగా 2021-2022సం.కు గాను సుమారు 7500 ఎకరాలలో ఉన్నటువంటి గంజాయి పంటను నాశనం చేశామని, అదేవిధంగా ఈ సంవత్సరం సుమారు 1100 ఎకరాలలో గంజాయి పంటను నాశనం చేశామని తెలిపారు. ఏ.ఎస్.ఆర్ జిల్లాలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గంజాయి వలన జరిగే దుష్పరిణామాలు గురించి వివరించి, గంజాయి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని వారికి వివరించామని తెలిపారు. ఒరిస్సా నుంచి ఆంధ్రకు వచ్చే మార్గాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తరచూ వాహనాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ఐదు జిల్లాల ఎస్.పిలు వారి వారి జిల్లాల నందు ఎన్.డి.పి.ఎస్ కేసులు, అరెస్టు చేసిన వారి వివరాలు, సీజ్ చేసిన పరిమాణం, రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యలను వివరించారు.

## పేదల కళ్ళల్లో ఆనందమే చూడటమే జగనన్న ఆకాంక్ష : అవంతి

భీమునిపట్నం, మే 9, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం నర్సింహనగర్‌లో మంగళవారం మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. మొదటి రోజు పర్యటనలో భాగంగా 550 ఇళ్ళు (10 క్లస్టర్స్) గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి, ప్రియాంక వివరించారు. లబ్ధిదారులతో అవంతి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని ఇప్పుడు పేదలకు పెత్తందారులకి మధ్య జరుగుతున్న యుద్ధం అని రాజన్న రాజ్యం జగనన్నతో సాధ్యం అనేలా ముఖ్యమంత్రి జగన్ పాలన ఉందని మనకి ఏదైనా అవసరం ఉంటే ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి నుంచి మన వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వచ్చేలా చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మీరంతా ఆయన వెంట ఉండాలని అన్నారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజల అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి, శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే అన్ని పథకాలు చేరుతున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కాలనీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా సత్యసాయి నగర్ సింహగిరి కాలనీలలో బాల్యం భవనం పాతబడిపోయి కాస్త శిథిలావస్థకు చేరుకుందని మరమ్మతులు చేపట్టాలని అంతవరకు వేరొక చోటికి మార్చాలని, సిసి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, సింహాచలం దేవస్థానం వారితో సంప్రదింపులు చేసి పాడైపోయిన గృహాలు మరమ్మతులు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వార్డు వైసిపి శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెరుగుతున్న వానన కాలుష్యం.. ప్రజల బెంబేలు

విశాఖపట్నం, 17,ప్రభాతవార్త



వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం తమ పాలిట శాపంగా పరిణమిస్తోందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి జాతీయ రహదారిపై కాలుష్యపు పొగలను వెదజల్లుతూ పరుగులు తీస్తున్న వాహనాలే నిదర్శనమని వీరు చెబుతున్నారు. అయినా అటు రవాణాశాఖ అధికారులు, ఇటు పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళ్తే తెల్లవారుజామున జాతీయ రహదారిపైకి వెళ్ళి చూస్తే సన్నని పొగమంచు వాతావరణం మనకు కనిపిస్తోంది. ఇది పొగమంచు అనుకుంటే పప్పులో కాలేసినట్లే. ఇది హెచ్చుశాతం జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు వెదజల్లే కాలుష్యపు పొగలే. ఈ వాతావరణంలోకి వెళ్తే మన ముక్కుపుటాలకు ఘాటైన వాసనతో పాటు కళ్ళ మంటలు మనకు స్పష్టంగా తెలుస్తుంది. ప్రతిరోజు వేలసంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, వ్యానులు, లారీలు, బస్సులు తిరిగాడే విషయం అందరికీ తెలిసిందే. వీటిలో సగానికి పైగా వాహనాలు ప్రమాదకరమైన పొగను వెదజల్లుతోనే పరుగులు తీస్తున్నాయి. దీనితో వాటి వెనకు ప్రయాణిస్తున్న వాహనదారులు అటు ఆగిపోలేక, దానివెనుక ప్రయాణించలేక అవస్థలు పడుతున్నారు. ఒకవేళ ఆగిపోదామంటే, వెనుకవాహనాలు ఎక్కడ ఢీకొడతాయోనన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున, సాయంత్రం అయ్యే సమయంలో ఏజెన్సీని మైమరిపించేస్థాయిలో ఎదుట వాహనాలు కనిపించని స్థాయిలో పొగ అలుముకుని, వాహనచోదకులను ఆందోళనకు గురిచేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. జాతీయ రహదారి వెంబడి ఎక్కడికక్కడే పొల్యూషన్ చెకింగ్ వాహనాలు ఉన్నా, అవి జారీచేసే ధృవపత్రాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎపుడైనా వాహనాల తనిఖీలో వాహనాన్ని స్టార్టుచేసి, సైలన్సర్ నుంచి పొగవచ్చే తీరును అధికారులు అంచనా వేయడం లేదని, పొల్యూషన్ సర్టిఫికేట్లు చూసి వదిలివేస్తున్నారని, వివిధ ప్రభుత్వ వాహనాల్లో కూడా సగానికిపైగా చాలాసార్లు ఈ రకమైన పరిస్థితిలోనే కనిపిస్తున్నాయి. అయినా సంబంధితశాఖల అధికారులు మరమ్మతులకు తీసుకున్న చర్యలు మాత్రం కనిపించడంలేదు. ఇప్పటికైనా రవాణాశాఖ, పోలీసుశాఖల అధికారులు ఈ రకమైన వాహనాలను నియంత్రించడంలో కఠినచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా పొల్యూషన్ చెకింగ్ వాహనాల పనితీరుపైన కూడా ప్రత్యేకదృష్టి సారించి తూతూమంత్రంగా ధృవపత్రాలు జారీచేసే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, వీలైనంతవరకు ఔటు సోర్సింగ్ పద్ధతిపై కాకుండా శాఖాపరంగానే ఇటువంటి వాహనాలను ఏర్పాటు చేయాలని, కాలుష్యవాహనాల యజమానుల తీరులో మార్పు తీసుకురావాలని సూచిస్తున్నారు.

## ఆంధ్రా ఊటీ లంబసింగి లమ్మసింగి మంచు అందాలు అదరహో..!

ప్రభాతవార్త, పాడేరు

విశాఖ మన్యంలో ప్రకృతి ప్రసాదించిన ఎన్నో ప్రకృతి అందాలు.. అబ్బుర పరిచే మంచు సోయగాలు..మన్యంలో నల్లటి బండరాళ్లతో కూడిన ఎత్తైన కొండలు.. మధ్యలో నల్లటిరాళ్ల మధ్య నుంచి వెండి తెరలుగా జలపాతాల హోరు.. చలికాలంలో మంచు కురుస్తూ పసుపు పచ్చని వలిశపూల అందాలు..బొర్రా గుహలు.. రణజిల్లెడు, చాపరాయి, కొత్తపల్లి జలపాతాలు నీటి సవ్వడులు.. పర్యాటకులను ఆకర్షించేలా పాడేరు ఐటిడిఎ-పర్యాటక శాఖ గిరిజన అరకులోయలో గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, పెదలబుడు కాటేజీలు, కొల్లాపుట్టు కాటేజీలు, వంజంగి హిల్స్ ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రకృతి ప్రసాదించిన విశాఖ మన్యం అందాలు సొంతం. లంబసింగి అందాలపై ప్రభాతవార్త ప్రత్యేక కధనం.. విశాఖ మన్యంలో అద్భుత మంచు అందాలతో పాటు చింతపల్లి మండలం తాజంగి చెరువులవేలం మంచు అందాలు చూస్తే ఎంతో తన్మయానికి గురికావడమే కాకుండా ఇటువంటి అందాలు దేశంలోనే ఎక్కడా కనిపించని మంచు అందాలు చెరువులవేలం అందాలు. చలికాలం సీజన్‌లో చెరువులవేలం పాలసముద్రం అందాలను చూసేందుకు సుమారు అక్టోబర్ నెలాఖరు నుంచి మార్చి నెల వరకూ సుమారు ఒ క లక్ష మందికి పైగా పర్యాటకులు వివిద రాష్ట్రాల నుంచి లంబసింగి, తాజంగి, చెరువులవేలం పర్యాటక కేంద్రాలను చూసేందుకు తరలివస్తుంటారు. ప్రతీ కూల వాతావరణం ఉంటే మంచు కురవకపోవడంతో పర్యాటకుల తాకిడి మా త్రం తగ్గుతూ వస్తూంటుంది. లంబసింగి పర్యాటక ప్రాంతానికి రోజుకు సుమారు పదిహేను వందల నుంచి రెండు వేల వరకూ పర్యాటకులు వస్తూ వెళుతూ ఉంటారు. ప్రతీ శుక్ర, శనివారాల్లో మాత్రం దానికి రెండు వంతులు ఎక్కువగా పర్యాటకులు వస్తుంటారు, దీంతో నర్సీపట్నం టూ లంబసింగి ఆర్అండ్‌బి రహదారి వాహనాలతో విపరీమైన రద్దీగా ఏర్పడుతుంది.పర్యాటకులు శుక్ర,శనివారాల్లో సాయంత్రం నాలుగు గంటల నుంచే చెరువులవేలం కొండపైకి పర్యాటకులు వచ్చి రాత్రి నుంచి ఉదయం వరకూ ఎంజాయ్ చేస్తూ పాలసముద్రం మంచు అందాలను తిలకిస్తూ ఎంజాయ్ చేస్తూవెళుతుంటారు. ఆంధ్రా కాశ్మీర్‌గా ఖ్యాతి చెందిన లంబసింగికి పర్యాటకులు తాకిడి విపరీతంగా పెరిగిపోతూ ఉంది. శని, ఆదివారాల్లో అయితే వీకెండ్ టైం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లంబసింగి అందాలను తిలకించడానికి వందలాదిగా తరలివస్తూ ఉన్నారు. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం మీదుగా సుమారు 135 కిలోమీటర్లు దూరంలో లంబసింగి ఉంటుంది.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార, విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...



### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....



ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...



ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి-అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.



### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గ్‌ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.



## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ



పీఎం పాలెం, మే 9, ప్రభాతవార్త

కెనడాలో నివాసం ఉంటున్న తగరపువలస వాస్తవ్యులు లింగబత్తుల అనిల్ కుమార్, సునితా దంపతులు ఆర్థిక ధన సహాయంతో విశాఖపట్నం మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గత నెలన్నర రోజులు క్రిందట ఏర్పాటు చేసిన చలివేంద్రంలో 7వ సారి మజ్జిగ పంపిణీ కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గంభీరం సర్పంచ్ వానపిల్లి లక్ష్మి, ముత్యాలరావు, పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం అధ్యక్షులు కె.వి.నాగేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు తది తరులు ప్రారంభించారు. వేసవిలో రోజు రోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ఎండతో ప్రయాణం చేసేవారు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు చలివేంద్రంలో 7వ సారి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డుపై ప్రయాణం చేసిన వాహన దారులకు, అమ్మవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు, దారిన పోయే బాటసారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బొట్ట శ్రీను, పద్మశాలి సంఘం సభ్యులు పి.రామస్వామి, పి.నాగేశ్వరరావు, ఎం.నర్సింగరావు, కె.శ్రీరాములు, ఎం.శ్రీహరి శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమణ, ముఖ్య సభ్యులు పిళ్లా రాము, పోతిన రాంబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని మొక్కలతో రైల్వే స్టేషన్ రోడ్

యలమంచిలి, మే 9, ప్రభాతవార్త



యలమంచిలి, పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి స్టేషన్ వరకు గ్రీనరీగా మార్చేందుకు మున్సిపల్ అధికారులు నేటి నుండి మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. పది రోజులు ముందే మధ్యలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు తొలగించి చదును చేసి గుంతలు తవ్వారు. నేటి నుండి మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. డిఇ వీరయ్య మాట్లాడుతూ పట్టణంలో స్టేషన్ రోడ్డుతో పాటు, సన్యాసమ్మ చెరువు, స్మశాన వాటిక పరిసరాల్లో సుమారు 15 లక్షల ఖర్చుతో పోక్ స్టయిల్ ఫామ్ మొక్కలు నాటి పట్టణానికి సుందరీకరణం చేయనున్నామని తెలిపారు.

## రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతదేహం



యలమంచిలి, మే 9, ప్రభాతవార్త

యలమంచిలి, మండలంలో రేగుపాలెం సమీపంలో రైల్వే ట్రాక్ పై వ్యక్తి శరీర భాగాలు పడి ఉండడాన్ని గ్యాంగ్ మెన్ చూసి తుని రైల్వే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించిన రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. ఇంతలో సమాచారం అందుకున్న బంధువులు మృతుడు యలమంచిలి ఫైర్ ఆఫీస్ కాలనీ బల్లిన జగన్నాథం(36) గుర్తించారు. మృతుడు వసుధ ఫార్మసీలో ఉద్యోగం చేస్తున్నారు. ఊరు వెళ్లాను అని చెప్పి బయలుదేరి వెళ్లినట్టు కుటుంబీకులు తెలిపారు. శరీర భాగాలను శవ పంచ నామకు తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వయంభు ఆలయానికి లక్ష విరాళం

చోడవరం, మే 9, ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ ధర్మకర్త ఓసర్ల రవిచంద్ర సుబ్బలక్ష్మి దంపతులు లక్ష రూపాయల విరాళంగా ఈ మొత్తాన్ని మంగళవారం ఆలయంలో అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు అందజేశారు. స్వామివారి సన్నిధిలో వచ్చే నెల 7న ప్రారంభం కాబోతున్న రాజగోపురం, గాలిగోపురముల ప్రతిష్టా మహోత్సవములకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కన్వీనర్ పప్పల జయదేవ్, ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, మే 9, ప్రభాతవార్త

వైశాఖ బహుళ చవితి సంకట హర చతుర్థి పురస్కరించుకొని మంగళవారం చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్ష్మీగణపతి హోమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సామూహికంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం, స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని హోమాన్ని తిలకించారు. దేవాదాయశాఖ, స్వయంభు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎన్నారై కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షునిగా రమణబాబు

చోడవరం, మే 9, ప్రభాతవార్త



వరల్డ్ ఎన్ఆర్ఐ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షునిగా చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చితకల రమణబాబు నియమితులయ్యారు. సనాతన భారతీయ ధర్మ రక్షణలో భాగంగా గ్రో గంగా ఘర్ ఘర్ మే గీత అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రతి కుటుంబం లోనూ పవిత్రమైన గంగాజలం మానవ విలువలను పెంపొందించుకునే భగవద్గీత ప్రతి గృహంలో ఉండాలని చేపట్టిన సనాతన ధర్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా చితకల రమణ బాబును నియమిస్తున్నట్టు సంస్థ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్పీ తివారి ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మిశ్రాలు మంగళవారం పదవీ బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు జాతీయ ఉపాధ్యక్షులు శ్రీహరిరావు చేతుల మీద నియామక పత్రాన్ని అందజేశారు. రమణబాబు నియామకం పట్ల లక్ష్మీపురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



చింతపల్లి, మే 9, ప్రభాతవార్త

చింతపల్లి గ్రామానికి చెందిన గోకాడ ఇందిర విద్యుత్ షాక్‌తో మరణించింది. ఉదయం ఆమె 10గం.ల సమయంలో వాటర్ హీటర్ పెట్టి పనులు చేసుకొనే సమయంలో పొరపాటున ఎలక్ట్రికల్ బకెట్టులో నీళ్ళు వేడెక్కాయా లేదో చూడటానికి చెయ్యి పెట్టడంతో విద్యుత్ షాక్ తగిలి మరణించింది. కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ వైద్యులు అప్పటికే ఆమె మరణించినట్టు తెలిపారు.

## ఆర్టీసి డ్రైవర్ మృతి

నర్సీపట్నం, మే 9, ప్రభాతవార్త



నర్సీపట్నం డిపోకు చెందిన ఒక ఆర్టీసి డ్రైవర్ మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. డివి రావు అనే వ్యక్తి నర్సీపట్నం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం డిపోకు వచ్చిన ఆయన ఇంట్లో బాగోలేదని చెప్పి సెలవు పెట్టారు. అయితే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా అక్కడే కుప్పకూలిపోయి మృతి చెందారు.

## ఛలో కలెక్టరేట్ పోస్టర్లు ఆవిష్కరణ



అరకులోయ, మే 9, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో మంగళవారం ఈ నెల 11న జరుగనున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను గిరిజన సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షుడు జి.బుజ్జిబాబు గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న మాట్లాడుతూ బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలోకి చేర్చాలని, రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, జీవో నెం.3 చట్ట భద్రత కల్పించి 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, హైడ్రోపవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో నెట్వర్క్ రోడ్లు, మంచి నీరు వంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న ఛలో కలెక్టరేట్ కార్యక్రమంకు గిరిజన సంఘం పిలుపునివ్వడం జరిగిందన్నారు, నిరుద్యోగ యువత, ప్రజలు ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టి.జోగులు కే.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో చిత్రలేఖనం పోటీలు



మాధవధార, మే 9, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు సత్య విద్యా సంస్థలు సాక్షి, లిఫ్టింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు రెండు విభాగాలలో నిర్వహించారు. ఐదు నుంచి తొమ్మిది సంవత్సరాల వయసు గల వారు జూనియర్ విభాగం, 10 నుంచి 15సం.ల వయసు గల వారి సీనియర్ విభాగంగా విభజించి విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని ఇందులో 95 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్య విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా.బొత్స ఝాన్సీలక్ష్మీ విచ్చేశారు. చిన్నారులు వేసిన పెయింటింగ్‌లను అన్ని పరిశీలించి చిన్నారులను ఆశీర్వదించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సాక్షి చేసిన ప్రయత్నాన్ని కొనియాడారు. ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన విద్యార్థులకు సృజనాత్మకత శక్తి పెరుగుతుందని ఈ వేసవి సెలవుల్లో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడం మంచిదని పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ రావు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎం.ఉదయ్ కిరణ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు, అధ్యాపకులు, కేసలి అప్పారావు, సాక్షి బ్యూరో చీఫ్ ఏ.సూరిబాబు, శ్రీనివాస్, లిఫ్టింగ్ హాండ్స్ సేవా సంఘం వ్యవస్థాపకులు కే.గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## సీఎం కప్ గోల్డ్ మెడల్ సాధించిన మౌనిక, కృష్ణవేణిలకు సత్కారం

నర్సీపట్నం, మే 9, ప్రభాతవార్త



సీఎం కప్ గోల్డ్ మెడల్ సాధించిన నర్సీపట్నంకు చెందిన బొంతు మౌనిక, కృష్ణవేణిలను మంగళవారం నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్, టౌన్ సిఐ నమ్మి గణేష్‌లు సత్కరించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న నింజాస్ అకాడమీ వారి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ను డిఎస్పీ సందర్శించి రొట్టె, కేక్ బిస్కెట్లు అందించారు. అనంతరం విద్యార్థులు చేసిన బాక్సింగ్ కరాటే నాన్ చాక్ విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగాడిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సిఐగా పనిచేస్తున్న గణేష్ స్పోర్ట్స్ కోటాలోనే ఉద్యోగాన్ని సంపాదించారన్నారు. ఈ క్రీడల వల్ల ఎంతో ఉపయోగం ఉందని, ఉద్యోగాలు రిక్రూట్మెంట్లో కానీ, ఉన్నత చదువులు చదివినప్పుడు ఈ క్రీడలు శరీర ఆరోగ్యానికి, దృఢత్వానికి, జ్ఞాపక శక్తికి, శరీర ఆకృతికి ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. బిల్డర్ శ్రీను పోలీస్ క్రైమ్ పోలీసు డిపార్ట్మెంట్ తరపున పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెలగా నారాయణరావు, పారుపల్లి శ్రీనివాసరావు, వెలగా జగన్నాథం, బోళెం శివ, వూపూ కోచ్ శేఖర్, శాప్ కోచ్ ఆబ్బు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వీక్షించిన అధికారులు



నర్సీపట్నం, మే 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్నకు చెబుదాం ఈ కార్యక్రమాన్ని నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్.జయరాం, డిఎస్పీ ప్రవీణ్‌కుమార్, సిఐ నమ్మి గణేష్, ఎస్సైలు గోవిందరావు, రామారావులు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. అదే విధంగా ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, ఎంపిడిఒ జయమాధవి, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాటేజీల నిర్మాణాలు వేగవంతం చేయండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

అరకులోయ, మే 9, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మాపురం గార్డెన్లో నిర్మాణం జరుపుకుంటున్న కాటేజీలను సకాలంలో పూర్తి చేయాలని పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ అధికారులు ఆదేశించారు. మంగళవారం అరకులోయలో పర్యటించిన ఆయన పద్మాపురం గార్డెన్‌లోని నిర్మాణ దశలో ఉన్న కాటేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాటేజీల నిర్మాణపు పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతల పాటించాలని ఆదేశించారు. కాటేజీలకు సుందరంగా తీర్చిదిద్దాల న్నారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిఇ సుబ్బారావు, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, మ్యూజియం క్యూరేటర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు



అరకులోయ, మే 9, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరుటకు ఇంటర్ పాసైన విద్యార్థులకు అవకాశం ఉందని విద్యార్థులు ఆన్‌లైన్ అడ్మిషన్‌లో ఉచిత హెల్ప్ డెస్క్‌ను కళాశాలలో ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాలఽ డా.కె.భరతఽ కుమార్ నాయక్ తెలిపారు. కావున విద్యార్థులు వారి సర్టిఫికెట్లతో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కళాశాలలో బి.ఎ (హెచ్ఇపి), బిఎ (టూరిజం), బిఎ (స్పెషల్ తెలుగు), బికాం (జనరల్), బికాం (కంప్యూటర్స్), బిఎస్సీ (ఎంపిసి), బిఎస్సీ (సీబీజెడ్), బిఎస్సీ (హార్టికల్చర్), బిఎస్సీ (కంప్యూటర్ సైన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## బంగారుమెట్ట.. అంగన్వాడీ ఆయ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, మే 9, ప్రభాతవార్త

పాడేరు మండలంలో వనుగుపల్లి పంచాయితీ బంగారుమెట్ట గ్రామంలో అంగన్వాడీ ఆయ (సహాయక) పోస్ట్ భర్తీకి అర్హులైన వారిని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ పాడేరు సిడిపీఓ ఝాన్సీ రాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21సం.లు నుండి 35సం.లు కలిగిన వారి ఉండాలని (01.07.2023) స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని 10వ తరగతి పాస్ అయి ఉండాలని సిడిపీఓ తెలిపారు. అలాగే బంగారుమెట్ట పరిధిలో ఎస్టీ అభ్యర్థులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మరిన్ని వివరాల సమాచారం కోసం పాడేరు ఐసిడీఎస్ కార్యాలయాన్ని పని వేళ్లల్లో సంప్రదించాలని ఆమె కోరారు.

## వీధి శునకాలకు వైద్యం అందించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే8, ప్రభాతవార్త



చర్మ వ్యాధులతో బాధపడే శునకాలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పాడేరు మండలం పశు వైద్యులు, పశు సంవర్ధక సహాయకులతో సమావేశం నిర్వహించారు. శునకాలకు పశువుల ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలపై అడిగి తెలుసుకున్నారు. శునకాలకు వైద్యం అందించడానికి అవసరమైన మందులు కొనుగోలు చేయడానికి నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ముందుగా పాడేరు మండలంలో చర్మ వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లతో బాధపడే శునకాలకు వైద్య సేవలందించాలని అన్నారు. అనంతరం మిగిలిన మండలాల్లో అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వంట్లమామిడి పశువైద్యాధికారి డా.రాజీవ్ కిషోర్, హుకుంపేట పశువైద్యాధికారి డా.చరణ్, లైవాక్ అసిస్టెంట్ రమణ, పాడేరు మండలం పశు సంవర్ధక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో ప్రారంభమైన మోదమ్మ కొలువు



మాడుగుల, మే 9, ప్రభాతవార్త

ఈ ప్రాంత ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మాడుగుల బాల్కొండ అమ్మవారి జాతర కొలువు మంగళవారం ప్రారంభమైంది. ఇందుకు సంబంధించి ఈ నెల మూడో తేదీన ముహూర్తం రాట వేయగా, ఏడో తేదీ రాత్రి గ్రామంలో చాటింపు చేశారు. 9వ తేదీ ఉదయం అమ్మవారి కొలువు ఏర్పాటు చేశారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత 9గం.కు అమ్మవారి ఆలయం నుంచి పాదాలు ఘటాలు ప్రతిమలను భజాభజంత్రీలు మందు గుండు సామగ్రితో పెద్దఎత్తున పుర ప్రజలు వెంటరాగా ఊరేగింపుగా శతకం పట్టుకు తీసుకొచ్చారు. దారి పొడవునా అనేక మంది మహిళలు అమ్మవారికి పసుపు నీళ్లను సమర్పించారు. 9.45 నిమిషాలకు అమ్మవారు కొలువు ఏర్పాటు చేయగా ఆలయ కమిటీ పెద్దలు, పురప్రజలు, ప్రముఖులు శతకం పట్టు వద్ద అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు డి.సూర్యారావు, బీహెచ్ పైడయ్య నాయుడు, ఎస్.శ్రీనివాసరావు ఆలయ సిద్ధాంతి భమిడిపాటి సుబ్రమణ్య శాస్త్రి తదితరులతోపాటు వీటి పార్టీలు చెందిన నాయకులు పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్నారు.

## ఉబెంగులలో పర్యటించిన వైసీపీ మండల అధ్యక్షులు పాంగి



ముంచంగిపుట్టు, మే 9, ప్రభాతవార్త

లక్ష్మీపురం పంచాయితీలో వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ జబడ బిరిగుడ ఉబెంగుల గ్రామాల్లో పర్యటించిన ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలు ప్రజలకు వివరించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా పంచాయితీలో సచివాలయాలు ఏర్పాటు చేసి సచివాలయాలు వ్యవస్థ ద్వారా సుమారు 11 మంది ఎంప్లాయిస్ సచివాలయంలో అందుబాటులో ఉండి పనులు జరుగుతున్నాయని, గ్రామంలో వాలంటరీ పనితీరు ఎలా ఉందని ప్రభుత్వ పాలనపై మీరు సంతృప్తి చెందుతున్నారా లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారన్నారు. గత ప్రభుత్వం పాలన కంటే మన ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ పథకాలు మీకు అందాయని, గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ ఇచ్చేవారని కానీ వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం రూ.2750 ఇస్తున్నారని ప్రజలకు వివరించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశ కృషి చేస్తామని చెప్పడమైనదన్నారు. సచివాలయ కన్వీనర్లు నాగేష్ నీలి కృష్ణ గృహసారథులు సదా గణపతి రాము, నాయకులు పాల్గొన్నారు.

## నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం

ముంచంగిపుట్టు, మే 9, ప్రభాతవార్త



లక్ష్మీపురం పంచాయితీ, బుంగపుట్టు పంచాయితీ పరిధిలో పర్యటించిన వైసిపి పార్టీ మండల అధ్యక్షులు పి.మల్లికార్జున్ అక్కడ స్థానిక సర్పంచ్ నోబీన, సచివాలయం కన్వీనర్లు నీలి కృష్ణ నాగేష్ గోపాల్ గృహసారథులు గణపతి రాము వీళ్ళతో కలిసి మజ్జిగూడా, కొటియ గూడ, దూక్కిగుడా బిరిగుడ, జబడ, ఉబ్బెంగుల గ్రామంలో ఇంటింటికి వెళ్లి నువ్వే మా నమ్మకం జగనన్న స్టిక్కర్ అంటించి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం సేకరించగా గత ప్రభుత్వం పాలన ఎలా ఉంది ప్రస్తుత ప్రభుత్వం పాలన ఎలా ఉందని ప్రజలకు అడిగి తెలుసుకోగా వృద్ధప్య పింఛన్లు గతం కంటే ఇప్పుడు బాగానే వాలంటీర్ ద్వారా పెన్షన్ ఒకటో తారీకుకి ఇంటికి తెచ్చి ఇస్తున్నారని, చేయూత రైతు భరోసా అమ్మఒడి అకౌంట్లో పడుతుందని ప్రజలు ప్రభుత్వ పాలనపై సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రభుత్వమే వస్తే బాగుంటదని ప్రజలు తెలిపారు.

## జీకేవీధి మండల ఆదివాసి జెఏసి నూతన కార్యవర్గం ఎన్నిక

### మండల కన్వీనర్‌గా కొర్ర బలరాం, కార్యదర్శిగా బత్తుల సిద్ధార్థమార్క్ ఏకగ్రీవం

గూడెంకొత్తవీధి, మే 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జికెవీధి మండల నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక కళ్యాణ మండపం వద్ద ఆదివాసి జేఏసీ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఆదివాసి జెఏసి మండల కమిటీ కన్వీనర్‌గా కొర్రబలరాం, సెక్రటరీగా బత్తుల సిద్దార్థ మార్క్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీసీ కులంలో ఉన్న బోయవాల్మీకులను, బెంతు ఒరియా కులస్తులను గిరిజన జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని అడ్డుకోవడంతో పాటు ఆదివాసి హక్కులు, చట్టాలను కాపాడుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజుబాబు, జిల్లా కన్వీనర్ రామారావు దొర అన్నారు. గిరిజన హక్కులపై అనుభవం కలిగిన సుమారు 40 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేశామని ఈ కార్యవర్గం ప్రధాన ఉద్దేశ్యాలను సభ్యులకు వివరించారు. గిరిజన ప్రాంత ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు ధీటుగా సమాధానం చెప్పే బాధ్యత కమిటీ సభ్యులపై ఉంటుందని గిరిజనులకు అన్యాయం జరిగే ఏ సంఘటననైనా ప్రశ్నించే హక్కు కమిటీ సభ్యులకు ఉంటుందని తెలిపారు. నిబద్ధతతో పనిచేసి జాతి అభివృద్ధికి గిరిజన ప్రాంత మనుగడకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచెల రామక్రిష్ణ, జికెవీధి మండల గిరిజన ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొర్ర మల్లేశ్వర్రావు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, కార్యదర్శి సొనియ గంగారాజు, జిల్లా కన్వీనర్ రామరావుదొర, సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రీమెల పాలు, జిల్లా కార్యదర్శులు కొర్ర మార్క్ రాజు, రేగం అప్పలరాజు, కెబి ప్రసాద్, దుక్కెరి ప్రభకర్‌రావు పాల్గొన్నారు.

## భీమునిపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదుల నూతన కార్యవర్గం ఎన్నిక

భీమునిపట్నం, మే 9, ప్రభాతవార్త



భీమునిపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎలక్షన్ 2023-24 గాను ఎలక్షన్ జరిగినది. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్. జనార్ధన రావు, వైస్ ప్రెసిడెంట్ కె.మంజుల, జాయింట్ సెక్రటరీగా బోర సూర్యప్రకాశ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బి.అప్పలరాజు, వి.అరుణకుమారి, వై.నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. కార్యదర్శిగా నమ్మి సూరిబాబు, పి.ఏ.నాయుడు పోటీ పడగా నమ్మి సూరిబాబు కార్యదర్శిగా ఎన్నుకోబడినారు. కోశాధికారిగా ముమ్మిడిశెట్టి సునీల్, కనక మహాలక్ష్మి పోటీపడగా ముమ్మిడిశెట్టి సునీల్ ఎన్నుకోబడినారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గౌతమ్, పోలిశెట్టి వెంకటేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మోదకొండమ్మ అమ్మవారు జాతర



హుకుంపేట, మే 9, ప్రభాతవార్త

కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి మోదకొండమ్మ అమ్మవారు జాతర చివరి రోజు మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతీ ఏడాది స్థానిక అమ్మవారి ఆలయం నుంచి ఘటాలు ఊరేగించి సతకంపెట్టు వద్ద ప్రతిష్టించి జాతరను ప్రారంభించి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీ. అదే మాదిరిగా ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిం చారు. ఈ పండుగ పాడేరు పండగకు వారం రోజులు ముందుగా నిర్వహించటంతో భక్తులు, ప్రజలు వేల సంఖ్యలో వస్తారు. జాతర ముగింపు సందర్భంగా మంగళవారం తెల్లవారు జామునుంచి వేలాది మంది భక్తులు అమ్మవారి పటాలుతో ఆలయానికి చేరుకున పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కు బడులు తీర్చుకున్నారు. భక్తులు ఒకేసారిగా అమ్మావారి ఆలయానికి ప్రతీ ప్రాతమైన మాదిగా డప్పు వాయిద్యాలతో చేరుకోవటంతో ఆలయం వద్ద భక్తులు తాకిడి ఎక్కువైంది. దీంతో మధ్యాహ్నం వరకు భక్తులు క్యూలో ఉండి మొక్కుబడులు తీర్చుకున్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

హుకుంపేట, మే 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో 7, నుండి 9 వరకు ఈ మూడు రోజుల మోదకొండమ్మ ఉత్సవాలు ముగింపు రోజున మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన 1000 కేజీలు పులిహోర పంపిణీ మజ్జిగ, త్రాగు నీరు సరఫరా చేయడం జరిగినది. వీరి సేవలను పండుగకు విచ్చేసిన భక్తులు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం తహశీల్దార్ రాజలక్ష్మి, స్థానిక సర్పంచ్ సమీడి వెంకట పూర్ణిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రెస్‌క్లబ్ ప్రారంభించారు. మండల పాత్రికేయులను వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమం స్థానిక పాత్రికేయులు చిట్టిబాబు, పండు, నాగరాజు, కొండబాబు, గంగాధర్, గణేష్, బాలరాజు, భాస్కర్, శివ, శంకర్, శ్రీను, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంగారావు, జిల్లా అధ్యక్షులు సూర్యారావు, కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, మత్స్యలింగం, జోషి, దుర్గా, రామచందర్, రాజారావు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పిఎల్ రమణకు నివాళులర్పించిన మంత్రి బూడి



మాడుగుల, మే 9, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందిన మాడుగుల మాజీ సర్పంచ్, ఎంపీపీ వీ.రామధర్మజ తండ్రి వివి రమణ భౌతిక కాయం వద్ద మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఘన నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ కుటుంబ సభ్యులను ఎంపీపీని ఇతర సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిపేరు ఎస్పీల్‌గా మార్చుకొని ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ, గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా నాయకునిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అలాంటి వ్యక్తిని మాడుగుల ప్రాంతం, పార్టీ కోల్పోవడం విచారకరమన్నారు. అలాగే దేవరపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం, మాడుగుల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టి.రాజారామ్, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పీ.విజయలక్ష్మి కే.మహేశ్వరి, మండల కన్వీనర్ బి.శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షుడు పి వెంకట్రావు,మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, మాజీ జెడ్పిటిసిలు బి.భవాని, సుహాసినితో వివిధ పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు పలువురు ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

**– సిఐ బాల సుర్యారావు**



**కొత్తవలస మే 9 ప్రభాతవార్త :** మండలంలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కొత్తవలస సిఐ బాల సూర్యారావు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... మంగళవారం ఉదయం 8గంటల సమయంలో వాహన తనిఖీలో భాగంగా తుమ్మికాపల్లి జంక్షన్ వద్ద అరుకు నుంచి ముగ్గురు వ్యక్తులు సుమారు 10కేజీల గంజాయి ఆర్టీసీ బస్సులో తరలిస్తుండగా వారిని పట్టుకోవడం జరిగిందని,వారినీ విచారణ చెయగా, అరుకులో కొనుగోలు చేసుకుని డిల్లీ పట్టుకెళ్ళి అమ్ముతున్నట్లు తెలిపారు. వారీ ముగ్గురుది కూడా నార్త్ ఢిల్లీకి చెందినవారు. వారీ పేర్లు,బాబిదేవి, అనురాగ కుమార్, అంకేష్ కుషవా వీరిముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

# 20 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు



**దత్తిరాజేరు, మే 9 ప్రభాతవార్త :** మండలంలోని కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి స్రవంతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో భాగంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు తనిఖీలు, రక్త పరీక్షలు చేసి ఆరోగ్యంపై అవగాహన. సదస్సు జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకుని పోషకాహారం గురించి ప్రతిరోజు ఆకుకూరలు గుడ్డు, పాలు, పండ్లు తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వం అందించే కిల్కారి ఫోన్ సేవలు గర్భిణీలకు తల్లులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ కె.రత్నమ్మ పాల్గొన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**– 104 సిబ్బంది డిమాండ్**



**కురుపాం, మే 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో104 సిబ్బందికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మొండెంఖల్ వైద్యాధికారి డాక్టర్ వెంకట హర్షకి వినతిపత్రం మంగళవారం అందజేశారు. యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు 104సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. 104 సిబ్బంది ఫైలెట్ సురేష్ కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మురళి అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా 104ఉద్యోగుల సమస్యలు తెలుసుకునీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే సమస్యలు పరిష్కారం చేస్తామని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అందుకోసం దశల వారీ ఉద్యమ కార్యచరణ రూపొందించటం జరిగిందని తెలిపారు.ఇటీవల పార్వతీపురంలో సిఐటియు ఆద్వర్యంలో యూనియన్ సమావేశం నిర్వహించామన్నారు.

# అక్రమ మైనింగ్ అరికట్టాలి : ఒమ్మి రమణ



**విజయనగరం టౌన్, మే 9 (ప్రభాత వార్త) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మైనింగ్ అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం అందరు భవన్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అక్రమమైనింగ్ అధికార పార్టీ అండదండలతో జరుగుతుందని దీనిని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నా రన్నారు. ముఖ్యంగా గరివిడి, చీపురుపల్లి ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో విపరీతంగా అడ్డదారుల్లో మైనింగ్ వ్యాపారం జరుగుతుందన్నారు. ఈ అక్రమ మైనింగ్ పెరగడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండి పడే ప్రమాదం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా జరుగు తున్న అక్రమ మైనింగ్ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

# సేవాతత్వం చాటుకున్న రిషి వర్ధన్



**మక్కువ, మే 9 ప్రభాతవార్త:** మార్కొండపుట్టి పంచాయతీ పెదఘూశిల గ్రామంలో అనేక సంవత్సరాల బట్టి తాగు నీటికి ఇబ్బందులకు గురి అవుతున్నారన్న విషయం తెలుసుకున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గేదల రిషవర్ధన్ గ్రామస్తులతో మాట్లాడి తాగునీటి సమస్య తీరుస్తానని గతంలో హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన కొద్ది రోజుల్లోనే తమ సొంత నిధులతో బోరుబావి వేయించి గ్రామస్తులకు నీటి కొరత లేకుండా చేశారు. ఒక్క బోరు బాగే కాకుండా బోరుబావిలో మోటర్, నీళ్ళ ట్యాంక్ నిర్మాణం కూడా తానే చేపడతానని రిషివర్ధన్ గ్రామస్తులతో అన్నారు. బోరు బావి మోటారు నీళ్ల ట్యాంక్ నిర్మాణం చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులు దృష్టికి నీటి కొరత ఉందని తెలియజేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం ఏళ్ల తరబడి పని అవుతుందని చెప్పడమే తప్ప ఆచరణలో లేనప్పటికీ గ్రామస్తులు నీటి కొరతతో ఇబ్బందులకు గురైన విషయం వెంపడాపు సుగుణేశ్వరరావు, మజ్జి గణపతి, మజ్జి లక్ష్మణరావు, వెంపడాపు బంగారు నాయుడు, సిగనాపురి బంగారయ్య జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రిషవర్ధన్ దృష్టికి తీసుకువెళ్లగా రిషవర్ధన్ వెంటనే స్పందించి బోరుబావి వేంచడం జరిగింది. ఇంతటి సేవా తత్పరత కలిగిన వ్యక్తి మునుపెన్నడూ చూడలేదని, ఇలాంటి వారు అరుదుగా ఉంటారని, ఇలాంటి వారినే నాయకుడును చేస్తే ఆ గ్రామం బాగుపడుతుందనడంలో అతిశయోక్తి లేదని గ్రామస్తులు అన్నారు.

# సర్పంచ్‌ల అధికారాలను హైజాక్ చేస్తున్న ప్రభుత్వం

**– ఏపీ పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధి రాజారావు విమర్శ**



**నెల్లిమర్ల, మే 9 ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వంపై పోరాటానికి పార్టీ రహితంగా సర్పంచ్‌లందరూ సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ నాయకుడు గేదెల రాజారావు పిలుపునిచ్చారు.ఆయన మంగళవారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాల వల్ల సర్పంచ్‌లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయితీల నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దొంగిలిస్తున్నారని, సర్పంచ్‌ల అధికారాలను తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్ల ద్వారా సర్పంచ్‌ల హక్కులు, అధికారాలు, విధులు, బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసి పంచాయితీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. సర్పంచ్‌ల హక్కులను, అధికారాలను తిరిగి సాధించేందుకు ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 12వ తేదీన ఉదయం పది గంటలకు విజయనగరం దాసన్నపేట రింగ్‌రోడ్ రైతు బజార్ సమీపంలో విజయనగర్ ఫంక్షన్ హాలులో సర్పంచ్‌ల సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, ముత్యాలరావు తదితరులు హాజరు కానున్నారని రాజారావు వివరించారు. సర్పంచ్‌లు పార్టీ రహితంగా ఈ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని రాజారావు సూచించారు.

# సామాన్యుని ముఖంలో చిరునవ్వు చూడాలి




**పార్వతీపురం, మే 9 ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను పరిష్కరించి సామాన్య మానవుని ముఖంలో చిరునవ్వు, ఆనందాన్ని చూడగలమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, ఎస్.పి.విక్రాంత్ పాటిల్, శాసన సభ్యులు కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ప్రతి మారు మూల గ్రామానికి కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటికే పకడ్బందీగా అమలు చేయుటకు అవసరమైన ప్రణాళికలు రూపొందించామని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో రెండు దఫాలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. డివిజనల్ స్థాయి అధికారులు మండల స్థాయికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని కొన్ని సమస్యలను తక్షణం పరిష్కరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఏ మండలాల్లో ఎక్కువ అర్జీలు అందుతున్నాయి, అందుకు కారణాలు విశ్లేషిస్తున్నామని అన్నారు. వీటిని విశ్లేషించి మార్గదర్శకంగా ఉండుటకు "రెడీ రెకనర్" ను కేస్ స్టడీలతో రూపొందిస్తున్నామని, సమస్య పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని విశ్వసిస్తున్నామని అన్నారు. జిల్లాలో రెవిన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలతో కలిసి ఆడిట్ బృందాన్ని, ప్రాజక్టు మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేశామని వివరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ముఖ్య మంత్రి స్థాయిలో పర్యవేక్షణ జరగడం, కార్యక్రమం ప్రాధాన్యతను అందరికీ వివరించడం జరిగిందని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో చక్కగా రూపకల్పన చేశారని, సమస్యల పరిష్కారానికి ఎస్.ఓ.పి రూపకల్పన, జిల్లాలకు ప్రత్యేక అధికారి నియామకం వంటి అంశాలు కార్యక్రమం విజయవంతం కావడానికి దోహదం చేస్తాయన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వెబ్ సైట్ ద్వారా ఆర్జీ సమర్పణ చేసే అవకాశం ఉండటం, చక్కని మార్గదర్శకాలతో సామాన్య మానవుని ముఖంలో చిరునవ్వు, ఆనందాన్ని చూడగలమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి, అలజంగి జోగారావు, జిల్లారెవిన్యూ అధికారి జె.వెంకటరావు, మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మ తల్లి అనుపోత్సవం



**శృంగవరపుకోట, మే 9 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవరలో శ్రీ బంగా రమ్మ తల్లి అమ్మవారి పండుగ మహో త్సవం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం అనుపోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. సోమ వారం తొలేళ్ళ సంభరాలుతో ప్రారంభ మైన అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమం మంగళవారం అనుపోత్సవంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంతో పాటు జిల్లా నలుమూల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో ఘటాలు ఉరేగింపు అలాగే పులి వేషాలు,తీన్ మార్ కార్యక్రమాలు కనుల విందుగా జరిగాయి. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం మీద బంగారమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

**ఐఐఎం ప్రతిభా పరీక్షలో**

# సత్తా చాటిన కోడూరు విద్యార్థిని శ్వేత



**గరివిడి/గుర్ల, మే9 (ప్రభాత వార్త) :** ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం)లో అర్హత పరీక్షలో కోడూరు గ్రామానికి చెందిన కోటా శ్వేతా ఆల్ ఇండియా 226వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ఈ మధ్య కాలంలో నిర్వహించిన పరీక్షలో శ్వేత తన ప్రతిభను కనబరిచింది. పదివతరగతి రాజమండ్రిలో శ్రీ గౌతమి పాఠశాలలో చదివి 10/10 మార్కులు సాధించింది. ఇంటర్‌లో విశాఖపట్నం నారాయణ కాలేజీలో చదివి 975 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆమెను అయా పాఠశాల యాజమాన్యం అభినందించారు. తండ్రి కోటా సంతారావు విశ్రాంతి నావీ ఉద్యోగి, ప్రస్తుతం విశాఖ ఎయిర్ పోర్ట్ లో సీనియర్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. తల్లి సత్యవతి గృహిణి. తమ కుమార్తె ఐఐఎం లక్నోలో చదవడానికి అర్హత సాధించడం పట్ల తమ కెంతో గర్వంగా ఉందని తెలిపారు. గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

# రసాభాసగా సర్వసభ్య సమావేశం



**రామభద్రపురం, మే 9 ప్రభాతవార్త :** మండలంలోని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం రసాబాసగా, పొంతలేని సామా ధానాలతో నిర్లక్ష్య ధోరణితో బాద్యతను మంరిచి అధికార చలాయింపుతో ప్రారంభం తోనే సభ్యులు అసహనంతో సమావేశం సాగింది. మండల అభివృద్ధి అధికారిణి రమామణి సభ్యులకు స్వాగతం పలుకుగా మండల అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులు బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట చినఅప్పలనాయుడు అధ్యక్షతన జరిగింది. మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అదికారులు, గ్రామసేవకులు, కార్యదర్శులు, వి.ఆర్.ఒలు ఎవరి మనుగు కాపాడుకుని అంతర్గత కలహాలు సృష్టించి శాంతియుత వాతావరణాన్ని పాడు చేస్తున్నారని మీరు అందరూ కలిసి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూస్తున్నారన్నారు. మీ పని తీరు మార్చుకోకపోతే కలెక్టర్‌తో మాట్లాడతానన్నారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో ఇదేమీ ఖర్మ మనరాష్ట్రానికి



**సీతంపేట, మే 9 (ప్రభాత వార్త)):** మండలంలోని మారుమూల పంచాయ తీల పరిధిలోని తాడిపాయి, జయపురం గూడ, గాడిదసాయి, పొల్లంగూడ, జలుబు గూడ, చదును గూడ గ్రామాల్లో టీడీపీ ఇన్ చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ఈ ప్రభుత్వ చేస్తున్న ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో సీతంపేట మండల నాయకులు నిమ్మక నాగేశ్వరరావు బిడ్డిక స్వామినాయుడు, అరిక ఆనందరావు, కూరంగి వరలక్ష్మి, అరిక సువర్ణ కూరంగి రామారావు, కూరంగి శేఖర్, బిడ్డిక సీమయ్య,కూరంగి జంగయ్య, కూరంగి తింకయ్య, బిడ్డిక సీమయ్య. కూరంగి కుమారి, బిడ్డిక గౌతమి, బిడ్డిక దుర్గమ్మ, కూరంగి శ్రీజా, కూరంగి గౌతమి, యూనిట్ ఇన్‌చార్జ్‌లు బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశం

**వేపాడ, మే9 (ప్రభాత వార్త) :** స్థానిక ఎంఆర్‌సిలో వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో ఎంఇఒ జి.శ్రీదేవి మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 'ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ 20232024' జెవికె, మనబడి, నాడు నేడు, ఒఎస్‌సి, డ్రాపౌట్స్, న్యూ ఇయర్ ఎన్‌రోల్ మెంట్, అదర్ ఎడ్యుకేషన్ రిలేటెడ్, సమస్యలకు సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయు లతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యా యులందరూ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

వార్త

బుధవారం, 10 మే 2023

# పెళ్లి వేడుకలకు విచ్చేయాలని ముఖ్యమంత్రికి ఆహ్వానం



**శృంగవరపుకోట, మే9 (ప్రభాత వార్త) :** తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం కుటుంబ సమేతంగా కలిశారు. వారి ద్వితీయ కుమార్తె డాక్టర్ దివ్య సౌజన్య, తిరుపతి రావు (ఐఆర్ఎస్)ల వివాహ కార్యక్రమానికి హాజరై దంపతులను ఆశీర్వదించవలసిందిగా కోరారు.

# క్రీడాకారులకు సంపూర్ణ సహకారం : కోలగట్ల



**విజయనగరం టౌన్, మే 9 ప్రభాతవార్త :** క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 33 సంవత్సరాల తర్వాత ఫుట్ బాల్ క్రీడాంశంలో విజయనగరం జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో విజయకేతనం ఎగుర వేయడం గర్వించదగ్గ విషయమన్నారు. చిత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన సీఎం కప్-2023 ఫైనల్స్‌లో విజయం సాధించిన విజయనగరం జట్టు కప్పును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులు అసోసియేషన్ చైర్మన్, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన చేతుల మీదుగా కప్పును అందుకున్నారు. అనంతరం వారిని కోలగట్ల అభినందించారు. ఇదేస్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని, విజయనగరం ఖ్యాతిని నలుదిశలా చాటాలని సూచించారు. క్రీడాకారులకు ఏ అవసరం వచ్చినా తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కోలగట్ల ప్రోత్సాహం, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ సహకారం వల్లే తాము రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి విజేతలుగా నిలవగలిగామని క్రీడాకారులు తెలిపారు. ప్రతి సందర్భంలోనూ తమను వెన్నంటి నడిపించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున కోలగట్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు దర్శపుడి రజినీ కుమార్, ఉపాధ్యక్షుడు డి.చిట్టి, కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ పి.శ్రీనివాసరావు, కోశాధికారి ఎస్.బి.ఎస్.రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 23వ సచివాలయం అడ్మిన్ కార్యదర్శి సస్పెన్షన్

**విజయనగరం కార్పొరేషన్, మే 9 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 23వ సచివాలయం వార్డు పరిపాలన కార్యదర్శి మిండి దుర్గారావును కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు సస్పెండ్ చేశారు. ఈ మేరకు దుర్గారావును విధుల నుంచి తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దుర్గారావుపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉండటంతో 23వ సచివాలయం స్థలంలోనే ఉండాలని, ప్రధాన కార్యాస్థానం వదలి పోరాదని ఆదేశించారు. ఆస్తిపన్ను అసెస్మెంట్‌దారునికి నకిలీ రశీదు ఇవ్వడం, 10వ సచివాలయ పరిధిలో ఆస్తిపన్ను బకాయిదారుల నుంచి పన్నులు వసూలు చేసి కార్యాలయానికి జమ చేయకపోవడం వంటి అభియోగాలు ఉన్నాయి. అలాగే కమిషనర్ ద్వారా జారీ కావాల్సిన టౌన్ సర్వే ఎండార్స్‌మెంట్ కమిషనర్ పూర్వానుమతి పొందినట్లుగా అవినీతి పద్ద తుల ద్వారా టౌన్ సర్వే ఎండార్స్‌మెంటు జారీ చేయడం, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం, ప్రవర్తనా నియామావళి ఉల్లంఘన వంటి తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దుర్గారావును విధుల నుంచి తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**104 ఉద్యోగులను ఆప్కాస్‌లో కలిపి**

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**లక్కవరపుకోట, మే 9 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోని 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 104 ఎంఎంయూ ఎంప్లాయస్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు మంగళవారం అన్ని పిహెచ్‌సిలకు చెందిన వైద్యాధికారులకు సంఘం సభ్యులు వినతిపత్రాన్ని ఎల్.కోట 104 సిబ్బంది డాక్టర్ మురళి కృష్ణకు అందజేశారు. సీఎం జగన్ మెహన్ రెడ్డి తమను ఆప్కస్‌లో కలిపి ప్రతీ నెల జీతాలు సక్రమంగా వచ్చేలా చూస్థానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ నిలబెట్టుకోవాలని, ఇప్పటికి 3 నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబాలతో ఇబ్బంది పడుతున్నామన్నారు. జీతాలు సక్రమంగా ఇచ్చేలా చర్యలు తీసువాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.

# త్వరలో అందుబాటులోకి మరో మూడు ఇసుక రీచ్‌లు



**విజయనగరం, మే9 (ప్రభాత వార్త) :** జిల్లాలో త్వరలో మరో మూడు ఇసుక రీచ్‌లు అందుబాటులో రానున్నాయి. ఈ మూడు రీచ్‌లకు ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకొనేందుకు అనుమతి నిస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం జరిగింది. సంతకవిటి మండలం తమరాం, రేగిడి ఆమదాలవలస మండలం కె.వెంకటాపురం, తెర్లాం మండలం కుసుమూరు ఓపెన్ ఇసుక రీచ్‌లపై జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ ఇచ్చిన నివేదికను జిల్లా గనతులు భూగర్భ శాఖాధికారి సి.హెచ్. సూర్యచంద్రరావు, జిల్లా కలెక్టర్ ముందు ఉంచారు. ఈ రీచ్‌ల పరిమాణాన్ని, ఇసుక లభ్యతను, ఇతర అంశాలను కలెక్టర్‌కు ఆయన వివరించారు. తమరాం ఇసుక రీచ్ సుమారు 3.24 హెక్టార్లలో, దాదాపు 32,393 క్యూబిక్ మీటర్ల ఇసుక, కె.వెంకటాపురం రీచ్‌లో 4.85 హెక్టార్లలో 48,485 క్యూబిక్ మీటర్ల ఇసుక, కుసుమూరులో 1.13 హెక్టార్లలో 11,360 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. ఇసుక లభ్యత, నాణ్యత, ఇతర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ రీచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం నుంచి జెపి పవర్ వెంచర్స్ చట్టప్రకారం అనుమతులు పొందడానికి సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కంపెనీ ఇసి, సిఎఫ్ఇ, సిఎఫ్ఓ తదితర అనుమతులను ప్రభుత్వం నుంచి పొందిన అనంతరం ఇసుక రీచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఈ కమిటీ సమావేశంలో జిల్లా గనులు భూగర్భ శాఖాధికారి సి.హెచ్.సూర్యచంద్రరావు, గ్రౌండ్ వాటర్ డిడి దుర్గాప్రసాదరావు, ఎస్ఈబి సూపరింటిండెంట్ సుధాకర్, జలవనరుల శాఖ, కాలుష్య నియంత్రణ శాఖాధికారులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మకు

# షష్టిపూర్తి కలాల సాహితీ పురస్కారం



**నెల్లిమర్ల, మే 9 ప్రభాతవార్త :** సెంచూరియన్ విశ్వవిద్యాలయం బోధకురాలు ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మ ప్రతిష్టాత్మక షష్టిపూర్తి కలాల సాహితీ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని 60 సంవత్సరాలు నిండిన మహిళా ప్రముఖులకు హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది ఈ పురస్కారానికి ఎంపిక చేసిన వారిలో ప్రొఫెసర్ శాంతమ్మ ఉన్నారు. ఆమెకు (95) వయసు పైబడడంతో తాను ఈ నెల 11న జరగాల్సిన కార్యక్రమానికి హైదరాబాద్‌కు రాలేనని సమాచారం ఇవ్వడంతో నేరుగా పురస్కార ప్రదాన దాతలు ఇక్కడి సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి మంగళవారం వచ్చి ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారం అందజేసేందుకు తెలుగు యూనివర్శిటీ ప్రతినిధిగా ప్రొఫెసర్ జి.వెంకటరామయ్య తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ శాంతమ్మకు వయసు పైబడిన కారణంగా ఆమె అభ్యర్థన మేరకు పురస్కార ప్రధానాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు వివరించారు. మిగిలిన వారికి 11న హైదరాబాద్‌లో అందజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సత్కార గ్రహీత శాంతమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకుని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు వచ్చానని ఆమె వివరించరు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ప్రొఫెసర్ శాంతమ్మ తమ విశ్వవిద్యాలయంలో బోధించడం వల్ల తమ విశ్వవిద్యాలయానికి కీర్తిప్రతిష్టలుపెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తంగేడి కిషన్‌రావు, చివుకుల శ్రీలక్ష్మి, కె.అన్నపూర్ణ, నందివాడ చిన్నాదేవితో పాటు డీన్‌లు కెవిజి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ ఎం.లక్ష్మీనరసింహాచార్యులు, అసోసియేట్ డీన్‌డాక్టర్ సన్నీడియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన

# జనసేన నేతపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**కొత్తవలస, మే 9 ప్రభాతవార్త :** కులం పేరుతో దూషించిన కొత్తవలస జనసేన మండల పార్టీ అధ్యక్షులు నక్కరాజు సతీష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు వివరాలు కొత్తవలస మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నక్కరాజు సతీష్ కొత్తవలస మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద గల కార్తికేయ సెలూన్ యజమాని రేగ వీఏజీ ప్రసాదును (మంగలి) అని కులం పేరుతో దూషించడమే కాకుండా అభ్యంతరకరమైన భాషలో తనను తన తల్లిని అనరాని మాటలు అన్నాడని, అంతు చూస్తానని బెదిరింపులకు దిగినట్లు స్థానిక కొత్తవలస పోలీస్ స్టేషన్‌లో సీఐ బాల సూర్యరావుకు బాధితుడు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను, అను పలు అభ్యంతరకరమైన పదాలను తొలగిస్తూ సమాజంలో అత్యున్నత స్థానం కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణులు అని పిలవాలని గజట్ నోటిఫికేషన్ గత ఏడాది విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే. కానీ కొత్తవలస జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నక్కరాజు సతీష్ మాత్రం నాయి బ్రాహ్మణులను అభ్యంతరకరమైన పదజాలంతో పలుమార్లు ఇప్పటికే అవమానించాడని బాధితుడు తెలిపారు. వెంటనే నక్కరాజు సతీష్‌పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని పిర్యాదులో కోరారు.

# మందరాడలో మహా సహస్ర చండీయాగం



**సంతకవిటి, మే 9 ప్రభాతవార్త :** మందరాడ గ్రామంలో సహస్ర చండీ మహా యజ్ఞ రాజహంస బిరు దాంకితులు అంపోలు ఉమా రుద్ర కోటేశ్వర శర్మ, స్వర్ణ మకర కుండల బిరుదాన్నికితులు రామ్ ప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు పులకండం శ్రీనివాస శర్మ పర్య వేక్షణలో గ్రామ ప్రజల సమక్షంలో 15 మంది రుత్విక్తులతో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, సత్యనారాయణస్వామి, దత్తాత్రేయ, నాగబంధం, నవగ్రహా, శిరిడి సాయి, సత్య సాయి, ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అంపోలు ఉమా రుద్ర కోటేశ్వర శర్మ, రాం ప్రసాద్ శర్మ, శ్రీనివాస శర్మలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, సత్యనారాయణ స్వామి, దత్తాత్రేయ, నాగబంధం, నవగ్రహ, శిరిడి సాయి, సత్యసాయి, ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయని ఈనెల 11వ తేదీ గురువారం వరకు ఈ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్తు, పంచగవ్య ప్రాసన, మండప ఆరాధనలు, అఖండ దీపారాధనతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే దేవతా విగ్రహాలతో కోలాటం నడుమ 1100 మంది మహిళలు కలశలతో గ్రామ ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ 1100 మంది మహిళలుచే కలశలతో ఊరేగింపు అనంతరం జలాధివాసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం మేళతాళాలు నడుమ యాగశాల ప్రవేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే బుధవారం క్షీరాదువాసం ధాన్యాధివాసం విశేష హోమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గురువారం మహా శాంతి హోమం, మహా పూర్ణాహుతి, పండిత సన్మానంతో కార్యక్రమం ముగించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ప్రారంభమైన ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య శర్మ, ప్రశాంత్ శర్మ, సుధీర్ శర్మ, లవ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, సూర్య ప్రసాద్ శర్మ, చంద్రశేఖర్ శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఐఓ



**పార్వతీపురం/సీతానగరం, మే9 (ప్రభాతవార్త) :** బోగితల్లి అమ్మవారు గ్రామ దేవత పండుగ సందర్భంగా వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్యశిబిరం, ప్రథమ చికిత్స స్టాల్స్‌ను మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించి పర్యవేక్షణ చేశారు. శిబిరంలో ఉంచిన మందులు, బిపి, షుగరు, జ్వరం మొదలగు పరీక్షలు, ఫస్ట్ ఎయిడ్ కిట్ పరిశీలించారు. ఒపి నిర్వహణ రికార్డులో నమోదు చేసిన రోగుల వివరాలు పరిశీలించారు. అనంతరం 104 వాహనంలో అత్యవసర సందర్భాల్లో ఉపయోగపడే పరికరాలు, మందులు పరిశీలించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవం సందర్భంగా జన సమూహం ఎక్కవగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు రీత్యా వైద్య శిబిరం, అదేవిధంగా బస్టాండు, జనం రద్దీగా ఉండే సెంటర్లలో ప్రథమ చికిత్స స్టాల్స్‌ను వైద్య సిబ్బంది ఏర్పాటు చేసారన్నారు. పిహెచ్‌సీ కూడా అందుబాటులో ఉండటం వల్ల ఏవైనా అత్యవసర కేసులు వస్తే విధి నిర్వహణలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి డిఐఓ సూచించారు. వైద్యాధికారి డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ నిహారిక, సిహెచ్‌ఓ ఈశ్వరమ్మ, సూపర్ వైజర్ సింహాచలం, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గా ప్రసాద్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# వాహన తనిఖీలు చేసిన పోలీసులు



**రాజాం, మే9 (ప్రభాత వార్త) :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ కె.రవికుమార్ ఆదేశాల మేరకు బొబ్బిలి జంక్షన్ వద్ద పలీసులు వాహనాలను తనిఖీ చేశారు. గతంలో పట్టుబడ్డ వాహనాల నుండి అపరాధ రుసుములను కట్టకుండా తిరిగే వాహనదారుల నుండి రుసుములను కట్టించుకున్నారు. ఈ తనిఖీల్లో దీనిలో భాగంగా ఎస్ఐ లీలావతి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రఘు ఇంజనీరింగ్ కళాశాలకు నేక్‌ప్లస్ గుర్తింపు

– చైర్మన్ రఘు కలిదిండి




**విజయనగరం టౌన్, మే 9 ప్రభాతవార్త :** రఘు ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో (నేక్ ప్లస్) గుర్తింపు లభించనట్లు విద్యా సంస్థలు చైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. ఈమేరకు జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో కళాశాలను సందర్శించిన నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ నిపుణుల బృందం రెండు రోజులపాటు కళాశాలలో మౌళిక వసతులు, మానవ వనరులు, ప్రయోగశాలలు వంటివి ప్రత్యక్షంగా పరిశీలించి అత్యుత్తమ ర్యాంకును అందించాయన్నారు. సంబంధిత అధికారుల నుంచి ఉత్తర్వులు కళాశాలకు చేరాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కళాశాల అటానమస్, ఎన్బీఏ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని, ప్రస్తుతం నాక్ ఏప్లస్ గుర్తింపుతో కళాశాల ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్నట్లు స్పష్టమైందన్నారు. నాక్ స్కేల్‌పై తమ కళాశాలకు 3.35 మార్కులను పొంది, ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించిందన్నారు. కళాశాలలో అభివృద్ధి చేసిన అడ్వాన్స్, లేబరేటరీ, ఎలక్ట్రోలాంజ్ ఇన్నోవేషన్ స్టూడియో, బి.ఎస్. ఎన్.ఎల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్, అడ్వాన్స్డ్ మానుఫాక్సరింగ్ పెసిలిటీ, అడ్వాన్స్డ కోడింగ్ ఫెసిలిటీ వంటివి నాక్ నిపుణుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించి ప్రశంసించడం జరిగిందన్నారు. నాక్ నిపుణులు కరికులం, టీచింగ్‌లెర్నింగ్, రీసెర్చ్ ఇన్నోవేషన్, మౌళిక సదు పాయాలు, లెర్నింగ్ రిసోర్సెస్, స్టూడెంట్ సపోర్ట్ ప్రామ్స్ గవర్నెన్స్ లీడర్లపై, ఇనిస్టిట్యూషన్ వేల్యూస్ బెస్ట్ పికీసిస్ అనే ఏడు అంశాలపై పరిశీలన జరిపి ఈ గుర్తింపును అందించిందన్నారు. కంప్యూటర్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలోని నాలుగు పరిశోధన కేంద్రాలు, జెఎన్‌టియు గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని వివరించారు. అత్యున్నత ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ, నూతన విద్యా విధానంలో సూచించిన విధంగా దేశానికి విలువైన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దే దిశగా రఘు విద్యా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. నిపుణులైన బోధన సిబ్బంది, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌళిక వసతులు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పనచేస్తూ పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విజయ్ కుమార్, డాక్టర్ పి.ఎస్.ఆర్ చౌదరి, ఆచార్య ఏ.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**సంతకవిటి, మే 9 ప్రభాతవార్త :** మండలంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన జగనన్నకి చెబుదామ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయాల ఆర్బికే కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎంపీడీవో రఘునాధచారి ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆ సచివాలయాల సిబ్బందితో నిర్వహించిన జగనన్న చెబుదాం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. సచివాలయ స్థాయిలో ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులతో కలిసి జగనన్నకి శబ్దం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తేవడం కాకుండా సీఎంఓ కార్యాలయంలో ఉన్న నెంబర్ కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేలా రాజకీయాలకు అతీతంగా సిబ్బంది అంత సహకరించాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి పొరపాటులు గాని వివక్షత గాని చూపుతున్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు సులోచనరాణి ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సంతోష్ కుమార్, ఏపీవో త్రినాధ రావు ఏపిఎం సీతారాం ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గంజాయి, నాటుసారా రవాణాను

# అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

అడిషనల్ ఎస్పీ అస్మా ఫర్హీన్



**శృంగవరపుకోట, మే 9 ప్రభాతవార్త :** గంజాయి, నాటుసారా అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అడిషనల్ ఎస్పీ అస్మా ఫర్హీన్ తెలిపారు. మంగళవారం ఎస్.కోట ఎస్ఈబి స్టేషన్ వద్ద ఎస్.కోట ,జామి మండలాలకు సంబంధించి గ్రామ సచివాలయాల మహిళా పోలీసులుతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎస్.కోట ఎస్ఈబి స్టేషన్ సందర్శించి రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం మహిళలా పోలీసులుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మారావు, ఎస్ఐ రమ్యశ్రీ, సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# గిరి సీమల్లో జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు



**కురుపాం, మే 9 ప్రభాతవార్త :** జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలను మారుమూల గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు వివరిస్తున్నారు. మంగళవారం మండలంలో విజ్జువాయి పంచాయతీ ఎగువ కొత్తగూడ గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుస్తకాలను అందజేశారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో కూడా డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకోవలసిన అవిశ్యకత ఎంతైనా ఉందని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణాజి, కురుపాం ఆర్డబ్ల్యూఎస్ డిఈ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కోలక లక్షణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మనబడి నాడు-నేడు పనులు చేపట్టాలి

– ఎంఇఓ ఎంవి ప్రసాద్‌రావు



**రేగిడి, మే9 (ప్రభాత వార్త) :** స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంఇఓ ఎంవి ప్రసాద్‌రావు మంగళవారం మనబడి నాడు-నేడు ఫేస్ 2 ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా నాడు-నేడు ఫేజ్ 2కు సంబంధించిన పాఠశాలలో 10 అంశాలపై పురోగతి ఏ పాఠశాలలో ఏ మేరకు ఉందో అడిగి తెలుసుకున్నారు. సెలవుల్లో కూడా మనబడి నాడు నేడు పాఠశాల పనులు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు మరొక ఉపాధ్యాయులు కలిసి మనబడి నాడు నేడు పనులను పర్యవేక్షించి వేగవంతం చేయాలన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలకు వురు లవ్ రీడింగ్ నిర్వహించామన్నారు. జగనన్న విద్యా కానుకకు సంబంధించి ఎప్పుడు సరఫరా చేసిన అందరూ ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని సూచించారు. కొత్త అడ్మిషన్స్ కోసం గ్రామాల్లో ఉపాధ్యాయులు సందర్శించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా వికాశం కోసమే వేసవి క్రీడా శిబిరాలు

– డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి







**విజయనగరం, మే9 (ప్రభాత వార్త) :** మానసిక శారీరక వికాశం కోసం క్రీడలు దోహదపడతాయని శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. వేసవి శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడాపరంగా కూడా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా ఆటలపైనా దృష్టి పెట్టాలన్నారు. క్రీడల ద్వారా విద్య, ఉద్యోగాలు కూడా సాధించవచ్చునని చెప్పారు. ఎంతో ప్రతిభ ఉన్న పిఇటిలు, కోచ్‌లు జిల్లాలో అందుబాటులో ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇతర రంగాలతో పాటు, జిల్లాను క్రీడాపరంగా కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని క్రీడాపరంగా రాణించాలని కోలగట్ల కోరారు. ఎపి సిఎం కప్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానసిక శారీరక ఎదుగుదలకు, ఉల్లాసానికి క్రీడలు ఒక మార్గమని సూచించారు. క్రీడారంగానికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యత నిస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే క్రీడా శిబిరాలను నిర్వహించడమే కాకుండా, స్పోర్ట్స్ కిట్లను కూడా అందించడం జరుగుతోందన్నారు. క్రీడాభివృద్ధికి, క్రీడా నైపుణ్యం ఉన్నారికి జిల్లా పరిషత్ నుంచి సంపూర్ణ సహాకారాన్ని అందిస్తామని చెప్పారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి, దానికి పదును పెట్టేందుకు కోచ్‌లు కృషి చేయాలని కోరారు. సైనిక దళాల ఎంపిక కోసం జిల్లా యువతకు శిక్షణ ఇచ్చేందుకు జెడ్‌పి నుంచి తమవంతు సహకారాన్ని అందిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడాపరంగా జిల్లాకు ఎంతో ఘన చరిత్ర ఉందని, ఇక్కడి క్రీడాకారులు దేశవిదేశాల్లో ఎంతో పేరుప్రఖ్యాతులు సాధించారని చెప్పారు. వారి వారసత్వాన్ని కొనసాగించి, జిల్లాకు ఎంతో పేరుప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సహాన్ని అందిస్తోందని, క్రీడా శిక్షణ ఇవ్వడమే కాకుండా, స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎంపి పేర్కొన్నారు. సెట్విజ్ సిఈఓ రాంగోపాల్ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణా కార్యక్రమాన్ని వివరించారు. కబడ్డీ, ఖోఖో, హేండ్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, తైక్వాండో, కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, ఫెన్సింగ్ తదితర క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, జిల్లా ప్రధాన శిక్షకులు రాజగోపాల్, బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోల మన్మధకుమార్, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు కె.వి.సూర్యనారాయణరాజు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి.వి.చారి ప్రసాద్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కాళ్ల సూరిబాబు, ఫెన్సింగ్ కోచ్ ఎం.సతీష్‌కుమార్, బాక్సింగ్ కోచ్ బి.ఈశ్వరరావు, పలువురు కోచ్‌లు, పిడిలు, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు. సిఎం కప్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.

# మంచినీటి పథకం నుంచి నిలిచిన నీటి సరఫరా

– ప్రత్యమ్నాయ ఏర్పాట్లు కోసం అధికారులు చర్యలు



**వంగర, మే9 (ప్రభాత వార్త) :** మంచినీటి పథకం నుండి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం విదితమే. దీంతో మంచినీటి సరఫరా నిమిత్తం సంబంధిత అధికారులు అత్యవసర పరిస్థితుల్లో చక, చకా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్‌డబ్లూఎస్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఆదేశాల మేరకు రూరల్ వాటర్ సప్లయి ఏఇ సూర్యనారాయణ మంచి నీటి బోర్లును నిర్మింప చేస్తున్నారు. ఈమేరకు మండలంలో మెట్ట మగ్గూరు, రుషింగి, కొప్పర వలస గ్రామాల్లో మంచినీటి బోర్లు తవ్వించారు. అంతేకాకుండా శివ్వాం గ్రామంలో మరో బోరు ఏర్పాటు చేయనున్నారు. గత మూడు రోజుల నుంచి కొత్త బోర్లను వేయిస్తున్నారు. మెట్టమగ్గూరు వద్దనున్న రెండు వంటి మంచి నీటి పథకాల నుండి వంగర, రేగిడి మండలాల్లో గల 24 గ్రామాలకు మంచి నీటి సరఫరా చేయవలసి ఉంది. గత నెల రోజులుగా ఈ మంచి నీటి పథకం నుండి మంచినీరు సరఫరా నిలిచిపోవడంతో ఆయా గ్రామాల్లో తాగు నీటి సరఫరా నిలిచి పోవడం వల్ల మండు వేసవిలో మండలంలో నీటి కోసం రాత్రింభవళ్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మెట్టమగ్గూరు వద్ద కొండపై 2015లో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకూ ఈపథకం నుంచి మంచి నీటి సరఫరా నిలిచిపోలేదు. ప్రస్తుతం మంచి నీటి సరఫరా నిలిచపోవడానికి కారణం మడ్డువలస ప్రాజెక్టులో నీటినంతటినీ బయటకు విడచి పెట్టడమే. దీంతో గ్రామాలకు నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. సంబంధిత అధికారులు మండలంలో గల సుమారుగా 20 గ్రామాలకు మంచినీటిని అంది వ్వలేకపొతున్నారని చెప్పక తప్పదు. ఈ పథరాలను నాడు నిర్మించినదే మడ్డువలస డ్యాంలో నున్నటువంటి నీటి నుంచే ఈ పథకానికి నీరు అందితే తప్ప, ఈ పథకం నుండి ఆయా గ్రామాలకు నీటిని సరఫరా చేయలేరన్నది తెలిసిందే. ప్రస్తుతం మడ్డువలస డ్యామును సంబంధిత అధికారులు డ్యాములు నీటిని బయటకు విడచి పెట్టటంతో లోపలనున్నటు వంటి నీరంతా బయటకు పోవడంతో లోపల అంతా మొత్తం ఎండిపోయింది. పూర్తిగా ప్రాజెక్టులో నీటినంతటినీ విడిచిపెట్టి ప్రాజెక్టులో ప్రధాన రెగ్యులేటర్‌లోని రోప్పు, సీళ్లు, తదితర వాటికి మరమ్మతులు చేపడతామని తెలియజేసి నెలలు గడుస్తున్నప్పటకీ పనులు మొదలూ కాలేదు. మంచినీటి పథకం నుండి ప్రజలకు మంచినీటికీ అంతరాయం తప్పలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్‌డబ్లూఎస్ అధికారులు గ్రామాల్లో మంచినీటి సరఫరాకు గ్రామాల్లో మంచినీటి బోర్లు తవ్వించి గ్రామాల్లో ఇంటింటి కుళాయిలకు, తదితర వాటికి నీరందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బోర్లు నుంచి మంచి నీటి పథకము పైపు లైనుకు నీటిని అందించేటట్లు చూసి నీటి సరఫరా చేస్తారు.

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు

# పెళ్ళి కానుక అందించిన రాజీపేట సర్పంచ్



**రాజాం, మే9 (ప్రభాత వార్త) :** గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన రఘు మండల గణపతి నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఏ ఆడపిల్లకు పెళ్లి జరిగినా పెళ్ళికానుక కింద రూ.5,000లు ఇస్తానని వాగ్దానం చేశారు. ఇప్పుడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికవడంతో గ్రామంలో ఏ ఆడపిల్లకు పెళ్లి జరిగిన పెళ్లికానుక రూపంలో నగదును ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు ఈ గ్రామంలో 14 మందికి పెళ్ళికాను అందజేశారని తెలిపారు. నిరుపేద ఆడపిల్లలకు ఆదుకునే నాధుడిగా, ఏ సర్పంచి చేయని మంచి పనిని అభినందిస్తూ ప్రజలు అతనికి జేజేలు కొడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణపతినాయుడు, మాజీ సర్పంచ్ రఘుమండ రామినాయుడు, ఎంపిటిసి సభ్యులు సామంతుల సత్యవతి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల వేతనాలు చెల్లించండి



**బాడంగి, మే9 (ప్రభాత వార్త) :** 104 ఉద్యోగుల బకాయి వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు కోరారు. ఈ మేరకు వాడాడ పిహెచ్‌సి వైద్యులు చక్రవర్తికి మంగళవారం వినతి పత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 104 సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రామకృష్ణ, పైలట్ సంతోష్ ఉన్నారు.

## ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు



గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజక వర్గం శాసన సభ్యుడు పి.గణబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన తెలుగుదేశం పార్టి శ్రేణులు, అభిమానులు గణబాబును పూలమాలలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్సి దువ్వారపు రామారావు, టీడీపి జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గల్లా చిన్న, పి.వి.నరసింహారావు, ఎస్.రాజశేఖర్, రాపర్తి కన్నా, బి.రమణ, డి.వి.రమేష్, 89 వార్డు టిడిపి అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్ తదితరులు గణబాబును అభినందించారు.

## ఎన్ఎస్టిఎల్‌లో ఓపెన్ హౌస్



గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త

స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్టిఎల్)లో జాతీయ సాంకేతిక దినోత్సవం 2023లో భాగంగా ఉత్పత్తుల ప్రదర్శన చేపట్టారు. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సందర్శించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీలో సమీకృత విధానం అన్న అంశం మీద ఎగ్జిబిట్ పోటీలను నిర్వహిస్తారు. విజేతలకు జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 11న బహుమతులందజేస్తారు. హెవీ వెయిట్ టార్పెడోలు, నీటి అడుగున వినియోగించే మైన్స్, డికాయ్‌లు తదితర ఉత్పత్తులను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు.

## మూడవ జోన్ దుకాణాలకు బహిరంగ వేలం

గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త

మహావిశాఖ 3వ జోన్(ఆశీల్‌మెట్ట) పరిదిలోని దుకాణాలు, కళ్యాణమండపాల నిర్వహణకు ఈ నెల 17వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు జోనల్ కమిషనర్ జె.విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 11 గంటలకు జోనల్ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు వివరాల కొరకు రెండు రోజులలోగా జోన్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## సుందరీకరణపై దృష్టి సారించాలి

### జివిఎంసి కమిషనర్



గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ పర్యటనను దృష్టిలో వుంచుకుని ఆయన సందర్శించే ప్రాంతాలలో సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 11న విశాఖలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అనధికార బ్యానర్లను, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించాలని, రహదారి మధ్యలో వున్న సెంటర్ మీడియన్‌లలోని పిచ్చిమొక్కలను తొలగించి కొత్త మొక్కలను నాటాలని సూచించారు. వ్యర్థాలను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. పిఎం పాలెం, ఆరిలోవ, బీచ్ రోడ్డు, జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టు ప్రాంతాలను సందర్శించిన ఆయనతో పాటు అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.న్యాసిరావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి టిఎంటి, హిమ ఆధ్వర్యంలో కెజిహెచ్‌కు బిపి ఆపరేటర్ల బహుకరణ



జగదాంబ, మే 9, ప్రభాతవార్త

సింహాద్రి టిఎంటి, హిమ హ్యుమానిటేరియన్ సంస్థలు సంయుక్తంగా మంగళవారం ఉదయం బిపి ఆపరేటర్లను కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్, ఎఆర్ఎంఒ డా.అరుణదేవిలకు అందజేశారు. ముఖ్యఅతిథి డాక్టర్ పి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి హిమ హ్యుమానిటేరియన్, సింహాద్రి టిఎంటి సంస్థలు కెజిహెచ్‌కు చేస్తున్న సేవలను అభినందించి భవిష్యత్‌లో మరిన్నిసేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిన మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పైలా సన్నిబాబు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. హిమ చైర్మన్ బిఎన్ మూర్తి చేతుల మీదుగా, సింహాద్రి టిఎంటి డైరెక్టర్ వివి కృష్ణారావు సమక్షంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్‌కి బిపి ఆపరేటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఎంఒ డా.అరుణదేవి, డా.జగదీష్, శ్రేష్ట ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ జిఎం మీసాల రామకృష్ణ, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ సులోచన, నర్సింగ్ సూపర్నింట్ విజయలక్ష్మి, పల్లా ఆనంద్ (జివిఎంసి) మాజీ సీనియర్ లాబ్ ఇన్‌చార్జ్ కె.వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. హిమ హ్యుమానిటేరియన్ వ్యవస్థాపకుడు టివిడి దాస్ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదుగురు ఉపాధ్యాయులు సస్పెండ్

### జిల్లా విద్యాధికారి సలీంభాషా

రాజవొమ్మంగి, మే 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలను జారీ చేసినట్టు డిఈఒ తెలిపారు. విద్యార్థినులు పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నట్టు కమిషనర్‌కు వెళ్లిన ఫిర్యాదుపై విచారణ నివేదిక ఆధారంగా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని డిఇఒ ఫోన్‌లో ప్రభాతవార్తకు తెలిపారు.

## యోగ సిద్ధాంజనేయస్వామికి సింధూర అర్చన



జగదాంబ, మే 9, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసి ఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామికి ఆలయ అర్చకులుశ్రీకార్ ఆచార్యులు సంప్రదాయబద్దంగా సింధూర అర్చన చేసారు. ఆలయ సన్నిధిలో భక్తులచే సుందరకాండ పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆలయకమిటి సభ్యులు అధికసంఖ్యలో భకుతుల పాల్గొన్నారు. విచే ్చసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. హనుమాన్ జయంతి ఉత్సవంలో భక్తులంతా పాల్గొని ఆంజనేయస్వామి వారి అనుగ్రహాన్ని పొందామని ఆలయ అర్చకులు కోరారు.

## అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా కోరాడ నియామకం

5వ పేజీ తరువాయి

అనకాపల్లి (వార్త స్టాఫ్ రిపోర్టర్) సీనియర్ జర్నలిస్ట్ కోరాడ చంద్రరావును నియమించారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ జిల్లా అక్రిడేషన్ కమిటీలో చోటు కల్పించిన జిల్లా మంత్రులకు, జిల్లా కలెక్టర్‌కు, సమాచార శాఖ అధికారులకు, డిపిఆర్ఒ సాయిబాబాలతో పాటు జిల్లా యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు పాత్రికేయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల అక్రిడేషన్ విషయమై ఉమ్మడి జిల్లాలుగా ఉన్న సమయంలో గత నాలుగు పర్యాయులుగా సభ్యులుగా కొనసాగారు. దాని పరిగణలోని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీలో చేటు దక్కింది.

## జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తున్న 'జగనన్నకు చెబుదాం' పై 'గంటా శ్రీనివాసరావు' ట్విట్టర్ ద్వారా కామెంట్స్

5వ పేజీ తరువాయి

చిన్నాభిన్నమైపోయారు. మన రాష్ట్రంలో ఇప్పుడు సమస్యలు లేనివారు ఎవరు? తమ పొలాలు రాజధానికిఇచ్చి దగా పడ్డ అమరావతిరైతుల సమస్యలుపరిష్కరిస్తారా? జీతం ఎప్పుడు పడుతుందో అని ఎదురుచూపులు చూస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారా? కరువులతో అల్లాడుతూ ప్రభుత్వ సహాయంకోసం ఎదురుచూస్తున్న పేదరైతుల సమస్యలు పరిష్కరిస్తారా?పెన్షన్ ఎప్పుడు పడుతుందో అని ఎదరుచూస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారా?విశాఖ స్టీల్‌ప్లాంట్‌ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నస్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సమస్యలుపరిష్కరిస్తారా? మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎం రద్దుచేస్తారని, మీకు ఓటు వేసి ..మోసపోయిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారా? గడిచిన 4 సంవత్సరాల నుంచి జీతాలు సరిగ్గా పడక, జీతాలుపెంచక ఇబ్బందులుపడుతున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలుపరిష్కరిస్తారా? అధికారంలోకివచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేదం అని చెప్పిన మీరు, ఇప్పుడు దాన్నే ఆదాయవనరుగా మార్చి, మీరు తెచ్చిన కొత్త నాసిరకం బ్రాండ్లు తాగి బజారున పడ్డ వారి కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తారా? మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పోగొట్టుకున్న అవ్వ, తాతల సమస్యలు పరిష్కరిస్తారా;? బమీరు అధికారంలోకి వచ్చి నాటి నుంచి ఇక డిఎస్సి నోటిఫికేషన్ కానీ,..ఒక ఎపిపిఎస్సి నోటిఫికేషన్ లేక ఆశతో ఎదురుచూస్తున్న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారా..? ఇసుకను వ్యాపారంగా మార్చేశారు. ఇసుక భారంతో సరైన ఉపాధి దొరకక సుమారుగా 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు వారి సమస్యలు పరిష్కరిస్తారా..? ఏ మాత్రం ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా శ్రమనే పెట్టుబడిగా నమ్ముకున్న చేనేత కార్మికులు దుర్భర జీవితాలను వెలుగులు నింపుతారా? కష్టాల ఊబిలో కూరుకుపోతున్నా , ప్రభుత్వ ప్రోత్సాహం లేక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులు సమస యలుపరిష్కరిస్తారా? మీరు ఇస్తున్నది గోరంత మా నుండి ఫైన్స్ రూపంలో, పెట్రోల్ డీజిల్ రూపంలో మీరు పీకుతుంది కొండంతా..అని వాపోతున్నా ఆటోరిక్షా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారా ? 20 మంది ఎంపిలు ఇస్తే కేంద్రం మెడలు వంచి,..సె ్పషల్‌స్టేటస్ సాధిస్తాం అని చెప్పిన మీరు, ఇప్పుడు మీరు ఢిల్లీలో చేస్తున్న దేంటి అని అడిగితే ఏమి సమాధానం చెబుతారు? పార్లమెంట్‌లో వైజాగ్‌రైల్వేజోన్‌కోసం పోరాడతాం, రైల్వే జోన్ సాధిస్తామన్న మీరు, ఇప్పుడు మౌనం ఎందుకు దాల్చారు? జోన్‌కోసం మీ పోరాటం ఎక్కడ అని అడిగితే ఏమి సమాధానంచెబుతారని గంటా ప్రశ్నించారు. మీ ప్రభుత్వ పాలనపై వేలెత్తి చూపిన వారిపై దాడులు, అక్రమ అరెస్టులు, ఆస్తులు ధ్వంసం ద్వారా ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కరిస్తారా? ఇలా చెప్పుకుంటూ పోతే మన రాష్ట్రంలో గడిచిన నాలుగు సంవత్సరాలలో ప్రతి ఒక్కరి జీవితం సమస్యల వలయంగానే మారింది.మీరు ఇలాంటి టోల్‌ఫ్రీ నంబర్లు వందలకొద్ది పెట్టినా... ప్రజా సమస్యల ఫోన్‌కాల్స్‌తో మీ టెలిఫోన్‌జంక్షన్ జామ్ కావాల్సిందే కానీ ప్రజా సమస్యల పరిష్కారం కావు అనే సత్యాన్ని గ్రహించండి సిఎం జగన్‌గారూ.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ముందున్నారు : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, మే 9, ప్రభాతవార్త

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారించి ప్రజలకు అసలైన న్యాయం చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందున్నారని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో గాజువాక హౌస్ కమిటీకి దొంగ జీవోలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెట్టారని కానీ తమ ప్రభుత్వంలో గాజువాక హౌస్ కమిటీకి శాశ్వత పరిష్కారం తీసుకొచ్చామని జీవో నెం 71 ద్వారా హక్కుల ఆపాదించుటకు, రిజిస్ట్రేషన్లకు, ఇంటి లోన్లకు ఉపయోగపడుతుందన్నారు. అలగే ఎంతో కాలంగా ఉన్న ఏపీఐఐసీ భూనిర్వాశితులు తుంగ్లాం, ఫకీర్ తకియా, వడ్లపూడి గ్రామాల రైతులకు నివాస స్థలాలు త్వరలోనే మంజూరు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, అలాగే స్టీల్‌ప్లాంట్ నిర్వాశిత గ్రామం కర్ణవానిపాలెం రైతులకు, ఫార్మాసిటీ భూనిర్వాశితులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయిని త ్వరలోనే లబ్దిదారులందరికి మూడు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, రాజాన రామారావు, నాయకులు మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, యువశ్రీ, ఇల్లపు ప్రసాద్, గంగులూరి రోజారాణి, బొడ్డ గోవింద్, మంత్రి శంకర్‌నారాయణ, కోమటి శ్రీనివాసరావు, సిరట్ల శ్రీనివాస్, బోగాది సన్యాసిరావు, ఒమ్మి ఈశ్వరి, రామలక్ష్మి, జుత్తుల లక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్‌కు ముందు నడుస్తున్న రైళ్లు అన్నింటినీ పట్టాలు ఎక్కించండి

5వ పేజీ తరువాయి

విద్యార్థులు ఉండడంపై విచారణను వ్యక్తం చేశారు. జూన్- జూలైలో పాఠశాలలు, కళాశాలలో కొత్త అకడమిక్ సంవత్సరం ప్రారంభమైనప్పుడు, విద్యార్థుల మనోధైర్యాన్ని పెంపొందించడానికి వారిని ఒత్తిడి లేకుండా చేయడానికి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. హ్యాపీనెస్ అండ్ వెల్‌నెస్ వర్క్‌షాపులు, మోటివేషినల్ సెషన్‌లు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపులు, యోగా క్లాసులు మొదలైనవి నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**మణిపూర్ నుంచి మన రాష్ట్రానికి అంతా క్షేమంగా...**

అల్లర్లు చెలరేగడంలో కర్ఫ్యూ విధించిన మణిపూర్‌లో చిక్కుకు పోయిన మన విద్యార్థులు 163 మందిని ప్రత్యేక విమానాలు, బస్సుల్లో సురక్షితంగా స్వస్థలాలకు తరలించేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించిందని తెలిపారు.

## వైసిపిలో ఒక్కటైన గ్రూపులు

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్, మే 9 ప్రభాతవార్త

రెండేళ్ళక్రితం పాయకరావుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో అసమ్మతివర్గం శివతాండవం చేసింది. అసమ్మతి వర్గంతో పాయకరావుపేటలో ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు 2024 ఎన్నికల్లో సీటు గల్లంతేనన్న ఊహాగానాలు పెద్దఎత్తున వ్యక్తం అయ్యాయి. దీనికితోడు గొల్లబాబూరావుకు వయోభారంతో పాటు అసమ్మతివర్గం పెద్దఎత్తున చెలరేగిపోవడంతో ఈసారి ఎమ్మెల్యే గొల్లకు సీటువచ్చే అవకాశాలు ఏమాత్రం లేదని నియోజకవర్గం అంతా ప్రచారం జరిగింది. ఒక్కసారిగా అసమ్మతివర్గం సెగలు సైలెంట్ అయిపోయాయి. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పంచనచేరి గొల్లకే జైకొడుతున్నారు. రెండేళ్ళక్రితం 4 మండలాల్లో అసమ్మతివర్గం ఎమ్మెల్యే గొల్లపై ఫైర్ అయ్యింది. ముందుగా చిక్కాల రామారావు వర్గం ఎమ్మెల్యే పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. చిక్కాల రామారావు వర్గం అధిష్టానం ఆదేశాలతో ఎమ్మెల్యేతో చేతులుకలిపి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేను కించపరచేవిధంగా మాట్లాడిన బొలిశెట్టిగోవిందుపై ఎమ్మెల్యే వర్గీయులు పెద్దఎత్తున ఉద్యమాలు కూడా చేపట్టారు. కాలక్రమేణా బొలిశెట్టిగోవిందు పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు మద్దత్తుగా నిలుస్తున్నారు. అదేవిధంగా నక్కపల్లిలో కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసంరామకృష్ణ ఎమ్మెల్యే పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వైస్సార్ కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ కార్యక్రమాలు చేపట్టారు. బాబూజగజ్జీవన్‌రావు జయంతిరోజున ఎమ్మెల్యేకు రామకృష్ణకు మధ్యరగిలిన గొడవల వల్ల వీరిద్దరి కలయిక అసాధ్యం అని అందరూ భావించారు. ఎవరూ ఊహించని విధంగా రామకృష్ణ అధిష్టానం ఆదేశాలతో గొల్లబాబూరావుతో సఖ్యతగా ఉంటూ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కోటవురట్ల మండలంలో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ఎమ్మెల్యే గొల్లబాబూరావును విభేదిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేఫథ్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మండలంలో మంచిపేరు ఉన్న దత్తుడిని ప్రోత్సహిస్తున్న విషయం కూడా అందరికీ విదితమే. మాజీఎ మ్మెల్సీ సూర్యనారాయణరాజు కూడా ఎమ్మెల్యే గొల్లపై అసంతృప్తి ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో గొల్లకు మద్దత్తుగా ఉండేవిధంగా ఉన్నట్లు తెలిసింది. రెండేళ్ళక్రితం జిల్లాలోకక్ష పెద్దఎత్తున అసమ్మతి ఉన్న నియోజకవర్గం ఏదైనా ఉందా అంటే అది పాయకరావుపేట నియోజకవర్గమే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గొల్లకు సీటురాదని అంతా భావించారు. ఎవరూ ఊహించని విధంగా అసమ్మతివర్గం అంతా ఏకమై ఎమ్మెల్యే గొల్లకు మద్దత్తు తెలుపుతుంది. ఎమ్మెల్యే గొల్లకూడా నియోజకవర్గంలో పెద్ద వ్యతిరేకత లేదు. నియోజకవర్గంలో తనకంటూ ముద్రవేసుకునే ఒక్క పథకం కూడా ఎమ్మెల్యే గొల్లబాబూరావు వల్ల నియోజకవర్గానికి రాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యే గొల్లవల్ల ఏఒక్కరికీ హాని జరగలేదని చాలామంది నోట వినిపిస్తున్న మాట. చాలా నియోజకవర్గాల్లో అధికారంలో వచ్చిన తర్వాత ఎమ్మెల్యేల కక్ష సాధింపులు ఎక్కువగా ఉంటాయని కానీ ఈ నియోజకవర్గం వచ్చేసరికి ఎమ్మెల్యే గొల్ల ప్రత్యర్థి పార్టీలపై సైతం కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని కొంతమంది అంటున్న మాట. నెమ్మదితో ఎప్పుడూ నవ్వుతో సౌమ్యంగా ఉండే గొల్లబాబూరావుకు ఇవన్నీ కలిసొచ్చే అంశాలుగా అంతా చర్చించుకుంటున్నారు. మేలుచేయకపోయినా పర్వాలేదు. కీడుచేయకపోతే చాలని అనుకునేవాళ్ళు నియోజకవర్గంలో లేకపోలేదు. వాళ్ళంతా ఎమ్మెల్యే గొల్లబాబూరావుపై సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. గొల్ల బాబూరావు గెలుపు ఓటమిలపై అధిష్టానం ఒక ప్రత్యేకసర్వే నిర్వహించి అప్పుడు టికెట్ ఇచ్చే విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశాలు లేకపోలేదు. వయోభారం వల్ల ఈ అధిష్టానం గొల్ల బాబూరావుకు టికెట్ ఇచ్చేవిషయంలో పునరాలోచించాలి తప్ప మరి ఏవిషయంలోనూ ఆయనపై ఆలోచించే విషయం వైసిపి అధిష్టానం చేయదని అందరూ భావిస్తున్నారు. టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి 4నెలల క్రితం జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో 2024లో ఎమ్మెల్యేగా పోటీచేసే గొల్లబాబూరావుకే అంతా మద్దత్తు తెలపాలని పిలుపుఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో వైసిపి కూడా గొల్ల బాబూరావుకు టికెట్ ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. టిడిపిలో అసంతృప్తివాదులు జనసేనపార్టీలో కొంతమంది నాయకులు మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే వీరంతా వైసిపికి అంతర్గతంగా సపోర్టుచేసే అవకాశాలు ఉన్నాయి. వీరందరితో గొల్లబాబూరావు టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా జిల్లాలో ఒక లక్కీ ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారు అంటే గొల్లబాబూరావు పేరు ప్రస్తావనకు వస్తుంది. ఎందుకంటే ఆయనకు ఉన్న అసంతృప్తి జిల్లాలో ఏఎమ్మెల్యేకు లేదు. కానీ ఈరోజు ఎలాంటి అసంతృప్తి లేని ఎమ్మెల్యేగా అధిష్టానం దృష్టిలో మంచిస్థానం సంపాదించుకున్నారు. గెలుపు రేసులో గొల్లకు అవకాశాలు ఉన్నాయా లేదా అనేవిషయంపై అధిష్టానం సర్వేచేయించుకుని అప్పుడే టికెట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు భోగట్టా.

## నాయీ బ్రాహ్మణులకు చేయూతనందిస్తాం : ఆడారి ఆనంద్



గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతుగా సహకారమందిస్తానని ఎంఎస్ ఎంఈడిసి ఛైర్మెన్ ఆడారి ఆనంద్‌కుమార్ హామి ఇచ్చారు. స్థానిక కుమారి కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా పార్టి పర్యవేక్షకులు ఎస్ఏ రహ్మాన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, వైఎస్ఆర్.టియుసి జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాధ్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆల్ఫాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, మే 9, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల బిఎన్ఆర్ నగర్‌లో కొలువైయున్న శ్రీ కనకదుర్గా అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అమ్మవారిని దర్శించుకొని పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతకు ప్రతి ఏడాది ఘనంగా పండుగ నిర్వహిస్తున్న బి.ఎస్.ఆర్ నగర్ గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషం కలిగిందని, అమ్మవారి ఆశీస్సులు తమ వార్డు ప్రజలందరికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్, 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు, మగడ రాజారావు, గాడి సత్యం, కొండమ్మ, బుజ్జమ్మ, దేవాలయ మరియు సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గా అమ్మవారి జాతర



ఆరిలోవ, మే 9, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు బిఎన్ఆర్ నగర్ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కనకదుర్గా అమ్మవారి జాతర మహోత్సవం మంగళ వారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిధిగా వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అమ్మవారి పూజాకార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల అప్పలరాజు, ఎపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, వైదా నారాయణరావు తులసీరామ్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మైలాన్ ఫార్మా కార్మికుడి మృతి

### - కుటుంబానికి నష్టపరిహారం

పరవాడ, మే 9, ప్రభాతవార్త

ఫార్మా మైలాన్ యూనిట్9లో పనిచేస్తున్న కార్మికుడు తీవ్ర అస్వస్థతకు గురిఅయ్యి మృతి చెందడంతో అతని భార్యకు నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యంను ఒప్పించినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి గణిశెట్టి సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఈ విషయమై అయన మాట్లాడుతు మునగపాక మండలం నారాయణపాలెంకు చెందిన యం శ్రీను(42) తీవ్ర అస్వస్థతతకు గురికావడంతో వెంటనే విశాఖలో ఒక ప్రవేట్ ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడని తెలిపారు.దింతో తాము పరిశ్రమ యాజమాన్యం మృతుని కుటుంభానికి నష్టపరిహారం అందించాలని కోరగా పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి అరవింద్ తో తాను నారాయణపాలెం ఎంపిటిసి నాగేశ్వరరావులు చర్చలు జరిపి మృతుని భార్యకు 5.50 లక్షలు నష్టపరిహారం చెల్లించడానికి, 4లక్షలు గ్యాడ్యూటి చెల్లింపు,పరిశ్రమలో శ్రీను భార్యకు ఉపాది కల్పించడానికి యాజమాన్యం ముందుకు వచ్చిందని తెలిపారు.

## సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఆశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు ఆరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అహారపదార్థాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

**కల్తీవలన జరిగే నష్టం:**

కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్థికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్థాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్థాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

**కొంపముంచుతున్న కల్తీ అహారం:**

నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్థాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్దులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకుంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్థాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

**కల్తీ జరిగేది ఇలా:**

సాధారణంగా అహారపదార్థాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్థాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులుఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్థాన్ని పరిశీలిద్దాం. కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంమాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గ చూపుతున్నారు.

## నరసాపురంలో రైతులకు పట్టాలు పంపిణీ చేసిన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస రావు



పద్మనాభం, మే 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం తునివలస పంచాయితీ నర్సాపురం గ్రామంలో మంగళవారం భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు చిన్నారుల సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ల్యాండ్ పూలింగ్‌కి రైతులు స్వచ్ఛందంగా తమ భూములు ఇవ్వడం జరిగిందని వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మరోచోట భూమి ఇస్తామన్న హామీ ప్రకారం ఎల్‌పిసిలు రైతులకు అందజేస్తున్నామని రైతులు తమ భూమిని అయితే పండించుకుంటున్నారు గాని ఆ భూమికి తాము హక్కుదారులమా కాదా అనే విషయం వారికి తెలియదని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ల్యాండ్ పూలింగ్ అనే వినూత్న కార్యక్రమం శ్రీకారం చుట్టారని దానిలో భాగంగా నరసాపురం పంచాయితీలో కూడా ల్యాండ్ పూలింగ్ చేసి 98 మంది హక్కుదారులకు పట్టాలు అందించడం చాలా సంతోషించ దగ్గ విషయం అని నేటితో వీరు సంపూర్ణ హక్కు దారులు అయ్యారన్నారు. భూములు ఇచ్చిన పేద రైతులకు వారికి కూడా భూమిని కేటాయించడం జరిగిందని వారికి కేటాయించిన స్థలంలో ఇళ్ళు నిర్మాణంతో పాటు విద్యుత్ సరఫరా డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్లు త్రాగునీటి సౌకర్యం అన్ని మౌళిక సదుపాయాలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ విషయంలో అధికారులు ఎలాంటి అలసత్వం చూపకూడదని దయచేసి ఎవరూ భూములు అమ్ముకోవద్దని ఈ నాలుగు ఏళ్ళలో ఈ పంచాయితీకి 560 కుటుంబాలకు సంక్షేమం క్రింద 4 కోట్ల 50 లక్షలు అభివృద్ధి క్రింద 7 కోట్ల 30 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని వైసిపి ప్రభుత్వం మాటలతో కాక చేతలతో చేసి చూపే ప్రభుత్వం అని ప్రజలకు మంచి చేయడానికి కావాల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది కేవలం జగన్ కు మాత్రమే ఉందని ఇది పేదల బుడుగు బలహీన వర్గాల పార్టీ జగనన్న పాలనలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా పాలన అందిస్తుంది కనుక పంచాయితీ ఇంకా ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని నాయకులు కూడా పాలనపై మరింత దృష్టి సారించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు పద్మనాభం జడ్పిటిసి ఎస్.గిరిబాబు పద్మనాభ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ నరసాపురం గ్రామ సర్పంచ్ సుంకర బంగారు అప్పుడు ప్రభుత్వ అధికారులు మండలం ముఖ్య నాయకులు సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు రైతులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాడుగుల మాజీ సర్పంచ్ వివి రమణ మృతి



మాడుగుల, మే 9, ప్రభాతవార్త

మాడుగుల మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీపీ బి.రామధర్మజ తండ్రి వేమవరపు వెంకటరమణ (ఎస్పి ఎల్.రమణ) మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగృహం లోనే తుది శ్వాస విడిచారు. మాడుగుల సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల దేవి ఆడిటోరియం నిర్మాణంలోనూ పంచాయితీ కార్యాలయం ఆవరణలో గల పంచాయితీ ఆడిటోరియం నిర్మాణంలోనూ ఆయన విశేష కృషి చేశారు. అప్పటి మంత్రి గుడివాడ గురునాధరావు, ద్రోణంరాజు సత్యనారాయణ వంటి వారితో అత్యంత సాన్నిహిత్య సంబంధాలు గల వ్యక్తిగా, ముఖ్యంగా ఉత్తరాంధ్ర టైగర్‌గా పిలవబడే స్వర్గీయ ద్రోణ రాజు సత్యనారాయణ అనుంగ శిష్యుడుగా ఈయనకు మంచి పేరుంది. అనుకుంటే ఎంత కష్టమైన పని అయినా చేయగల సత్తా వున్న వ్యక్తిగా స్థానికులు కొనియాడతారు. సర్పంచ్‌గా కాకుండా మాడుగుల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఆయన వ్యవహరించారు, నిబద్ధతగల కాంగ్రెస్ కార్యకర్తగా నాయకునిగా తుది వరకు పార్టీ కోసం శ్రమించిన వ్యక్తి ఎస్‌పిఎల్ రమణగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు. అలాంటి వ్యక్తి మృతిచెందడం మాడుగులకు తీరని లోటుగా పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఎస్పీ ఎల్.రమణ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ఆయన కుమారుడైన ఎంపీపీ రామధర్మ జాను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ప్రజల ఫిర్యాదులను పరిష్కరించమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యం

### వైసీపీ మహిళా నాయకురాలు గోడి అరుణ



పీఎం పాలెం, మే 9, ప్రభాతవార్త

ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించి వారి ముఖంలో ఆనందం చూడటమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యం అని వైసిపి మహిళా నాయకురాలు గోడి అరుణ అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికే ఫిర్యాదు చేసి ప్రజలు తమ సమస్యను పరిష్కరించుకునేలా చేసే ప్రతిష్టాత్మక కార్యక్రమం అని పేర్కొన్నారు. ఫిర్యాదు దారులు 1902 ఫోన్ చేస్తే నేరుగా సీఎం కార్యాలయానికే కనెక్ట్ అవుతుందని వివరించారు. సీఎం జగనన్న ఈ నాలుగు సంవత్సరాలలో ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. మహిళలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారన్నారు. నవరత్నాలు కార్యక్రమాలతో పాటు మహిళలకు పనికొచ్చే కార్యక్రమాలు ఇందులో ఉన్నాయిని పేర్కొన్నారు. అమ్మఒడి, చేయూత పథకాలతో పాటు ప్రతి ఒక్క మహిళ ధైర్యంగా సాహసంగా బ్రతకడానికి బ్రతుకుతెరువు చిరు వ్యాపారాలకి ప్రతి ఒక్క మహిళా కూడా ధైర్యంగా బ్రతకాలి అన్న ఆలోచనలు మీరు ఇచ్చే ధైర్యాన్ని మనస్ఫూర్తిగా మహిళలందరినీ గౌరవిస్తూ మీ అడుగుజాడల్లో ప్రతి స్టూడెంట్‌కి మహిళల్లో కాలేజీలో కెళ్ళి ఆడపిల్లల కోసం దిశ యాప్‌ని కూడా పెట్టి ఎన్నో కార్యక్రమాలు చెప్పుకుంటూ పోతే కొన్ని ఇన్నివేల కార్యక్రమాలు ఈ నాలుగు సంవత్సరాలలో చేశారన్నారు. ఇప్పుడు ఏ కష్టం వచ్చినా జగనన్నకి చెప్పుకుందాం అనే కార్యక్రమం ద్వారా ధైర్యంగా చెప్పేందుకే పెట్టడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు జగనన్నే స్వయంగా వినే రోజులు వచ్చాయని ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.

## మణిపూర్ అల్లర్లలో చిక్కుకున్న ఎన్ఐటి విద్యార్థి సంతోషి



నర్సీపట్నం, మే 9, ప్రభాతవార్త

మణిపూర్‌లోని ఇంఫాల్ లోయ పైకి ప్రశాంతంగా కనిపిస్తున్నా.. ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పర్వత ప్రాంత జిల్లాల్లో అడపా దడపా మిలిటెంట్ గ్రూపులకు, భద్రతా దళాలకు కాల్పులు కొనసాగుతున్నాయి. అయితే ఈ హింసాత్మక పరిస్థితులకు అంకురార్పరణ మాత్రం కొన్ని నెలల నుంచి కొనసాగింది. మైతీ తెగలోకి చేరిన సంఘ్ పరివార్ శక్తులు ప్రస్తుత అల్లర్లకు ఆజ్యం పోసినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వ వైఫల్యం, అధికార బీజేపీ విభజన వాదం, ఓట్ల రాజకీయాలు.. అన్నీ కలిసి ప్రశాంతమైన ఈశాన్య రాష్ట్రంలో విద్వేషాగ్ని రగిలించాయి. ఈ క్రమంలో అక్కడ చదువుతున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థులంతా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్శిటీల్లో చదువుతున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంనికి చెందిన జనపాల సంతోషి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బిటెక్ చదువుతుంది. మణిపూర్‌లో క్యాంపస్ పక్కనే బాంబుల దాడి జరగడంతో పాటూ అల్లర్లు చెలరేగడంతో భయాందోళనకు గురయ్యానని, సౌకర్యాలన్నీ ఆగిపోవడంతో తిరిగి మన రాష్ట్రానికి రావడానికి చాల ఇబ్బందులు ఎదుర్కొన్నాని, ప్రస్తుతం మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లతో విద్యార్థులు అక్కడ చిక్కుకుపోయారని తెలిపారు. మణిపూర్‌లో అల్లర్లు కారణంగా చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు జగన్ ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేయలని దాదాపు 200 మందికి పైగా ఏపీ విద్యార్థులు మణిపూర్‌లో చదువుతున్నట్టు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోని వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.

## అమ్మవారి ఆలయం వద్ద రంగులతో ప్రత్యేక ముగ్గులు



పాడేరు, మే 9, ప్రభాతవార్త

ఈ నెల 12న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పుట్టిన రోజు అలాగే 14,15, 16 తేదీల్లో జాతర సందర్భంగా పాడేరు ఆలయాన్ని రంగులతో ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారి ఆలయం గేటు వద్ద ప్రత్యేక ఆకర్షణీయంగా రంగులతో ముగ్గులను వేస్తున్నారు. ఈ పనులను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో జరుగుతుండగా అలయకమిటీ సభ్యులు పాల్గొంటున్నారు.



జగనన్నకు చెబుదాం లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మీ, ఎస్పీ తుహిన్ సిన్హా, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు తదితరులు. (పాడేరు, ప్రభాతవార్త)

## అందరి సహకారంతో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు విజయవంతం



అరకులోయ, మే 9, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో ఇటీవల ఘనంగా ముగిసిన శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో విజయవంతం అయ్యాయని, ఆలయ ఉత్సవ కమిటీల చైర్మన్‌లు సమర్ధి రఘునాథ్, శీలం అప్పలరాం, ప్రధాన కార్యదర్శి జన్ని అర్జున్, కోశాధికారి కొర్రారామారావు, వెలగా సుబ్రహ్మణ్యం గుప్తా, చందు పాడి తెలిపారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ అరకులోయలో స్థానిక శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టలి దాసుబాబు ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ప్రజల సహాయ సహకారాలతో జయప్రదమైనట్లు చెప్పారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలతోపాటు, మైదాన ప్రాంతం నుండి వచ్చిన భక్తులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఏడాది స్వామివారి కళ్యాణ మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, వచ్చే సంవత్సరం నుండి స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఐదు రోజులపాటు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. అనంతరం ఆలయ అర్చకులు బాలగణేష్, భాను గణేష్ మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, స్వామివారికి విరాళాలు సమర్పించిన దాతలకు స్వామివారి లడ్డు, తలంబ్రాలు, ముత్యం, కుంకుమలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాపుగంటి హరి బాబు, పైడి రాజు, పాంగి మోహనరావు, అర్జున్, లక్ష్మణ్, అప్పన్న, కామేష్, గెమ్మెలి బాబురావు, కోరుకొండ కన్నాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలపై

## 12న ముత్తంశెట్టిని కలవనున్న ఐక్య కార్మిక సంఘాల నాయకులు



భీమునిపట్నం, మే 9, ప్రభాతవార్త

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచనల మేరకే, ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు 3 దపాలు జేసీఎల్ దగ్గరకు చర్చిలకు వెళ్లడం జరిగింది. కార్మికులకు ఇంతవరకు బకాయిలు చెల్లించిన తాలూకా లిస్టులు యాజమాన్యం ఇచ్చారు తప్ప, ఇంకా ఎంతమంది కార్మికులకి బకాయిలు చెల్లించాలో, పూర్తి వివరాలతో లిస్టు యాజమాన్యం ఇవ్వలేదని పెండింగ్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో యాజమాన్యం చెప్పలేదని కొంతమంది కార్మికులకు బకాయిలు చెల్లించాలని యాజమాన్యంవారు జేసీఎల్ ద్వారా లిస్టులు ఇవ్వడం జరిగిందని యాజమాన్యం బకాయిలు ఇవ్వాలని ఒప్పుకున్నారని ఆ వివరాలు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లడానికి చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేకి సి.ఎం. ప్రోగ్రాం కారణంగా 12న స్థానిక ఎమ్మెల్యేని కలవాలని ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు నిర్ణయం జరిగిందని తెలిపారు. సీజెఎమ్ కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఎం.ఆదినారాయణ రెడ్డి, ఎస్.ఈశ్వరరావు, టి.కూర్మారావు, బోర రామారావు, ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కొండపు ఈశ్వరరావు, అల్లు బాబురావు, టిఎన్‌టియుసి కోశాధికారి ఎం.దేవుళ్ళు పాల్గొన్నారు.

## లింగన్నపేట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పద్మనాభం, మే 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం నాడు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వ్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోరాడ రాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ మరి కొద్ది నెలల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని మరల రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడుని సీఎం చేద్దామని సభలో చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పిటిసి కే.దాము లింగంపేట మాజీ ఎంపీటీసీ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు!

### ఆ నలుగురుకేనా పనులు! -సీలేరు జెన్కో సివిల్ పనితీరులో లోసుగులు! డొంకరాయి కాంట్రాక్టర్స్ ఫిర్యాదు.. ఆవేదన !!



మోతుగూడెం, మే 9, ప్రభాతవార్త

ఎపి జెన్‌కో సంస్థకు సంబంధించి సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టులో వున్న డొంకరాయి పవం కెనాల్‌కి సంబంధించి సుమారు రూ.3,85,000 విలువ గల పవర్ కెనాలు పనులకు 15 రోజుల క్రిందట టెండర్ పిలిచారు. కానీ ఈ టెండర్ నోటీసు ఎవరికి తెలియకుండా తమకి అనుకూలంగా ఉన్న నలుగురు కాంట్రాక్టర్‌లకి కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో ఓపెన్ టెండర్ పిలవకుండా గుట్టు చప్పుడు కాకుండా టెండర్ జరిపించేస్తున్నారని డొంకరాయి గ్రామానికి చెందిన పలువురు కాంట్రాక్టర్లు విలేఖరులకు తెలిపారు. ఇదే టెండర్ ఓపెన్‌లో పిలిస్తే జెన్‌కో సంస్థకు నిధులు ఇరవై ఐదు శాతం మిగిలే అవకాశం ఉందని వారు తెలిపారు. అంటే సుమారు రూ.95వేలు మిగిలే అవకాశం ఉందని అధికారులు మాత్రం 4 గురు కాంట్రాక్టర్స్ మాత్రమే అప్లై చేసి ఉన్నారని నిబంధనల ప్రకారం టెండరు జరిపిస్తామని తెలిపినట్లు కాంట్రాక్టర్లు చెప్పి వాపోయారు. మిగిలిన కాంట్రాక్టర్స్‌కి టెండర్‌లో పాల్గొనే అవకాశం కలిపించమన్నా కుదరదని చెప్పేశారని జెన్‌కో ఉన్నత అధికారులు స్పందించి సంస్థకు నిధులు మిగిలేలా కాంట్రాక్టర్స్ టెండర్‌లో పాల్గొనేల చర్యలు తీసుకువాలని పలువురు కాంట్రాక్టర్స్ కోరుతున్నారు. అయితే దీనికి సంబంధించి ఎస్.ఇ కేవివి ప్రశాంత కుమార్‌ని వివరణ కోరగా టెండరు నోటీసు పెట్టాము కాని కొందరు చూసుకోకుండా మాపై అభియోగాలు మోపుతున్నరని దీనిపై పై అధికారులతో చర్చించి వారి నిర్ణయంపై టెండరు ప్రక్రియపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఇదే కాంట్రాక్టర్లు అందరు గత మూడు నెలలక్రితం సిండికేటై కోట్ల రూపాయల విలువైన పవర్ కెనాలు పనులు యుద్ధప్రాతిపదికన చేశారు. ఈ పనుల విషయంలో మాత్రం బేరాలు కుదరలేనట్లు వుందన్న గుసగుసలు వినిపిస్తున్నారు. అంతేకాకుండా బహిర్గతంగానే ఒకరికొకరు వారి లొసుగులు బయట పెడుతు లోపాలను ఎత్తి చూపిస్తున్నారు. అసలు ఇక్కడ అధికారులే కాంట్రాక్టర్లతో సిండికేట్ అవ్వటానికి అవకాశాలు కల్పించారా లేక నిజంగానే కాంట్రాక్టర్లు అందరికి తెలియకుండా వారికి ఆ నలుగురికి మాత్రమే కట్టబెట్టటానికి సహకరించారా అన్నది గమనార్హం!! ఇక నైనా టెండరు ప్రక్రియ ఆన్‌లైన్లో నిర్వహిస్తే లొసుగులకు తావుండదేమో అని పలువురు కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

## ఘనంగా శ్రీ పోలమాంబిక అమ్మవారి పండుగ



విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో శ్రీశ్రీశ్రీ పోలమాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా ఏఎంసీ కాలనీ పెద్దలు, యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ స్టేజ్ ప్రోగ్రామ్ డాన్స్ ఈవెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇన్‌చార్జ్ మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు గత ఎన్నో సంవత్సరాల నుండి పండుగలకు, డాన్స్ ఈవెంట్స్‌కు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న మళ్ల సురేంద్రని అభినందించి సత్కరించడం జరిగింది. తదుపరి మళ్ల సురేంద్ర మాట్లాడుతూ కరోనా కారణాల వల్ల గత ఐదు సంవత్సరాల నుండి పోలమాంబ అమ్మవారి పండుగ జరగకపోవడం, ఇప్పుడు చాలా సంవత్సరాల తర్వాత రెల్లి కులస్తులందరూ గత నెల రోజుల నుండి పోలమాంబ వారి గుడి దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ రోజుకు ఒక కార్యక్రమం చేపడుతూ ఇప్పుడు ఇంత పెద్ద స్థాయిలో పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రజలందరికీ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పండుగకు సహకరిస్తున్న పెద్దలకి, స్పాన్సర్స్‌కి, అధికారులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెల్లి వీధి కుల పెద్దలు, ఏఎంసీ కాలనీ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎస్.రాయవరం, మే 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమ ంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందనివారు, ప్రజల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రికి 1902 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, సరైన ఆధారాలు, పత్రాలు కలిగి ఉండి సమస్య పరిష్కారం కానివారు, ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. మండలానికి సంబంధిం చి తహశీల్దార్ శ్యామ్ కుమార్, ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ఎస్ఐ ప్రసాదరావు సభ్యులుగా వీరి ఆధ్వర్యంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరతగతిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ఎస్ఐ ప్రసాదరావు, ఎంపిపి కోన లోవలక్ష్మి, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పబ్బం కోసం మతాన్ని అడ్డుపెట్టుకుంటున్న వైసిపి

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్



విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

రాజకీయ పబ్బం కోసం మతాన్ని అడ్డుపెట్టుకుంటున్న వైసిపి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నజీర్ మాట్లాడుతూ కర్నూలు శాసనసభ్యులు హీఫజ్ ఖాన్ అవినీతీపై అక్కడి ప్రజలు చెప్పిన విషయాలను లోకేష్ మాట్లాడితే అందుకు ఇస్లాం మనోభావాలను ఇబ్బంది పెట్టేలా హాఫీజ్ ఖాన్ మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. లోకేష్‌కు వున్న ప్రజాస్పందన చూడలేక మతాన్ని అడ్డం పెట్టుకుని సవాలు విసురుతారా అని ప్రశ్నించారు. హాఫీజ్ ఖాన్ తన ఎడమ చేత్తో ఖురాన్ పట్టుకుని చెప్పులు వేసుకుని రోడ్‌పైకి రావటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాజకీయ క్రీడ కోసం లోకేష్‌పై సవాలు చేయడానికి ఖురాన్‌ను ఉపయోగించుకోవటం దురదృష్టకరమని అన్నారు. జగన్‌ను సంతోష పెట్టడానికి మత విశ్వాశాలను ఫణంగా పెట్టాలని చూస్తారా అని రాజకీయ పబ్బం గడుపుకోడానికి మతాన్ని వాడుకోవాలని చూడ్డం సరికాదు అని అన్నారు. ముస్లీం సమాజానికి హాఫీజ్ ఖాన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి మైనార్టీ నాయకుడు రెహ్మాన్ మాట్లాడుతూ మైనార్టీలకు అధికనష్టం వైసిపి ప్రభుత్వంలోనే జరిగిందని అన్నారు. నాలుగేళ్లుగా ఒక్క పథకం కూడా లేదు పైసా కూడా ఖర్చుపెట్టలేని దీనస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. లోకేష్ యాత్ర చేస్తోంటే వైసిపికి భయం పట్టుకుందని చెప్పారు. ఏదోరకంగా ఆటంకం కలిగించాలని చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ చిన్న రెహమాన్, అబ్దుల్ అనీఫ్, జఫ్ఫుల్ల, కాలేశా, మహమ్మద్ గౌస్, యాసీన్ ఎంఎ జానీ, షేక్ బాబ్జి, మాసూమ్, ఖలీల్, మెహబూబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం.. ముఖాముఖి కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు




నక్కపల్లి, మే 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమం ప్రారంభిస్తున్న సందర్భంలో ప్రసంగించిన ప్రసంగాన్ని ముఖాముఖిగా వినేందుకు సిద్ధమయ్యారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో తహశీల్దార్ నీరజ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మరో ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావులు హాజరై విన్నారు. ఈ మేరకు ఎంపీపీ రత్నం, ఉపాధ్యక్షులు నానాజీలు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందనివారు, ప్రజల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రికి 1902 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, సరైన ఆధారాలు, పత్రాలు కలిగి ఉండి సమస్య పరిష్కారం కానివారు ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. మండలానికి సంబంధించి అధికారులు, ఎస్ఐ శిరీష, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, హౌసింగ్ ఏఈ రాజు ఐసిడిఎస్ అధికారిని, ఏపీఎం, ఏపీవో ఈశ్వరరావు, ఎంఈఓ డివిడి ప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారి నాగభూషణంతో పాటు పలువురు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి ఏ విధంగా తీసుకెళ్లి త్వరతగతిన సమస్యలను పరిష్కరిస్తారో ముఖ్యమంత్రి చెప్పిన మాటలు విన్నారు. సర్పంచ్ నేతలు నేతల జయ రత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం అచ్చిరాజు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వేర్‌పై స్పందనలో ఫిర్యాదు

నక్కపల్లి, మే 9, ప్రభాతవార్త

నక్కపల్లి మండల సర్వే మూర్తిపై నక్కపల్లి మేజర్ పంచాయితీ వార్డు సభ్యులు అల్లాడి కొండబాబు స్పందనలో జిల్లా అధికారులకు తెలియజేశారు. మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న నక్కపల్లి స్మశాన వాటిక సర్వే హద్దులు విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కొండబాబుతోపాటు మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావులు స్థానిక పాత్రికేయులకు తెలిపారు.

## కనులపండువగా గ్రామ దేవత పండుగ



ఎస్.రాయవరం, మే 9, ప్రభాతవార్త

మండలంలోని రేవుపోలవరం గ్రామంలో వెలసిన బంగారమ్మ తల్లి పండుగ కన్నుల పండువగా జరిగింది. మంగళవారం తెల్లవారుఝామున సుమారు 3గంటల నుండి భక్తులు అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని భక్తులకు మజ్జిగ, మంచినీరు, పులిహోర ప్రసాదం వంటి ఆహారం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అమ్మవారికి చీర, సారెలను అందించి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు పండుగను పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించగా వాలీబాల్ పోటీలో సుమారు పది జట్లు పాల్గొన్నాయని తూ.గో జిల్లా కప్పు కైవసం చేసుకున్నదని పోటీ నిర్వాహకులు తెలిపారు.



## తృటిలో తప్పిన బస్సు ప్రమాదం

### డ్రైవర్‌కు తీవ్ర గాయాలు - ఊపిరి పీల్చుకున్న ప్రయాణీకులు





నక్కపల్లి, మే 9, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున తృటిలో ఘోర బస్సు ప్రమాదం తప్పింది. 50 మంది ప్రయాణీకులతో చీరాల నుంచి శ్రీకాకుళం వెళుతున్న మార్నింగ్ ట్రావెల్స్ బస్సు ఈ ప్రమాదానికి గురయ్యింది. నక్కపల్లి ఆసుపత్రి సమీపానికి వచ్చేసరికి ఇసుక లారీ మలుపు త్రిప్పుతుండగా ఒక్కసారిగా లారీని బస్సు ఢీకొట్టి ప్రక్కనే ఉన్న కాల్వలోకి దూసుకుపోయింది. ఇసుకలారీని తప్పించే ప్రయత్నంలో బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కానీ బస్సు డ్రైవర్ తేళ్ల సుబ్బారావు బస్సు క్యాబిన్‌లో ఉండిపోయాడు. ఆ సమయంలో స్థానికులు సతీష్ అనే హెటిరో ఉద్యోగి అప్రమత్తమై పోలీసులకు, 108కి సమాచారం అందించాడు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది డ్రైవర్ సుబ్బారావును బయటకు తీసి రక్షించే ప్రయత్నం చేశారు. సుబ్బారావుకు రెండు కాళ్లు విరిగిపోయాయి. కేసు నమోదు చేయాల్సి ఉంది.

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని కలిసిన పేట టీడీపీ శ్రేణులు

నక్కపల్లి, మే 9, ప్రభాతవార్త

శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాజమండ్రి శాసనసభ్యురాలు, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు కుమార్తె ఆదిరెడ్డి భవానీలను రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో మంగళవారం రాజమండ్రిలో కలిశారు. ఇటీవల భవాని భర్తను ఒక కేసు విషయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న వంగల పూడి అనితతో పాటు పార్టీ జిల్లా, మండల నాయకులు లాలం కాశీ నాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, వైయిబోయిన వెంకటరమణ, గింజాల లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ, కురందాసు నూకరాజు, అమలకంటి అబద్ధంలతో పాటు పలువురు కలిశారు.

### శభాష్ కొప్పిశెట్టి వెంకటేష్...

నక్కపల్లి మండలం టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం రాజమండ్రిలో టీడీపీ జాతీయ యువనాయకులు, శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఆ సమయంలో మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడని కష్టపడి పనిచేస్తున్నావు శభాష్ అంటూ అభినందించారు.




10-05Pg5:Layout 1 5/10/23 12:48 AM Page 1



# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
# ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరి సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు. పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్‌కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని



నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.



## రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ, బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃఖ నిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃఖ నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# 'కీలక మలుపు వద్ద ప్రపంచం'
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందు



కు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్క విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.

# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
# 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు



## కర్ణాటక ఓటర్లకు ప్రధాని
# మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని, ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ, పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందానల్నఆరు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటికి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

## కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
# ఒకేసారి 5,500 బస్సులు మాయం




**బెంగళూరు/మంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారలు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్‌ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్‌ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరిచంఏ 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్‌ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభ్యువం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయ కులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
# దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది వరకు కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
# టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝూవోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019, 2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝూవోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసెటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 దాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి



దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్దిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.

# బ్యూటిఫుల్ మెలోడీయస్‌గా ఖుషీ సాంగ్



డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా ఖుషీ మూవీ నుంచి ఓ బ్యూటిఫుల్ మెలో డియస్ సాంగ్‌ను విడుదల చేశారు.. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మి స్తోంది.. ఇప్పటికే ఈచిత్రంపై భారీ అంచనాలున్నాయి.. వాటిని రెట్టింపు చేస్తూ విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా సాంగ్ కన్పిస్తోంది.. హెషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి ఈ పాటను తనే పాడా రు.. ఈ గీతాన్ని దర్శ కుడు శివ నిర్వాణ రాయటం విశేషం... నా రోజా నువ్వే.. అంటూ పాట మొత్తం లో లెజెండరీ డైరెక్టర్ మణి రత్నం సినిమాల పేర్లు కలిసి వచ్చేలా సాహిత్యం ఉండటం విశే షం.. నా కదలి కెరటంలో ఓమౌన రాగం,,, నువ్వేలే.. నీ అమ్మృపు జడిలో ఓ ఘర్షణే మొదలైంది.. అంటూ మంచి సాహిత్యం కూడ ఈ పాటలో కన్పిస్తోంది.. ఏ సినిమా నుంచి అయినా మొదటి పాట వస్తోందంటే అది ఆ మూవీ ప్లేవర్‌ను తెలియజేస్తుంది. ఖుషీ నుంచి వచ్చిన ఈ గీతం కూడ ఓ ప్లెజెంట్ లవ్‌స్టోరీని చూడబోతున్నాం అనేలా కన్పిస్తోంది.. శివ నిర్వాణే నృత్యరీతులు సమకూర్చిన ఈ గీతాన్ని కశ్మీర్‌లోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు.. సమంత ఓ కశ్మీరి యువతిగా కన్పిస్తోంది. తన ప్రేమను గెలుచుకునే యువకుడిగా విజయ్ నటిం చారు.. వీరి మధ్య కెమిస్ట్రీ అధ్భుతంగా కుదిరిందని పాటను చూస్తే తెలుస్తోంది.. ఫస్ట్ సాంగ్‌తోనే బెస్ట్ ఇంప్రెషన్ వేసిన ఖుషీ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాటు హిందీలోనూ సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు.

# విజయ్ దేవరకొండ బర్త్‌డే కానుకగా విడి12 పోస్టర్



యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందిస్తోంది.. విజయ్ దేవరకొండ కెరీర్‌లో12వ చిత్రంగా తెరకెక్కనునన ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగవంశీ ,సాయిసౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే3న సినీప్రముఖుల సమక్షం లో పూజా కార్యక్రమాల తో ఘనంగా ప్రారంభమైంది.. కాగా మే 9న విజయ్ దేవరకొండ బర్త్‌డే సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ చాలాక్రియేటివ్‌గా ఉంది. పియానోని తలపిస్తూ పేర్చిన కాగితపు ముక్కలపై హీరో రూపం కన్పించటం ఆకట్టుకుంది.. హీరోకళ్లల్లో ఇంటెన్స్ కన్పిస్తోంది.. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రంగా అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో విజయ్ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోంది. తన అందం, అభినయం నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతోదూసుకుపోతున్న ఈ యువ తార తొలిసారిగా విజయ్‌తో జోడీగా నటిస్తోంది.. ఈసినిమా షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచేసింది.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలోనటించిన నటి వాసుకి మీడియాతో మాట్లాడింది.**

# కంఫర్ట్ జోన ఫీలయ్యా



**తొలిప్రేమ చేశాక దాదాపు 23 ఏళ్లు తర్వాత ఇపుడు ఈచిత్రంలో చేశారు కదా.. ఈ కథతోనే రావాలని ఎందుకు అన్పించింది?**

తొలిప్రేమ తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి..నాకు నచ్చిన అవకాశాలు కూడ వచ్చాయి. కానీ చేయం నాకు కుదరలేదు.. ఎందుకంటే నేను మల్టీ టాస్కర్‌కాదు.. అన్ని పనులు ఒకేసారి చేయలేను.. ముందు పిల్లలు, వాళ్ల చదవులు, ఇపుడు ఇద్దరు పిల్లలు యూకేలో చదువుకుంటు న్నారు. పాప మెడిసిన్ (ఫోర్త్ ఇయర్) బాబు సెకండ్ ఇయర్ ఆర్కి టెక్చర్.. ఆనంద్‌గారు ఆయన పనిలో బిజీగాఉంటారు. ఇపుడు ఏదైనా చేయ టానికి నాకు సమయం కుదిరింది.. ఇలాం టి సమయంలో నందినిరెడ్డిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది సినిమాతోపాటు చదువుపై కూడ దృష్టి పెట్టాను.. సైకాలజీలో పిహెచ్‌డి చేస్తున్నాను.

**ఇండస్ట్రీకి దూరం అయ్యారనే ఫీలింగ్ ఉండేదా?**

లేదండి.. ఇరవై మూడేళ్లుగాసినిమాలు చేయకపోయినప్పటికీ ఆనంద్‌గారి వలన ఏదో ఒక సినిమా గురించి ఇంట్ల చర్చ జరుగుతూనే ఉంటుంది.. అలాగే సినిమా చేసినపుడు కూడ నేను ఇండస్ట్రీ దగ్గర ఉన్నాననే ఫీలింగ్ లేదు (నవ్వుతూ)

**యాక్టింగ్ కెరీర్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?**

యాక్టింగ్ కాదు. నేను దేన్ని సీరియస్‌గా తీసుకోను.. ఇదే మన దారి. ఇదే చేయాలని అనుకోను.. అది నా తత్వం.. కొంచెం ఫిలసాఫికల్‌గా వెళ్లిపోతాను.

**ఇంత విరామం తర్వాత ఇందులో పాత్ర చేయటానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

ఒక విరామం తర్వాత మళ్లీ సినిమా చేస్తున్నామంటే మన కంఫర్ట్‌జోన్‌ముఖ్యం.. తొలిప్రేమ చేసినపుడు నాకు 18 ఏళ్లు.అపుడు డైలాగ్ రాకపోయినా తెలుగు రాకపోయినా , కొత్త స్థలమైనా ఏదైనా ఒక ధైర్యంతో ముందుకు వెళ్లిపోతాం.. ఈ ఏజ్‌లోరీఎంట్రీ చేయాలంటే మాత్రం ఒక సేఫ్ అండ్ కంఫర్ట్‌జోన్ చూస్తాం... స్వప్న ఎపుడూ సినిమా చేయమని అడుగుతుండేది.. ఫైనల్‌గా నాకు సినిమా చేయాటానికి వీలు కుదిరింది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో చాలా క్యూట్ సిస్టర్ పాత్రలో కన్పిస్తా.. అన్నీ ఫ్యామిలీస్‌లో ఉన్న సిస్టర్ క్యారెక్టరే.. తమ్ముడు ఏం చేసినా, సపోర్ట్ చేసే ఒక అక్క ఉంటుంది.. అలాంటి పాత్రే నాది.. సంతోష్ పాత్రకు చాలా మంచి బాండింగ్ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారు

**మీరు చాలా రోజుల తర్వాత సినిమాచేస్తున్నారంటే ప్రేక్షకులకు కచ్చితంగా అంచనాలు ఉంటాయి కదా.. తొలిప్రేమ ప్రభావం ఉంటుంది కదా?**

అంచనాలు గురించి నాకు తెలియదు.. కానీ తొలిప్రేమ అనేది సపరేట్ ఏరా (యుగం),, అందులో ఉనన కొన్ని అంశాలు ఇందులో ఉంటేనే ఈ పాత్రని అంగీకరించిఉంటాను.. ఆ పేరుని పాడుచేసుకోను కదా..తొలిప్రేమకు దగ్గరగాఈ పాత్ర కన్పించింది..

**యాదాద్రి నిర్మాణంలో ఆనంద్‌గారి పనితీరుకు చాలా మంచి పేరు వచ్చింది..ఇందులోమీ పాత్ర ఎలా ఉండేది?**

యాదాద్రి ప్రాజెక్టు ఆరంభం నుంచి చివరిదాకా నేను ఆయనతోనే ఉన్నాను. చిన్న కాగితంలో కొండను గీసి చూపించినప్పటి నుంచిసిఎం కెసిఆర్‌గారు ఆయనకి సన్మానం చేసిన రోజు వరకూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్ నాకు తెలుసు.. ఆయనప్రతిది చెప్పేవారు.. యాదాద్రి ప్రాజెక్టుచేయటం మాకు దొరికిన గొప్ప ప్రాప్తం.. అది చరిత్రలో నిలిచిపోతుంది..

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

నాకు నచ్చే విధంగా ఉండాలి... నాకు నచ్చాలి.. ఒక మార్క్ క్రియేట్ చేసేలా ఉండాలి... అలాంటి పాత్రలే నాకు వస్తాయని భావిస్తున్నాను.



# గర్వంగా ఫీలవుతున్నా: శ్రియశరణ్

శర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్,సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రలోల నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్... ఇళయరాజా సంగీత సారధ్యం వహిస్తున్న ఈ మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ ఈనెల 12న రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలో నాయిక శ్రియాశరణ్ మీడియాతో కాసేపు మాట్లాడారు.. ఇదొక అందమైన సినిమా అన్నారు. ఇళయరాజాగారితో వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు, నిర్మాత పాపారావుగారుచాలా ప్యాషన్‌తో ఈసినిమానుచేశారన్నారు. నేటి తరంలో చదువు పేరుతోపిల్లలపై ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్ల క్రియేటివిటీని చంపేస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్నిమంచి పాటలతో, ఆహ్లాదకరంగా చూపించబో తున్నామని తెలిపారు. ఇలాంటి సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

# 'చాంగురే బంగారురాజా' నుంచి పాట



మాస్ మహారాజ రవితేజ యువ ప్రతిభావంతులైన ఫిల్మ్ మేకర్స్‌తో కంటెంట్‌రిచ్ సినిమాలను తీయ టానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. లేటెస్ట్ ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా..ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈచిత్రానిక క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహ రిస్తున్నా రు.. ఈచిత్రంలో కార్తీక్ రత్నం హీరోగా, గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది.. రవిబాబు, సత్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచిచంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ సామిరంగా.. పాటను విడుదల చేశారు.. కృష్ణసౌరభ్ క్యాచీ ట్యూన్‌గా కంపోజ్‌చేశారు.. ఈచిత్రం కోసం సతీష్ వర్మ కామెడీ ఎంటర్ టైనర్‌లో ఫ్రెష్‌క్రైమ్ జానర్‌ను ఎంచు కున్నారు. ఈచిత్రం విడుదలకు రెడీ అవుతోంది.

# కథ వెనుక కథ.. రిలీజ్‌కు రెడీ



కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూటాలెంట్‌ను ఎంకరేజ్ చేయ టానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్రం ' కథ వెనుక కథ'.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి అవనీంద్ర కుమార్ నిర్మించారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈమూవీని మే 12న విడుదల చేస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాత అవనీంద్ర కుమార్ మాట్లాడారు.. కథ వెనుక కథ సినిమాను మే12న విడుదల చేస్తున్నామని తెలిపారు. మా సాయి సినిమాను ముందుండి నడిపించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చింది.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్ తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందన్నారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ సహా నటీనటులు, టెక్నీ షియన్లకు థాంక్స్ అన్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ ఇండస్ట్రీ లోకి వచ్చి 30ఏళ్లు అయ్యిందని, 80కిపైగా చిత్రాలు చేశానని అన్నారు.. మే 12న వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విజువల్ ఫీస్ట్‌లా 'ఆదిపురుష్' ట్రైలర్

పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్,కృతిసనోన్ సీతారాములుగా నటించిన సినిమా ఆదిపురుష్...సైఫ్ ఆలీఖాన్, సన్నీసింగ్, దేవదత్త వాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటిం చిన చిత్రమిది.. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.అంచనాలకు భిన్నంగా ట్రైలర్ ఈ సారి అద్భుతం అనే టాక్ తెచ్చుకుంటోంది.. ఎఎంబి మాల్‌లోజరిగిన ట్రైలర్ ప్రివ్యూ కు మూవీ టీం హాజరైంది.. ట్రైలర్ విజువల్ వండర్‌గా ఉంది.. హనుమంతుడి కోణంలోసాగే కథలా ఈ ట్రైలర్ ఆరంభంలోనే కన్పిస్తోంది.. ఇదే నా రాముడి కథ..



ఆయన మనిషిగా పుట్టిన భగవంతుడైన మహనీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శ నం.. ఆయన నామం రాఘవ.. ఆయన ధర్మం, అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది.. ట్రైలర్‌ను బట్టిచూస్తే ఆదిపురుష్ రామాయణ కావ్యం మొత్తం కాకుండా కేవలం సీతా పహరణం ఎపిసోడ్‌ను మాత్రమే చూపించేలా కన్పిస్తోంది.. చివర్లో వచ్చిన రామ, రావణ యుద్ధానికి నేటి ఆధునిక టెక్నాలజీని జోడించినట్టు కన్పిస్తోంది.. ఇది సినిమాకు ప్రధాన బలంగా ఉండే అవకాశం ఉంది.. విజువల్స్ పరంగా సింప్లీ సూపర్బ్‌గా ఉన్నాయి.. మొదట్లో వచ్చిన విమర్శలకు ధీటైన జవాబుగావిజువల్ ఎఫెక్ట్స్ , గ్రాఫిక్స్ కన్పిస్తున్నాయి.. రాముడు ప్రభాస్, సీతగా కృతిసనోన్ జోడీ బాగుంది.. ఈఏడాది మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈచిత్రం జూన్16న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు,. తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిసుతన్నారు.. మే 12న ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు వెంకట్ ప్రభు మీడియాతో మాట్లాడారు.**

# ఆడియెన్స్ ఎక్సయిట్ అవుతారు



**కస్టడీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

కోవిడ్ సమయంలో ఈ కథ ఆలోచన వచ్చింది.. అపుడే రాసుకున్నా.. ఈ కథ ఆలోచనకు స్ఫూర్తి మలయాళం సినిమా నయట్టు.. అయితే అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు.. తెలుగు తమిళ ప్రేక్షకుల కోసం చేసినపుడు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి.. పెద్ద ఆశయాతో ఉన్న ఒక సాధారణ కానిస్టేబుల్‌కథ చెప్పాలనేది ఆలోచన.. అలా రాయటం స్టార్ట్‌చేశాను.. అలా కస్టడీ పుట్టింది.. లవ్‌స్టోరీ లో ఒక పాట చూశాను.. అందులో నాగచైతన్య ఈ పాత్రకు సరిపోతాడని అన్పించింది.. నాగ చైతన్య కు కథచెప్పా... ఆయనకు నచ్చింది. అలాగే నిర్మాత శ్రీనివాసగారు జాయిన్ అయ్యారు.. ఆయనకు ఎప్పటి నుంచో తానుసినిమా చేయాలని ఉంది. అలా జర్నీ మొదలైంది.

**కస్టడీలో ప్రేమకథ ఉంటుందా?**

శివ ఒక చిన్న టౌన్ నుంచి వచ్చిన కానిస్టేబుల్.. తనకు కుటుంబం ఉంటుంది.అలాగే ప్రేమగా కూడ ఉంటుంది.. సినిమా శివకి వచ్చిన సమస్యతో మొదలౌతుంది.. తనది కాని సమస్యను తను ఎదుర్కో వాల్సి వస్తుంది.. ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్‌గా ఉంటుంది.. తెలుగు, తమిళ ఆడియెన్స్ అభిరుచికి తగ్గట్టుగా ఈచిత్రాన్ని రూపొందించాం.. ఇది యూనివర్సల్ సబ్జెక్టు.. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది.స్క్రీన్‌ప్లే ఫాస్ట్ ఫీస్ట్‌గా ఉంటుంది.

**నాగ చైతన్య నటన గురించి?**

నాగచైతన్య అద్భుతమైన నటుడు. ఈచిత్రంలో కొత్త చై..ని చూస్తారు. నాసినిమాల్లో హీరోలని డిఫరెంట్‌గా చూపించటానికి ఇష్టపడతాను.. ఇందులో కూడ చై .చాలా కొత్తగాకన్పిస్తారు.. యాక్షన్‌ఉ చాలా యూనిక్‌గా డిజైన్ చేశాం.. అన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి.

**కృతిశెట్టి పాత్ర గురించి?**

ఇందులో కృతి పేరు రేవతి... చాలా అద్భుతంగా చేసింది..తన పాత్ర కథలోకీలకంగా ఉంటుంది.నేను రాసుకున్న పాత్రకు తగ్గట్టుగా స్క్రీన్‌పై కన్పించింది..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

ఒక పెద్ద ప్రాజెక్టు ఉంటుంది.త్వరలోనే చెబుతాను.

# 'చత్రపతి'తో హిందీలో శ్రీనివాస్ బెల్లంకొండ స్టార్ అవుతాడు...

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, స్టార్ డైరక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లోరూపొందుతున్న చిత్రపతి తోబాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాజమౌళి బ్లాక్‌బస్టర్ చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తోఈచిత్రాన్ని హిందీలోతెరకెక్కించారు.. ఈనెల 12న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడారు.. మంచి కథను అందించిన విజయేంద్ర ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు అన్నారు.



రాజమౌళిగారు చత్రపతిని అద్భుతంగా తీశారన్నారు.. వారు చేసిన దాన్ని పాడుచేయకుండా ఐకానిక్ సీన్స్ షాట్‌స ఏమీ మార్చకుండా చాలా జాగ్రత్తగా చేశామన్నారు. ఏదన్నాచిన్నమార్పు ఉన్నా ప్రసాద్‌గారితో మాట్లాడి చాలాజాగ్రత్తగా చేశామని తెలిపారు.. సాయి సినిమాలన్నీ నార్త్‌లో బాగా ఆడాయని, ఆ నమ్మకంతో పెన్‌స్టూడియోస గడా గారు ఈసినిమా చేశారన్నారు.. బెల్లంకొండ సురేష్‌గారు మాకు బ్యాన్‌బోన్ అన్నారు.. ఈచిత్రంతో సాయిచాలా పెద్ద హీరోగా హిందీలోనిల బడతాడని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, అరవై కోట్లుతో పెన్ స్టూడియోస్ లాంటి నిర్మాణ సంస్థ మా అబ్బాయితో సినిమా చేయటం తండ్రిగా నేను ఎంతో గర్వపడే విషయం అన్నారు. నార్త్‌లో చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.

# ఇచ్ఛాపురం ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో నేనూ ఉన్నా

## -ఎపి మారిటైం బోర్డు చైర్మన్

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో తాను కూడా పోటీలో ఉన్నానని ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.



ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. తొలుత పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రోటరీహాలు వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడచిన 40ఏళ్లలో 35ఏళ్ల తెలుగుదేశంపార్టీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి చెందక వెనుకబడిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మిషన్ వైనాట్ 175 ప్రకారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గత నాలుగేళ్లుగా పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షమ ఫలాలు, అభివృద్ధి పథకాలు పార్టీని గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గానికి 700 కోట్ల రూపాయలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ పథకం ద్వారా సంక్షేమం పథకాలు అందాయని అన్నారు. 1981 నుంచి నియోజకవర్గంతో తనకు పరిచయాలు ఉన్నాయని అన్నారు. వ్యాపారరీత్యా ఈ ప్రాంత పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరుతామని అన్నారు. తాను కూడా ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నానని అన్నారు. మారిటైంబోర్డు చైర్మన్‌గా నియోజకవర్గ తీర ప్రాంతంలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తామని, బారువ బీచ్‌ను, తీరప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

# ఇచ్ఛాపురం, సోంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లను అభివృద్ధి చేయండి

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం మరియు సోంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లను ఆధునీకరించి వసతి కల్పించి అభివృద్ధి చేయాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎపిఎస్ ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావును విజయవాడ లో కలిసి వినతిపత్రం అందజేశారు. కంచిలి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్సులు వెళ్లాలని, కవిటి బస్టాండ్ వద్ద మౌళిక వసతులు కల్పించాలని చెప్పారు. ఇచ్ఛాపురం,సోంపేట కాంప్లెక్స్ లను ఆధునీకరించి కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.



# ఐదేళ్ల చిన్నారికి ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త

ఒడిశా జాగుపురంనకు చెందిన ఐదేళ్ల చిన్నారి దున్న లోహిత్ రక్త సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడు. తేలుకుంచికి చెందిన యువభారత్ సేవా ఫౌండేషన్ పది వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసింది.

# జీతాలు ఇవ్వండి మహాప్రభో

పలాస, మే 9 ప్రభాతవార్త



104 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు కార్యాచరణలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రెంటికోట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ టి.సునీల్‌కుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బకాయిపడిన మూడు నెలల జీతాలను తక్షణమే వేయాలని మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూమీ ద్వారా జిల్లా డిఎంహెచ్‌ఓ కార్యాలయానికి మెయిల్ పెట్టవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బమ్మిడి లోకనాథం, డ్రైవర్ లంక సత్యం పాల్గొన్నారు.

# పాముకాటుకి బాలిక మృతి

పాటపట్నం, మే 9 ప్రభాతవార్త

మండలం గులిమిసింగిగూడకి చెందిన సవర రమ్య (16)అనే బాలిక బంబురుగూడలో ఉన్న తన మేనత్త చిన్నింటి లక్ష్మమ్మ ఇంటికి వేసవి సెలవులకు వెళ్లింది. రాత్రి ఇంటిలో నిద్రిస్తుండగా పాముకాటు వేసినట్లు ఉదయం కుటుంబ సభ్యులు చికిత్స కోసం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయగా ఉదయం చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక తండ్రి రాజారావు ఇచ్చిన రిపోర్ట్ మేరకు పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రొంపివలసలో ఫ్యామిలీ డాక్టర్

పాతపట్నం, మే 9 ప్రభాతవార్త

మండల రొంపివలస పంచాయతీ గ్రామ సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ రోగులకు వైద్యపరీక్ష నిర్వహించారు. ప్రస్తుత వేసవి సందర్భంగా వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, ముందస్తు ఆరోగ్యచర్యలు ద్వారా ప్రతిఒక్కరూ అనారోగ్యం నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధిగ్రస్తులు బిపి పేషెంట్లు, గర్భిణీ స్త్రీలుకు అత్యధిక శాతం ఓపి నిర్వహించారు. అదే విధంగా ప్రతి ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ వాట్సాప్ ద్వారా రూ.10లక్షలు వరకు వ్యాపార రుణం

అరసవిల్లి, మే 9 ప్రభాతవార్త

ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ త్వరిత ఆమోదంతో వాట్సాప్ ద్వారా కస్టమర్‌లకు రూ.10లక్షల వరకు వ్యాపార రుణాన్ని అందించనుందని ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ అన్‌సెక్యూర్డ్ లెండింగ్ బిజినెస్ హెడ్ భరత్ అగర్వాల్ తెలిపారు. వాట్సాప్‌లో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ బిజినెస్‌లోన్ అనేది ఎంఎస్ఎంఈ లెండింగ్ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా ఈ రకమైన చొరవ, రుణ ధరఖాస్తు మొదలుకుని డబ్బు ఇవ్వడం అందించడం వరకు అంతా వంద శాతం డిజిటల్‌గా జరుగుతుందన్నారు. భారతదేశంలో 450 మిలియన్ల మంది వాట్సాప్ వినియోగదారులు ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ నుంచి ఎండ్-టు-ఎండ్ డిజిటల్ లోన్ సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ పదిమిలియన్లకు పైగా కస్టమర్‌లతో భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ కేంద్రీకృత ఎన్‌బిఎఫ్‌సిలో ఒకటన్నారు. ఇది ఎక్కువగా బ్యాంకింగ్ సదుపాయాలు లేనివారు, అవి తక్కువగా ఉన్న వారికి తన సేవలను అందిస్తుందన్నారు. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ భారతదేశం అంతటా ఉన్న చిన్న వ్యాపారవేత్తలకు ప్రాధాన్య రుణగమ్యంగా ఉంటుందని పేర్కొన్నారు.

# చెవిటమ్మ తల్లిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని



ఆమదాలవలస, మే 9 ప్రభాతవార్త

శ్రీచెవిటమ్మతల్లి ఘటముల పండుగ సందర్భంగా మంగళవారం చెవిటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభపతి తమ్మినేని సీతారాం దంపతులు. సుమారు 11 సంవత్సరాల తర్వాత ఈ పండుగను మెట్టక్కివలస, అక్కివలస గ్రామ ప్రజలు జరుపుకుంటున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వరకు జరుగు పండుగలలో చివరిరోజు అమ్మవారి ఘటములు, ముర్రాటలతో జరుగు అమ్మవారి అనుప పండుగలో స్పీకర్ తమ్మినేని దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, బొడ్డేపల్లి అజంతాకుమారి, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, అత్తులూరి రవికాంత్, విజయ్, పొన్నాడ శ్రీధర్, అనిల్ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం

కోటబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమ సమస్యల ఫిర్యాదుల కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్పందన కార్యక్రమానికి మించి ప్రజాసమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరో కొత్త కార్యక్రమం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులు చేసేందుకు ఈ కార్యక్రమంలో కల్పించబోతుందన్నారు. ప్రతి వినతి పరిష్కారమయ్యేంత వరకుట్రాకింగ్ చేయడమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిశ్చల, రాష్ట్ర కళింగ కార్పోరేషన్‌డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల వ్యవసాయాధికారి గోవిందరావు, ఎస్.వినోద్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

### పలు సచివాలయాల్లో......

అలాగే కోటబొమ్మాలి సచివాలయంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎఫ్‌సిఈఓ కె.కృష్ణారావు, చీపుర్లపాడు సచివాలయంలో ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్ ప్రతినిధి నేతింటి చిన్నమ్ముడు అప్పలస్వామి, చిట్టివలస సచివాలయంలో సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తిలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం

జలుమూరు, మే 9 ప్రభాతవార్త



మండలంలో ఆదిలక్ష్మి అమ్మవారి సిరి మానోత్సవం మూడోరోజు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అమ్మవారికి ముర్రాటలతో మంగళవాయిద్యాలతో ఆనందోత్సవాల మధ్య సిరిమాను ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఊరేగించి మహిళలు పసుపు నీళ్లతో తల్లికి పూజ నిర్వహించే ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు కోన మంగయ్యనాయుడు, దేవీవరప్రసాద్ కుటుంబ సభ్యులు తల్లికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు సిరిమానుకు ప్రత్యేక పూజలు చేశారు. పోలీసు బందోబస్తు సిఐ డి.రాము పర్యవేక్షణలో ఎస్సై పారినాయుడు ఆధ్వర్యంలో ఎటవంటి అవాంఛనీయ సంఘటనలుఎ లేకుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు తదితర గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో రెండోరోజు వేసవి విజ్ఞాన శిబిరం

సంతబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో రెండోరోజు మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో పి.నారాయణ విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలపై ట్రిక్స్ వివరించారు. నౌపడ గ్రంథాలయంలో స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫణి మాధవి మాట్లాడుతూ చదువుతో పాటు మనిషికి మంచి ఆరోగ్యం అవసరమని ఆరోగ్యం, పరిశుభ్రత, పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, నౌపడ గ్రంథాలయ అధికారులు రామకృష్ణ, బి.రూపావతి విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి సిబ్బంది ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త



మండలంలోని నౌపడ సచివాలయ పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన బత్సల రామారావు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై ప్రమాదవశాత్తు మరణించాడు. దీంతో ఆ కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయి వీధిన పడింది. ఈవిషయం తెలుసుకున్న సచివాలయ ఉద్యోగులు మరియు గ్రామ వాలంటీర్లు వెను వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆదుకోవడానికి తక్షణసాయంగా 15వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తం ఆర్థికసహాయం గ్రామ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆ కుటుంబానికి అందించారు.

# బాధితులకు మనబడి ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మాల నరసాపురం గ్రామానికి చెందిన నిరుపేద ఆవాళ లచ్చమ్మ గత కొద్ది రోజులుగా క్యాన్సర్‌తో బాధ పడుతుంది. హాస్పిటల్‌కు వెళ్లడానికి ప్రయాణచార్జీలు కూడాలేక చాలా అవస్థలు పడుతోంది. ఈవిషయం తెలుసుకున్న మనబడి అసోసియేషన్ సభ్యులు వెంకట్‌ను హైదరాబాద్‌ఓ, అమెరికాలో ఉంటున్న గోపాల్‌లు ఆమె వైద్య ఖర్చులకుగాను 15వేల రూపాయలు ఆర్థికసహాయం చేశారు. అలాగే కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని రేవతి కొద్దికాలంగా కణితి కారణంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆమె శస్త్రచికిత్స కోసం మనబడి అసోసియేషన్ వ్యవస్థాపకుడు కృష్ణంరాజు 10వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ఈ మొత్తాన్ని బాధితులకు మంగళవారం మనబడి అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, చిన్నారెడ్డి, ఇప్పిలి అప్పన్న, పాకాల జగపతిబాబు, జగదీష్, ఆనంద్, విశ్వనాథం తదితరులు అందించారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# ఈ క్వారీ నుంచి రక్షించండి

## అల్లిపల్లి గూడ ఆదివాసీల ఆవేదన

బూర్జ, మే 9 ప్రభాతవార్త



మండలంలోని వైకుంఠపురం పంచాయతీ పరిధిలో ఉన్న అల్లిపల్లిగూడ సమీపంలో ఉన్న కొండల్లో క్వారీ తవ్వకాలు వల్ల ప్రతిక్షణం భయభ్రాంతులకు గురవుతున్నామని ఆ క్వారీ నుంచి మమ్మల్ని రక్షించాలని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ ప్రాంతంలో పాకలు ఏర్పాటు చేసుకుని అల్లిపల్లిగూడ అని నామకరణం చేసుకుని సుమారు 12 సంవత్సరాలుగా ఇక్కడ మేము నివాసం ఉంటున్నామని అయితే ఇటీవల కాలంలో ఆరు నెలలుగా ఇక్కడ క్వారీ తవ్వకాలు చేయడం వలన ప్రతిరోజు బాంబులు పేల్చడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందన్న భయం మమ్మల్ని తీవ్రంగా వేధిస్తుంది. ఈవిషయమై జనవరిలో అన్ని శాఖల అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆదివాసీలు వాపోయారు. ఆదివారం సాయంత్రం పెద్దబాంబులు తీసుకొచ్చి పేల్చడం వలన గ్రామంలోకి రాళ్లు దూసుకు వచ్చి అలాగే ఒకరి ఇంటిపై పడడం వల్ల ఆ రేకులకు కన్నం పడి మూడేళ్ల పసిపిల్ల పక్కనే పడిందని దేవుడు దయ వల్ల ప్రాణానికి జరగలేదు.



అయితే ఆ పాప అస్వస్థతకు గురైందని వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయమై స్పీకర్ తమ్మినేని సీతారాం వద్ద మొరపెట్టుకున్నామని ఆయన వెంటనే స్పందించి మైన్స్ అధికారులతో మాట్లాడి వెంటనే ఈ తవ్వకాలు నిలిపి వేయాలని ఆదేశించారని అయినా ఆయన ఆదేశాలను ఖాతరు చేస్తూ యధావిధిగానే బాంబులు పేల్చుతూ వారి వ్యాపారం కొనసాగించుకుంటున్నారని ఇలాగే కొనసాగితే ఈ గ్రామంలో నివాసం ఉండలేమని చంటిపిల్లలను చంకనేసుకుని కన్నవారిని ఉన్న వారిని వదిలి వెళ్లిపోవల్సిన పరిస్థితి నెలకొంటుందని వారు భోరున విలపిస్తున్నారు. అధికారులు కూడా పూర్తిగా పట్టించుకోవడం లేదు. మా బాధ ఇక ఎవరితో చెప్పాలని ఇప్పటికైనా ఆదుకోవాలని మాకు ప్రాణబిక్ష పెట్టాలని వారు కోరుతున్నారు.



### మా పాపని ఆ దేవుడే కాపాడాడు...

ఆదివారం సాయంత్రం పేల్చిన బాంబుల వలన పెద్దపెద్ద రాళ్లు దూసుకు వచ్చి మా ఇంటిపై పడటంతో రేకులు పగిలి నిద్రపోతున్న మా పాప పక్కన పడింది. అదృష్టం బాగుంది. ప్రాణహాని జరగలేదు. అయితే అస్వస్థతకు గురైంది. గంటకాలం తేరుకోలేకపోవడంతో డాక్టర్ వద్దకు తీసుకెళ్లాం. మా పాపను ఆ దేవుడు కాపాడాడు.

-ఎస్.సంతోష్‌కుమార్, సూపర్‌వైజర్

### బెదిరిస్తున్నారు....



ఆ క్వారీలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న పండు అనే వ్యక్తి నన్ను బెదిరిస్తున్నారు. ఏ క్షణంలోనైనా మీపై దాడి చేయడం జరుగుతుందని హెచ్చరించాడు. లారీలు వచ్చినప్పుడు నిన్ను తొక్కిస్తానని భయపెడుతున్నారు. అనుక్షణం మేమంతా భయపడుతున్నాం. ఏ క్షణంలో మమ్మల్ని దాడిచేస్తారేమో అన్న భయం నన్ను వేధిస్తుంది. నాకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలి.

-శోభన్‌బాబు, అల్లిపల్లిగూడ

# గజ్జలగడ్డ కాలువపై చెట్లు నరికివేత

## అక్రమంగా విలువైన కలప తరలింపు...

## పట్టించుకోని అధికారులు... కానరాని నీటిపారుదలశాఖ



బూర్జ, మే 9 ప్రభాతవార్త

మండలంలోని గజిలి గడ్డ కాలవకు ఇరువైపులా ఉన్న విలువైన పెద్దపెద్ద చెట్లును బూర్జ మండలం పాలవలస గ్రామానికి చెందిన జల్లు కృష్ణ అనే కలప వ్యాపారి నరికి వేయించి అక్రమంగా సుదూర ప్రాంతాలకు తరలిస్తు న్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్ప టికి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నామని కలప వ్యాపారులు చెబుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వాళ్ల ఆటలు సాగుతున్నాయి. గత రెండు రోజులుగా నాలుగు లారీలతో లక్షలు విలువ చేసే కలపను తరలించడం జరిగింది.అధికారుల సహకారం కలప వ్యాపారులకు పుష్కలంగా లభిస్తుందని, తద్వారా వారు అడ్డగోలుగా పచ్చని చెట్లును నరికి వేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అధికారులు, మరోపక్క ప్రజాప్రతినిధులు సమావేశాల్లో ప్రగల్భాలు పలుకుతున్నప్పటికి వాటిని ఆచరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించకపోతే పచ్చదనం పూర్తి లేకుండా పోతుంది. భవిష్యత్తులో మానవ మనుగడ కూడా కష్టతరమవుతుందని అధికారులు తెలుసుకోవల్సిన అవసరం ఉంది.

# చెరువులో స్నానానికి దిగి బాలుడు మృతి

సంతబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పెద్ద తుంగాం చెరువులో స్నానానికి దిగి పేరుశెట్టి రాకేష్ (14)అనే బాలుడు మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి సంతబొమ్మాళి పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటబొమ్మాళి మండలం కురుడు కాలనీకి చెందిన పేరుశెట్టి గోవింద, భారతి దంపతుల పెద్దకుమారుడు రాకేష్. వేసవి సెలవలకు సంతబొమ్మాళి పంచాయతీలోని శివరాంపురంలో ఉంటున్న అమ్మమ్మ కొన్న రాములమ్మ ఇంటికి ఇటీవల తన తమ్ముడితో కలిసి వచ్చాడు. అయితే అమ్మమ్మ పెద్దతుంగాంలోని తన బంధువులు కల్లూరు సింహాచలం ఇంటికి రాకేష్, అతని తమ్ముడును సోమవారం సాయంత్రం తీసుకెళ్లింది. రాకేష్ తన తమ్ముడు, మేనమామ పిల్లలతో కలిసి గ్రామంలో ఉన్న చెరువుకి మంగళవారం ఉదయం 9 గంటలకు స్నానానికి వెళ్లారు. అయితే అందరూ స్నానం చేస్తుండగా రాకేష్ మునిగిపోవడంతో కనిపించకుండాపోయాడు. దీంతో పిల్లలందరూ కేకలు వేశారు. వెంటనే స్థానికులు స్పందించి చెరువులో దిగి నీట మునిగిన రాకేష్‌ను బయటకు తీశారు. ప్రాథమిక చర్యలు చేసినా ఫలితం దక్కలేదు. అప్పటికే రాకేష్ మృతి చెందాడు. రాకేష్ కురుడు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈవిషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన పెద్ద తుంగాం చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికులు ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాకేష్ మృతితో కురుడు కాలనీలో శివరాంపురం, పెద్దతుంగాం గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.






# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానె, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్లు ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల



వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతన్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300



కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే. తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక

# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా పైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.



# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కి ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# వాణిజ్యం

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.




# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080 గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.